# ది క్రైమ్ న్యూస్

Crime News

తెలుగు దినపత్రిక

సంపుటి : 25 | సంచిక :112 | హైదరాబాద్ | శనివారం, జూన్ 01, 2024 | వెల : రూ. 3.00 | పేజీలు : 12





# ఏదైనా మన మంచికే

"ఏదైనా మన మంచికే" అనే సూక్తి కేవలం ఒక ఆశావాద వాక్యం కాదు; ఇది మానవ మనస్తత్వం, జీవిత పాఠాలను అర్థం చేసుకునే విధానంపై ఆధారపడిన ఒక సంక్లిష్ట తాత్విక దృక్పథం. ఇది ఉప రితలంపై సరళంగా కనిపించినప్పటికీ, దీని వెనుక లోతైన మనోవైజ్ఞానిక, ఆధ్యాత్మిక, సామాజిక కోణాలు దాగి ఉన్నాయి.

**1. తాత్విక పునాదులు ఆశావాదం:**

ఆశావాదానికి మూలస్తంభం లాంటిది. ఇది జీవితంలో సంభవించే ప్రతి సంఘటన, అది మంచిదైనా చెడుదైనా, చివరికి మనకు మేలు చేస్తుందని లేదా ఒక విలువైన పాఠాన్ని నేర్పుతుందని నమ్ముతుంది. నియంత్రణ అంగీకారం: మన నియంత్రణలో లేని విషయాలపై బాధపడకుండా, వాటిని అంగీకరించే వైఖరిని ప్రోత్సహిస్తుంది. స్టోయిసిజం వంటి ప్రాచీన తత్వశాస్త్రాలు కూడా ఇదే భావనను ప్రతిబింబిస్తాయి. మనకు జరిగిన వాటిని మార్చలేము. కానీ వాటికి మనం ఎలా ప్రతిస్పం దిస్తామనేది మన చేతుల్లో ఉంటుంది. అంతిమ ప్రయోజనం: ఇది బాధను విస్మరించమని చెప్పదు. బదులుగా దీర్ఘకాలికంగా ఆ సంఘటన నుండి ఏదో ఒక ప్రయోజనం లభిస్తుందని చెబుతుంది. ఇది వ్యక్తిగత ఎదుగుదల కావచ్చు, కొత్త అవకాశాలు కావచ్చు, లేదా ఒక కొత్త దృక్కోణం కావచ్చు అని తెలియజేస్తుంది. ఇది "ఒక తలుపు మూసుకుంటే, ఇంకో తలుపు తెరుచుకుంటుంది" అనే భావనకు దగ్గరగా ఉంటుంది.

**2. మానసిక భావోద్వేగ ప్రభావాలు:**

దీనిని నమ్మడం వల్ల మన మానసిక ఆరోగ్యంపై గణనీయమైన సానుకూల ప్రభావాలు ఉంటాయి. మానసిక స్థితిస్థాపకత: కష్టాలను తట్టుకుని నిలబడటానికి, వాటి నుండి కోలుకోవడానికి ఈ భావన సహాయపడుతుంది. ఒక వైఫల్యం తర్వాత కుంగిపోకుండా, అది ఒక పాఠం లేదా ప్రగతికి సోపానం అని భావించడం ద్వారా, వ్యక్తి మరింత దృఢంగా మారతాడు. తగ్గిన ఒత్తిడి, ఆందోళన: భవిష్యత్తు గురించి లేదా జరిగిన వాటి గురించి ఎక్కువగా ఆందోళన చెందకుండా, "అంతా మంచి జరుగుతుంది" అనే నమ్మకం ఒత్తిడి స్థాయిలను తగ్గిస్తుంది. ఇది వర్తమాన క్షణంపై దృష్టి పెట్టడానికి సహాయపడుతుంది. బాధను అర్థం చేసుకోవడం: నష్టం లేదా వైఫల్యం బాధను తక్కువ చేయదు, కానీ ఆ బాధకు ఒక అర్థాన్ని, ఒక ప్రయోజనాన్ని ఆపాదించడానికి సహాయపడుతుంది. "ఈ బాధ నన్ను బలపరుస్తుంది" లేదా "దీని నుండి నేను నేర్చుకోవాలి" అనే ఆలోచన బాధను తట్టుకోవడాన్ని సులభతరం చేస్తుంది. కృతజ్ఞతా భావం: కొన్నిసార్లు, ఒక చెడు సంఘటన జరిగిన తర్వాత, మనం ఇంతకు ముందు పట్టించుకోని విషయాలపై కృతజ్ఞతా భావాన్ని పెంపొందించవచ్చు. ఉదాహరణకు, అనారోగ్యం తర్వాత ఆరోగ్యం విలువ తెలుసుకోవడం.

**3. ప్రవర్తనాత్మక , కార్యాచరణ ప్రభావాలు:**

కేవలం ఆలోచన స్థాయిలోనే కాకుండా, ఈ సూక్తి మన ప్రవర్తనను, మనం తీసుకునే నిర్ణయాలను కూడా ప్రభావితం చేస్తుంది.

సమస్య–పరిష్కార వైఖరి: ప్రతికూల పరిస్థితిని ఒక సమస్యగా కాకుండా, ఒక సవాలుగా లేదా పరిష్కరించాల్సిన పజిల్‌గా చూసేలా ప్రోత్సహిస్తుంది. ఇది నిస్సహాయత భావనను తగ్గించి, చురుకైన పరిష్కార మార్గాలను అన్వేషించడానికి దారితీస్తుంది.

వినూత్న ఆలోచన : కొన్నిసార్లు ఒక ప్రణాళిక విఫలమైనప్పుడు, అది మనల్ని కొత్త, వినూత్నమైన ఆలోచనలు చేయడానికి ప్రేరేపిస్తుంది. "ప్రయత్నించి విఫలమవడమే ఉత్తమ మార్గం, ఎందుకంటే అది మీకు కొత్త మార్గాలను చూపిస్తుంది" అనే సూత్రం ఇక్కడ వర్తిస్తుంది.

పరిస్థితులకు అనుగుణంగా మారడం: జీవితం నిరంతరం మారుతూ ఉంటుంది. "ఏదైనా మన మంచికే" అనే భావన మనల్ని మార్పులకు మరింత సులభంగా అనుగుణంగా మారేలా చేస్తుంది, ఎందుకంటే మనం ఆ మార్పుల వెనుక ఒక ప్రయోజనం ఉంటుందని విశ్వసిస్తాం.

**4. పరిమితులు, అపోహలు:**

ఈ సూక్తి శక్తివంతమైనదైనప్పటికీ, దానిని గుడ్డిగా అనుసరించడం కొన్నిసార్లు తప్పుదారి పట్టించవచ్చు. నిష్క్రియాత్మకతకు దారి తీయకూడదు: "ఏదైనా మన మంచికే" అంటే మనం ఏమీ చేయకుండా కూర్చోవడం లేదా కష్టాల కోసం ఎదురుచూడటం కాదు. ఇది జరిగిన తర్వాత దాని నుండి పాఠం నేర్చుకోవడానికి సంబంధించినది, కానీ నిష్క్రియాత్మకంగా ఉండటానికి కాదు. మనం ఎల్లప్పుడూ మన వంతు కృషి చేయాలి. బాధ్యతారాహిత్యం: ఈ సామెతను మన తప్పులకు లేదా నిర్లక్ష్యానికి సాకుగా ఉపయోగించకూడదు. మన చర్యలకు మనం బాధ్యత వహించాలి. వాటి పర్యవసానాలను అంగీకరించాలి. అతిగా సరళీకరించడం: కొన్ని తీవ్రమైన దురదృష్టాలు లేదా విషాద సంఘటనలను "మంచికే" అని సరళీకరించడం బాధిత వ్యక్తికి అగౌరవంగా అనిపించవచ్చు. ప్రతీ సందర్భంలోనూ తక్షణమే సానుకూలతను చూడలేకపోవచ్చు. కొన్నింటిని జీర్ణించుకోవడానికి సమయం పడుతుంది. "ఏదైనా మన మంచికే" అనేది జీవితంలో ఎదురయ్యే సవాళ్లను సానుకూల దృక్పథంతో స్వీకరించడానికి, వాటి నుండి పాఠాలు నేర్చుకోవడానికి, మానసిక స్థితిస్థాపకతను పెంపొందించుకోవడానికి ఒక శక్తివంతమైన సాధనం. ఇది ఒక అంతర్గత శక్తిని, ఆశావాదాన్ని నింపుతుంది. అయితే, ఈ సూక్తిని సరైన సందర్భంలో, బాధ్యతాయుతంగా అర్థం చేసుకోవడం ముఖ్యం. ఇది నిష్క్రియాత్మకతకు లేదా బాధ్యతారాహిత్యానికి దారి తీయకూడదు, బదులుగా ప్రతికూలతలను ప్రగతికి సోపానాలుగా మార్చుకునే స్ఫూర్తిని అందించాలి.

**జనక మోహన రావు దుంగ, 8247045230**

## సమస్యల చట్రంలో

# సింగిల్ వర్కింగ్ మహిళలు



మహిళలు అంటేనే మగమహారాజులకు చులకన. పురుషాధిక్య సమాజంలో మహిళ నేటికీ ద్వితీయ శ్రేణి పౌరురాలే. బాలికలు, యువతులు, మహిళల పట్ల మృగాళ్ల చూపులు నేటికీ ముళ్ల వలె గుచ్చుకుంటున్నాయి. లైంగిక హింసలు జరుగుతూనే ఉన్నాయి. వివిధ ఉద్యోగ ఉపాధులు, పలు రకాల పనులు చేసుకుంటున్న మహిళలకు భద్రత కరువు అవుతున్నది. పని ప్రదేశంలో వివక్ష కోరలు విప్పుతున్నారు. కాలక్రమంలో క్రమంగా సమాజ దృక్కోణం మారుతోంది. నేటి విద్యాధికులైన మహిళలకు కొంత ఆదరణ పెరుగుతోంది. నేటి డిజిటల్ యుగంలో వర్కింగ్ వూమెన్స్ లేదా పని చేస్తున్న మహిళలు పలు రకాల సమస్యలకు లోనవుతున్నారని పలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. తమ తమ ఉద్యోగ ఉపాధుల్లో ఉన్న సింగిల్ వర్కింగ్ మహిళల వేదనలు వర్ణనాతీతం. పురుషులు లేదా వివాహిత మహిళలతో ధీటుగా లేదా మెరుగైన సేవలు చేస్తున్న ఒంటరి మహిళల సమస్యలు మరింత జటిలంగా ఉన్నాయి.

**సింగిల్ వర్కింగ్ వుమెన్స్ దినం-2025 :**

వివాహం కాని లేదా చేసుకోని మహిళలు, వితంతువులు పనుల చేసుకుంటున్న వారిని “సింగిల్ వర్కింగ్ వుమెన్స్” లేదా “పనులు చేసుకుంటున్న ఒంటరి మహిళలు” అని పిలుస్తున్నాం. పలు వర్కింగ్ నూనెని తమ కుటుంబ భారాలను మోస్తూ వృత్తిలో సహితం రాణిస్తున్నారు. ఇలాంటి సింగిల్ వర్కింగ్ వూమెన్స్ పట్ల సమాజం పలు అపోహలను కలిగి వారిని కించపరచడం జరుగుతోంది.” బార్బారా పైనే” అను వ్యక్తి చొరవతో సింగిల్ వర్కింగ్ వుమెన్స్ సమస్యల పట్ల అవగాహన కలిగిస్తూ, వారికి ప్రోత్సహించడానికి లేదా అభినందించడానికి ప్రతి ఏట 04 ఆగస్టు రోజున “సింగిల్ వర్కింగ్ వుమెన్స్ దినం” పాటించడం జరుగుతోంది. సింగిల్ వర్కింగ్ వుమెన్స్ చేస్తున్న కృషి, నమోదు చేసుకుంటున్న విజయాలు, బలాలు, ఎపిక్, సృజన, ధైర్యం, ఆత్మవిశ్వాసం లాంటివి గుర్తించకుండా లింగ వివక్ష చీరడం సోచనీయం. వృత్తిలో నిబద్ధత, కుటుంబ భారం మోయడం, వ్యక్తిగత జీవితాన్ని గడపడంలో సమతుల్యతను చూపడం ఒక ప్రశంసనీయ అనుభవం.

**భారత్‌లో సింగిల్ వర్కింగ్ వుమెన్స్ సమస్యలు:**

సింగిల్ వర్కింగ్ వుమెన్స్ సమస్యలు భారతంలో అధికంగానే ఉన్నాయి. సామాజిక దురభిప్రాయాలు, భద్రత చిక్కులు, వృత్తితో పాటు కుటుంబ వ్యక్తిగత పనుల మధ్య సమతుల్యత లోపించడం, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు, చిన్నచూపు చూడడం, అతి తక్కువ వేతనాలు ఇవ్వడం, వివాహం కాలేదని ఎగతాళిగా చూడటం, ఆర్థిక అభద్రత, విజేతలైన సింగిల్ వర్కింగ్ వుమెన్స్‌కు తగిన గుర్తింపు ఇవ్వకపోవడం, సమాజ నిరాదరణకు గురవడం, పనిలో పదోన్నతులు కల్పించకపోవడం లాంటి పలు సమాళ్లను నేటి భారత ఒంటరి మహిళలు ఎదుర్కొంటున్నారు. ఈ విధమైన వివక్షలను ఎదుర్కొంటున్న సింగిల్ వర్కింగ్ వుమెన్స్ మానసిక ఒత్తిడి, ఆందోళన లాంటి అనారోగ్యాలకు దగ్గర అవుతున్నారు. వ్యక్తిగత విషయాలు, కుటుంబ సభ్యుల సమస్యలు, వృత్తిలో వేధింపులు లాంటివి పెరగడంతో సింగిల్ వర్కింగ్ వుమెన్స్ బతుకులు దుర్భరంగా మారుతున్నాయి. ఇలాంటి సింగిల్ వర్కింగ్ వుమెన్స్ పట్ల పౌర సమాజం తగిన విధంగా ఆదరించడం, వారి సేవలను కొనియాడడం, వారికి అవసర చేయూతను ఇవ్వడం జరగాలి. సింగిల్ వర్కింగ్ వుమెన్స్ పిల్లలకు తగిన అవకాశాలు కల్పించడం కొనసాగాలి. సింగిల్ వర్కింగ్ వుమెన్స్ పట్ల మానవ దృక్కోణం మారాలి, వారికి అండగా పౌర సమాజం నిలవాలి.

**డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి , 9949700037**

# సాంప్రదాయ నృత్య కళాకారిణి యామిని

యామినీ కృష్ణమూర్తి. నాట్య కళతో పెనవేసుకున్న ఈ పేరు వినని భారతీయులు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. పద్మశ్రీ, పద్మ భూషణ్, పద్మ విభూషణ్ మూడు సొంతం చేసుకున్న ప్రతిభా శాలి. నాట్య కళా రీతు లైన భరత నాట్యం, కూచిపూడి, ఒడిస్సీ నృత్యాలలో పరి పూర్ణత్వం సాధించిన ప్రముఖ నాట్య శాస్త్ర కోవిదు రాలు. దేశ విదేశాల్లో వేలాది నాట్య ప్రదర్శనలు ఇవ్వడమే కాక, విదేశాల్లో కూచిపూడి నాట్యానికి మిగుల ప్రచారం కల్పించిన ప్రతిభాశాలి. వివిధ రకాల నృత్యాలను కళా పూర్ణులైన గురువుల వద్ద ఎంత నేర్చుకున్నా, తనదంటూ ప్రత్యేక ఒరవడి, బాణీని ఏర్పరకుని ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. ప్రదర్శించేది ఏ నాట్య రకమైనా, ఒకదాని కొకటి మేళవింపు కాకుండా, సాంప్రదాయ పద్ధతులను అతిక్ర మించకుండా, నృత్య రీతులను కలగాపులగం చేయకుండా ప్రదర్శించడం ఆమెకే సొంతం. అంతర్జాతీయ స్థాయిలో కూచిపూడి నర్తనానికి ఖ్యాతి రావడానికి చాలా కాలం ముందే ఈమె అమెరికా, ఐరోపా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇండోనేషియా, బ్యాంకాక్, సింగపూర్, బర్మా ఇత్యాది ఎన్నోదేశాలు పర్యటించి ఆయా చోట్ల నృత్య ప్రదర్శనలిచ్చి, భారతీయ నాట్య గొప్ప తనాన్ని చాటి చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లా, మదనపల్లిలో 1940 డిసెంబరు 20న జన్మించిన ఆమె కుటుంబంతో పాటు తమిళనాడు లోని చిదంబరంలో స్థిరపడింది. ఆమె పూర్తి పేరు యామినీ పూర్ణతిలకం. తన తండ్రి ప్రోత్సాహంతో తన 5వ ఏట చెన్నైలోని రుక్మిణీదేవి అరండేల్ కళాక్షేత్రంలో భరత నాట్యము నేర్చుకోవడము ప్రారంభించింది. భరత నాట్యంలో ఈమె గురువులు కాంచీపురం ఎల్లప్ప పిళ్ళై, చొక్కలింగం పిళ్లై, బాలసరస్వతి, తంజావూర్ కిట్టప్ప, దండాయుధ పాణి, మైలాపూర్ గౌరి అమ్మ మొదలైనవారు. ఈమె వేదాంతం లక్ష్మీనారాయణ శాస్త్రి, చింతా కృష్ణమూర్తి, పసుమర్తి వేణుగోపాల కృష్ణశర్మ వంటి వారి వద్ద కూచిపూడి నేర్చింది. పంకజ చరణ్‌దాస్, కేలూచరణ్ మహాపాత్రల వద్ద ఒడిస్సీ నేర్చుకొన్నది. ఎం.డి.రామనాథన్ దగ్గర కర్ణాటక సంగీతం, కల్పక్కం స్వామినాథన్ దగ్గర వీణ నేర్చుకొంది. కర్ణాటక సంగీతం కూడా నేర్చుకుని పాటపాడుతూ, భరతనాట్యం, కూచిపూడి నృత్యాల్లో ప్రావీణ్యం సంపాదించి, యామిని 1957లోతన 17వ యేట చెన్నైలో 1957వ సంవత్సరంలో తొలి నృత్య ప్రదర్శన ఇచ్చింది. అప్పటీ నుంచి వేలాదిగా ప్రదర్శనలిచ్చి దేశ, విదేశాల్లో పేరు పొందినది. 20సంవత్సరాల వయసు వచ్చే సమయానికి ఈమె ఒక ప్రతిభావంతురాలైన నర్తకిగా గుర్తింపు పొంది, తన మకామును ఢిల్లీకి మార్చింది. దేవులపల్లి కృష్ణశాస్త్రి ఆకాశవాణి కోసం రచించిన క్షీరసాగర మధన" నృత్య రూపకాన్ని కూచిపూడి సిద్ధేంద్ర కళాక్షేత్రంలో, మొదటి సారి యామినీ కృష్ణమూర్తి "విశ్వమోహిని" పాత్రలో, ధన్వంతరి, మహా విష్ణువు పాత్రల్లో వేదాంతం సత్యనారాయణ శర్మ నటించి ప్రేక్షకుల హృదయాలలో చెరగని ముద్ర వేశారు. భామాకలాపం"లో సత్యభామగా అవతరించే వైఖరి, "మండూక శబ్దం"లో కృష్ణదేవరాయల ప్రశస్తిని లీలగా చూపే అభినయం, భంగిమల్లోని ఠీవి, ఔచిత్యం, "సింహాసనస్థితే" శ్లోకంలో దేవిని కళ్ళకు కట్టిస్తూ పట్టే భంగిమలు, "కృష్ణశబ్దం"లో భావ తీవ్రత, లాలిత్యం, వైవిధ్యం ఈమె ప్రతిభకు తార్కాణాలు. వేదాలకు కొన్ని పసందైన జతులతో ఈమె కూర్చిన నృత్యం ఈమె పాండిత్యానికి ఉదాహరణ. కూచిపూడి నృత్యానికి సంబంధించి డీవీడీలు విడుదల చేసింది. తన నృత్యప్రస్థానాన్ని "రేణుకా ఖాండేకర్" సహకారంతో "ఎ ప్యాషన్ ఆఫ్ డాన్స్" పేరుతో పుస్తకంగా రాసింది. "నృత్యమూర్తి" సీరియల్‌ను పదమూడు భాగాలుగా ఆమె రూపొందించి దూరదర్శన్‌లో ప్రసారం చేసింది. మన సంస్కృతీ వైభవానికి గోపురమై నర్తనశిల్పాల ఆధారంగా, స్థలపురాణాలు, చరిత్ర జోడించి వ్యాఘ్రపాద, పతంజలి సూక్తులు, కర్ణాటక సంగీతం రుచిచూపిస్తూ ఈ సీరియల్‌లో నృత్య సర్వస్వాన్ని ఇమిడ్చి చూపించింది. తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన నర్తకిగా నియమించ బడింది. న్యూఢిల్లీలోని ఇందిరా ప్రియదర్శిని ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ మ్యూజిక్ అండ్ డాన్స్ అనే సంస్థకు ఈమె డైరెక్టరుగా సేవలను అందించడం తో పాటు, ఢిల్లీలో నృత్య కౌస్తుభ కల్చరల్ సోసైటి యామిని స్కూల్ ఆఫ్ డాన్స్ పేరుతో ఒక సంస్థను ఏర్పాటు చేసి యువతకు భరతనాట్యం, కూచిపూడి నృత్యాల్లో శిక్షణ అందించడంపై ప్రధానంగా దృష్టి సారించింది. ఫిలింస్ డివిజన్ ఆఫ్ ఇండియా 1971లో ఎల్చూరి విజయరాఘవ రావు సంగీత దర్శకత్వంలో "యామినీ కృష్ణమూర్తి" పై 20 నిమిషాల ఒక డాక్యుమెంటరీ



సినిమా తీసింది. క్షీరసాగర మథనం నృత్య నాటికను భారత మలి రాష్ట్రపతి సర్వేపల్లి రాధాక్రిష్ణన్ ముందు ప్రదర్శించి ఆయన నుండి ,"భామావేణి" బిరుదును అందుకున్నది. అంతే కాక యామిని సేవలను గుర్తించిన ప్రభుత్వం 1968లో పద్మశ్రీ 2001లో పద్మ భూషణ్ 2016లో పద్మ విభూషణ్ పురస్కారాలను ప్రదానం చేసింది. 2014లో మహిళా దినోత్సవం సందర్భంగా శాంభవి స్కూల్ ఆఫ్ డాన్స్ సంస్థ యామినికి నాట్య శాస్త్ర పురస్కారాన్ని అందించింది. 2017లో విశాఖ పట్నంలో విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ వారు ఈమెకు స్వర్ణ కమలం బహూకరించి "నాట్య విద్యాభారతి" అనే బిరుదును ఇచ్చి సత్కరించారు. వివాహం చేసుకోకుండా అవివాహితగానే వుండి నాట్యరంగానికి తన పూర్తి జీవితాన్ని అంకితం చేసిన కళా తపస్వి నిగా గుర్తింపు పొందినది. ప్రముఖ భరతనాట్యం, కూచిపూడి కళాకారిణి యామినీ కృష్ణమూర్తి(84) వయస్సురీత్యా అనారోగ్య సమస్యలతో 2024 ఆగస్టు 3న తుదిశ్వాస విడిచారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

# బహుముఖ ప్రజ్ఞాశాలి రొట్టె విశ్వనాథశాస్త్రి



తెలంగాణ ప్రాంతంలో అక్కడక్కడా, అప్పుడప్పుడూ, సాహిత్యపు గుబాళింపులే తప్ప, సాంస్కృతిక వికాసం అంతగా లేని రోజుల్లో, జనసామాన్యానికి గ్రామీణ ప్రజానీకానికి, జానపద కళారూపాలు ప్రధాన వినోద సాధనాలుగా ఉన్న కాలంలో, దృశ్య కావ్యం పరంపరకు మెరుగులు దిద్ది, సాంప్రదాయ నాటక రంగానికి వెలుగు బాట చూపిన వైతాళికులు, ధర్మపురి క్షేత్రానికి చెందిన రొట్టె విశ్వనాథ శాస్త్రి... రంగస్థల నటునిగా, ప్రయోక్తగా, దర్శకుడిగా, రచయితగా, కవిగా, పౌరాణిక, సాంఘిక సేవా తత్పరునిగా, దివంగత భారత ప్రధాని పాముల పర్తి వెంకట నరసింహారావుకు అత్యంత అంతరంగికుడిగా, రాష్ట్రపతితో కూడి పలువురు ముఖ్యమంత్రులు, శృంగేరి తది తర పీఠాధిపతులు, ఇతర ప్రముఖులచే సన్మానితులై, లబ్ద ప్రతిష్టులు అయినారు శాస్త్రి. సుప్రసిద్ధ, పౌరాణికులు తెలంగాణలో శిష్య పరంపరను కలిగి, సాంప్రదాయ శ్రీ నర సింహపీఠ నిర్వాహకులైన రొట్టె చంద్రశేఖర శాస్త్రి, పరమపావని యైన యమునమ్ములను తొలి సంతానంగా 1936 మార్చి 17న ధర్మపురిలో జన్మించారు విశ్వనాథుడు. తెలంగాణలో మొట్ట మొదటిదై, 85కు పైగా వసంతాలు పూర్తి చేసుకున్న ధర్మపురి 'శ్రీ లక్ష్మీ నరసింహ నాట్య మండలి వ్యవస్థాపకులలో ఒకరై, కాకర్ల లక్ష్మీకాంత శాస్త్రి, సంగనభట్ల మాణిక్య శాస్త్రిలతో కూడిన పౌరాణిక త్రయంలో ఒకరైన, తండ్రి చంద్రశేఖర శాస్త్రి నుండి, అనువంశిక కళాత్మకతను సంతరించుకుని, తన 14వ యేట ముఖానికి రంగు పులుముకుని 'లవకుశ', 'భక్త ప్రహ్లాద', 'శ్రీ కృష్ణ తులాభారం', 'చింతామణి', 'వీర కాపయ', 'వీర పాండ్య కట్ట బొమ్మన' ఒక్కటే మిటి వందలాది నాటకాలలో 'శ్రీకృష్ణుడు', ''దుర్యోధనుడు', 'గయుడు', 'బిల్వ మంగళుడు' తదితర పాత్రలకు ఆయన జీవం పోశారు. 1959లో కృష్ణశాస్త్రి నటనకు మంత్ర ముగ్ధులైన పి.వి. నరసింహారావు, విశ్వనాథ శాస్త్రిని 'నటరత్న' బిరుదుతో సన్మా నించారు. శృంగేరీ శారదా పీఠాధిపతి పరమ హంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ మహాస్వామిచే ఉత్తమ పౌరాణికులుగా సన్మానం పొందారు. కుర్తాళం పీఠాధిపతిచే 'వైదిక ఆగమాలంకార బిరుదు పొందారు. 1995లో ఢిల్లీలో ఆగమశాస్త్రం అంశంపై ప్రసంగించి శ్రీశ్రీశ్రీ విశ్వయోగి విశ్వంజీచే సన్మానితులు అయినారు. 1999 మార్చి 18న నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రవీంద్రభారతిలో శాస్త్రిని సన్మానించారు. 1968 లో దివాకర్ల వెంకటావ ధాని శాస్త్రిని 'అపర పీసపాటి' బిరుదాంచితుల గావించారు. ఈలపాట రఘురామయ్య, విశ్వనాథ శాస్త్రిచే, పౌరాణిక పద్యాలు చదివించుకుని సన్మానించారు. ఆంధ్రనాటక అకాడమీ నాటి కార్యదర్శి ఏ. ఆర్. కృష్ణ, విశ్వనాథ శాస్త్రి పద్య పఠన నైపుణ్యాన్ని కొనియాడారు. 2007లో తెలుగు నాటకరంగ దినోత్సవ సందర్భంగా, కరీంనగర్ కలెక్టర్ చే వృద్ధ కళాకారునిగా సన్మానించ బడినారు. 1963లో ఆంధ్రప్రభ అనంతరం 'సారస్వత జ్యోతి' 'జయంతి', 'గౌతమి' దేవాదాయ శాఖ వారి 'ఆరాధన' పత్రికలకు పలు అంశాలపై వ్యాసాలు రాశారు. నాటి నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ముదుగంటి రాంగోపాల్ రెడ్డితో కలిసి ఢిల్లీ వెళ్లి, రాష్ట్రపతి భవన్లో నాటి రాష్ట్రపతి ఫకృద్దీన్ అలీ అహ్మద్, దేశ ప్రథమ పౌరుని కోరికపై, శ్రీకృష్ణ రాయబారం లోని పద్యాలను రాగ, శ్రావ్య యుతంగా గానం చేసి ఆయన అడిగిన ప్రశ్నలకు సమాధానంగా, కృష్ణుడు రాయబారిగా చూపిన సామ దాన భేద దండోపాయాలను వివరించగా, రాష్ట్రపతి ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్ మంత్ర ముగ్ధులై, తమకు చేసిన సన్మానాన్ని, అభినందించిన సంఘటనను, ఆజన్మాంతం గుర్తుంచు కుంటామని విశ్వనాథ శాస్త్రి చెపుతుండే వారు. 2020 ఆగస్టు 4న ఆయన ఈ లోకాన్ని వదిలి వెళ్లారు. కవిగా, పండితునిగా, రచయితగా, పౌరాణిక నటునిగా, పౌరాణికునిగా, దర్శకుడిగా, ఎందరో నటులను, మరెందరో భాషా పండితులను తీర్చిదిద్దిన, సంస్కృతాంధ్ర ఓరియెంటల్ సాయం డిగ్రీ కళాశాల శాశ్వత భవన నిర్మాణానికి, తమ సన్నిహితులైన మాజీ ప్రధాని పీవీ నరసింహా రావు తోడ్పాటుతో కృషి చేసిన, దివంగత ప్రధాని పి.వి.సన్నిహితుల సమ కాలికులు, శ్రీ నృసింహ గురు పీఠ నిర్వాహకులు, పౌరాణికులు, రాష్ట్ర ప్రభుత్వ సన్మానితులు, ప్రముఖ పండితులు ధర్మపురి వాస్తవ్యులు రొట్టె విశ్వనాథ శాస్త్రి మృతి ధర్మపురికే గాక, తెలంగాణకు తీరని లోటు.

**రామ కిష్టయ్య సంగనభట్ల... 9440595494**

# ఓటమి ఎరుగని నాయకురాలు నందిని సత్పతి

ఆమె ముఖ్యమంత్రి. దేశంలో ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన ద్వితీయ మహిళ. ఐదున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో ఓటమి ఎరుగని ప్రజా విశ్వాసాన్ని చూరగొన్న నాయకురాలు. భారత దేశాన్ని అప్రతి హతంగా కొంతకాలం ఏలిన దేశ తొలి తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీకి అత్యంత సన్నిహితురాలు, విశ్వసనీయురాలు. ఆమెనే ఐరన్ లేడీ ఆఫ్ ఒడిశాగా పేరెన్నిక గన్న నందిని సత్పతి. నందిని సత్పతీ (1931 జూన్ 9 - 2006 ఆగస్టు 4), జూన్ 1972 నుంచి డిసెంబరు 1976 వరకు ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేశారు. 1931 జూన్ 9న ఆమె జన్మించారు. ఆమె తండ్రి పద్మభూషణ్ కలాండి చరణ్ పాణిగ్రాహి ఒడిశాకు చెందిన సుప్రసిద్ధ వ్యక్తి. ఆమె తాత స్వనేశ్వర్ పాణిగ్రాహి గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు. ఆమె మామ భగవతి చరణ్ పాణిగ్రాహి ఒడిశాలో కమ్యూనిస్ట్ పార్టీ స్థాపకులు. ఆమె రెండుసార్లు ధెంకనల్ నుండి ఎంపీగా ఎన్నికయ్యారు. 1972 లో, సార్వత్రిక ఎన్నికల్లో నలుగురు మాజీ ముఖ్య మంత్రులతో ఆమె ఒంటరి పోరాటం చేసి విజయం సాధించారు. రావెన్షా కళాశాలలో ఒడియాలో ఆర్ట్స్ లో మాస్టర్స్ డిగ్రీ చదివేటప్పుడు, ఆమె కమ్యూనిస్ట్ పార్టీ విద్యార్థి శాఖ అయిన స్టూడెంట్ ఫెడరేషన్ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనేవారు. 1951లో కళాశాల విద్యకు రుసుములు పెరిగిన నేపథ్యంలో ఒడిశాలో విద్యార్థులు నిరసన ఉద్యమం ప్రారంభించారు. ఆ తరువాత అది దేశవ్యాప్త ఉద్యమంగా రూపుదాల్చింది. ఆ ఉద్యమానికి నందిని నాయకత్వం వహించారు. ఆ సమయంలో ఆమెపై లాఠీ చార్జి కూడా జరిగింది. మిగిలిన ఆందోళన కారులతో పాటు నందినిని కూడా జైలులో పెట్టారు. అక్కడే మరో విద్యార్థి నాయకుడు దేవేంద్ర సత్పతీని కలిశారు ఆమె. తరువాత వారిద్దరూ వివాహం చేసుకున్నారు. దేవేంద్ర ధేన్కనల్ నియోజకవర్గం నుంచి లోక్ సభకు ఎంపిగా రెండు సార్లు ఎన్నికయ్యారు. నందిని సత్పతి 1962 లో రాజ్యసభలో ప్రవేశించారు. ఇందిరా గాంధీ ప్రధాని అయిన తరువాత, నందిని సత్పతిని తన మంత్రివర్గంలో సమాచార, ప్రసార ఉప మంత్రిగా, తదుపరి మంత్రిగా నియమించు కున్నారు. నందిని సత్పతిని ప్రధానమంత్రి ఇందిరా గాంధీ రాజకీయములో కుడి భుజంగా భావించే వారు. బిజు పట్నాయక్ మరికొంత మంది కాంగ్రెస్ పార్టీ నుండి నిష్క్రమించిన కారణంగా 1972 లో నందిని సత్పత్తి ఒడిశాకు తిరిగి వచ్చి, ముఖ్యమంత్రి (జూన్ 1972 నుండి 1976 డిసెంబర్వ) అయ్యారు. అలా ఒడిశా మొదటి మహిళా ముఖ్యమంత్రిగా ఉన్నారు. భారత దేశంలో ముఖ్యమంత్రి అయిన రెండవ మహిళగా చరిత్రలో నిలిచారు. ఆమె వ్యక్తిత్వంలో ఫైర్ బ్రాండ్ నాయకత్వాన్ని గుర్తించిన ఇందిరా గాంధీ ఆశీస్సులతో నందిని ముఖ్యమంత్రిగా తొలి సారిగా జూన్ 14, 1972 లో బాధ్యతలు స్వీకరించారు. భారత దేశంలో ఎమర్జెన్సీ విధించినప్పుడు ఆమె పదవీకాలం ఒక సంవత్సరంలో ముగిసింది. మార్చి 6, 1973 నుండి డిసెంబర్ 16, 1976 వరకు ఆమె రెండవసారి తిరిగి ఎన్నికయ్యారు. నందిని సత్పత్తిని 'ఐరన్ లేడీ ఆఫ్ ఒడిశా' అని 1998 పిలిచేవారు. నందిని సత్పతి రాజకీయాలలోనే లోనే గాక ఒక రచయితగా గుర్తింపు పొందారు. ఆమె తస్లిమా నస్రీన్ నవల లజ్జాను ఒడియాలోకి అనువదించారు. అది చేసిన ప్రధాన సాహిత్య రచన. నందిని సాహిత్య రచనలు ఇతర భాషల లోనికి అనువదించబడి ప్రచురించ బడ్డాయి. సాహిత్యానికి ఆమె చేసిన కృషికి, 1998లో సాహిత్య భారతి సమ్మన్ అవార్డును అందుకుంది. ఆమె ముఖ్యమంత్రిగా పని చేసినప్పుడు ఒడియా జాతీయ అత్యవసర పరిస్థితి ఆమె రాజకీయ జీవితంలో కష్టతరమైన సవాలు. కొందరు రాజకీయ నాయకులను అరెస్టు చేయడంతో ఆమె విమర్శలు ఎదుర్కొన్నారు. అల్లకల్లోల సమయంలో ఆమె చేసిన మితిమీరిన చర్యలకు ఆమె ఎప్పుడూ మద్దతు ఇవ్వలేదు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆమె చేసిన పనితీరు దాదాపు ప్రతి రంగంలోనూ వృద్ధిని సాధించింది. ముఖ్యంగా, మహిళల సాధికారత, గ్రామీణ వృద్ధి, కళ, సంస్కృతి, విద్య వంటి రంగాలలో, ఆమె విశేషమైన చర్యలు తీసుకున్నారు. కార్యక్రమాలు నేటి వరకు ప్రజల జ్ఞాపకాలలో మరవలేనిది రాజకీయ పరిశీకులు పేర్కొంటారు. రైతులు లేదా వ్యవసాయ దారులు కాని భూములను తమ ఆధీనంలో ఉంచిన కొద్దిమంది వ్యక్తుల చేతుల నుండి భూములను విడిపించే ప్రత్యేకమైన భూ సంస్కరణలు చట్టాన్ని తీసుకురావడం ఒక చరిత్రగా ఒడిశా రాష్ట్ర ప్రజలలో మిగిలి పోతుంది. నందిని సత్పతి 2006 ఆగస్టు 04 న భువనేశ్వర్ లోని తన నివాసంలో అనారోగ్యంతో మరణించారు.

**రామ కిష్టయ్య సంగనభట్ల... 9440595494**

## వేదాధారిత సేవా సంస్కృతి సంప్రదాయాలు...

# తిరుమల పవిత్రోత్సవాలు

శ్రీవారి ఆలయ ప్రవేశ ద్వారం లోనే భక్తుని హృదయం నిలకడగా అయ్యేలా చేసే పవిత్రత అనేది అనుభూతి చెందే తత్త్వం. ఆ తత్త్వానికే రూపం – పవిత్రోత్సవాలు. వేద విజ్ఞానంతో, ఆగమ విధానాలతో, భక్తి పారవశ్యంతో తిరుమలలో ప్రతి సంవత్సరం ఆచరించబడే పవిత్రోత్సవాలు ఆలయ నిత్య కైంకర్యాల పరిశుద్ధిని పునఃస్థాపించే ప్రత్యేక ఆధ్యాత్మిక క్రియ. ఈ సంవత్సరంలో ఈ ఉత్సవాలు ఆగస్టు 4వ తేదీ సోమవారం నుండి 6వ తేదీ బుధవారం వరకు మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా జరుగ నున్నాయి. వీటిని “దోష నివారక మహోత్సవాలు” అనే ప్రత్యేక నిర్వచనంతో శాస్త్రీయంగా గుర్తించారు. వైదిక సూత్రాలలో, పురాణాలలో, ముఖ్యంగా గరుడ పురాణంలో – "ఆలయ ఆరాధనలలో మానవత్వం వల్ల అపచారాలు జరిగితే, వాటి పరిహారానికి దైవ తృప్తిని కలిగించే శుద్ధి కరణ కర్మలు అవసరం" అని స్పష్టంగా పేర్కొన బడింది. దేవతా మూర్తులకు సమర్పించే సేవలు పవిత్రతతో కూడి ఉండాలని, ఇతరత్రా యాంత్రికత వల్లా, జాగ్రత్తల లేమితోనైనా జరిగే అన్యాయం దేవతా శక్తిలో లోపం కలిగించ కూడదనే ఉద్దేశ్యంతోనే ఈ పవిత్రోత్సవాల సాంప్రదాయ క్రతువు ప్రారంభమవుతుంది. వీటి పరిపూర్ణతకు వైకానస ఆగమ సూత్రాలే ఆధారం. తిరుమలలోని అర్చకులు, వేద పండితులు, ఆగమ విద్యా నిపుణులు కలసి మూడు రోజుల పాటు ఈ పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. నిత్య పూజలతో పాటు శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి వారు ఈ సమయంలో విశేష అర్చన, హోమాదులు స్వీకరిస్తారు. పవిత్రోత్సవాలకు ముందు రోజు (ఈ సంవత్సరం ఆగస్టు 3న) అంకురార్పణ కార్యక్రమం జరుగుతుంది. ఈ ప్రక్రియ వేద మంత్రోచ్చారణల మధ్య విత్తనాలను భూలోకానికి సమర్పించే విధానంగా జరుగుతుంది. ఇది సంకల్పాత్మకమైన కార్యక్రమం. ఆ తరువాతి రోజు (ఆగస్టు 4) మొదటి పవిత్ర సమర్పణ జరుగుతుంది. నాణ్యమైన సువాసన తంతువులతో తయారుచేసిన రంగురంగుల పవిత్ర మాలలను – మూలవిరాట్ స్వామి వారికి, ఉప దేవతలకు, ఆలయ ద్వారాలకు, ధ్వజ స్తంభానికి, కల్యాణ మండపాలకు అర్చకులు భక్తిశ్రద్ధలతో సమర్పిస్తారు. వేద మంత్ర ధ్వనుల మధ్య ఆలయం అంతా ఈ పవిత్రత ధ్వజాలతో కళకళలాడుతుంది. రెండవ రోజు (ఆగస్టు 5) శ్రీవారి విగ్రహాలపై ప్రత్యేకంగా పవిత్ర తంతువులను చుట్టి, యాగశాలలో సుదర్శన హోమానికి ముందు వేద పారాయణంతో పూజా విధానాలు కొనసాగుతాయి. యాగశాలలో ‘సుదర్శన చక్రం’ ప్రతిష్ఠితమై, "ఓం నమో భగవతే మహా సుదర్శనాయ" మంత్రోచ్చారణలతో హోమంలో పవిత్ర ఆహుతులు సమర్పించ బడతాయి. పవిత్రోత్సవాల చివరి రోజు (ఆగస్టు 6) పూర్ణా హుతితో ఉత్సవానికి ముగింపు పలికినా, ఆ రోజు సాయంత్రం మలయప్ప స్వామివారి ఉత్సవమూర్తిని శ్రీవారి తూర్పు మాడ వీధులలో ఊరేగింపు నిర్వహించ బడుతుంది. ఇది భక్తులకు కన్నుల పండువగా ఉంటుంది. పవిత్రోత్సవాల పరంపర గత మూడు శతాబ్దాలుగా తిరుమలలో నిర్విరామంగా కొనసాగుతుంది. 15వ శతాబ్దానికి చెందిన తాళ్ళపాక అన్నమాచార్యులు తన సంకీర్తనల్లో “పవిత్రతనే భక్తి శ్రేష్ఠత”గా వివరించడంలో విశేషం ఉంది. ఆయన కాలంలో తిరుమల ఆలయ ఆచార వ్యవస్థ మరింత క్రమబద్ధమైనదిగా మారింది. "శుద్ధి చేయి మనస్సు – శ్రీనివాసుని సేవకు సిద్ధమా" అనే భావం అనేక నిర్ణీత కైంకర్యాలకు సంకేతంగా నిలుస్తుంది. ఆయన ఆచారాలపై ఆధారపడి ఇప్పటికీ తిరుమలలోని పవిత్రోత్సవాలు ఆచరించ బడుతున్నాయని అర్చకుల అభిప్రాయం. తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు పేర్కొన్న గణాంకాల ప్రకారం 2024లో పవిత్రోత్సవాల ముగింపు రోజు సాయంత్రం జరిగిన ఊరేగింపులో దాదాపు 2.6 లక్షల భక్తులు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. 2025 పవిత్రోత్సవాలకు ఈ సంఖ్యను మించనున్న భక్తజన హాజరును టీటీడీ అంచనా వేస్తోంది. ఇందుకోసం ప్రత్యేక దర్శన టికెట్లు, వెదురుగడలు, భక్తులకు ఆహ్లాదం, ఆనందం, తన్మయత్వం కల్గించే విధంగా ఆధునిక సౌకర్యాలన్ని సిద్ధం చేస్తున్నారు. అంతే కాక, ఈ పవిత్రోత్సవాల సందర్భంగా తిరుమల నాదస్వర వాద్య కళాకారులు, వేదగోష్ఠి, భజనగోష్ఠులు సంపూర్ణంగా ఆలయ ప్రాంగణాన్ని ఆధ్యాత్మికంగా నింపనున్నారు. తిరుమల పవిత్రోత్సవాల్లో పాల్గొనడం అంటే కేవలం దైవదర్శనం కాదనేది ఆలయ అర్చకుల ఉద్దేశ్యం. దీని వెనుక అర్థవంతమైన ఒక ఆత్మీయ తపస్సు ఉంది. పవిత్రోత్సవాల సందర్భంలో నియమాలను పాటిస్తూ, శ్రద్ధతో పూజా కార్యక్రమాలలో పాలుపంచు కోవడం ద్వారా భక్తునికి లోప రహితమైన మనస్సుతో స్వామివారి కృపను పొందే మార్గం ఏర్పడుతుంది. ఈ విధంగా తిరుమల పవిత్రోత్సవాలు – వేదానుసారంగా, ఆగమ అనుసారంగా, అనుభవానుసారంగా – తిరుమల శ్రీవారి ఆలయ ఆధ్యాత్మిక జీవన తంత్రమే అని చెప్పవచ్చు. ఇది కేవలం తంత్రము కాదు, తపస్సు. ఇది కేవలం విధానం కాదు, భక్తి. ఇది కేవలం ఉత్సవం కాదు, ఆధ్యాత్మిక శుద్ధి యజ్ఞం. ప్రతి ఒక్క భక్తుని హృద యంలో భగవంతుని సేవ పవిత్రంగా స్థిరపడేందుకు తిరుమల పవిత్రోత్సవాలు ఒక దివ్య ఆహ్వానం. ఈ మూడు రోజుల పవిత్ర యాత్ర ద్వారా భక్తుని కి దేవతా సాన్నిధ్యం, ఆత్మ శాంతి, సర్వదోష పరిహారం లభిస్తాయి. శ్రీవారికి సమర్పించే పవిత్ర తంతువులు ఒక్క ఆలయ విగ్రహానికి మాత్రమే కాదు – మన జీవితాల్లోని మలిన భావాలకు కూడా అడ్డుగోడగా నిలుస్తాయి. 2025 ఆగస్టు 4న ప్రారంభమయ్యే ఈ పవిత్రోత్సవాల సందర్భంగా తిరుమల కొండ మొత్తం పవిత్రత ప్రవాహంగా మారబోతోంది. ఈ దినాల్లో ఆత్మాన్వేషణ, పాపపరిహారం, దైవానుగ్రహం – ఈ త్రిత్వం మన జీవితంలో స్పష్టంగా ప్రత్యక్షమవుతుంది.

**రామ కిష్టయ్య సంగన భట్ల**

**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494**



# ఈవీఎంలను తెచ్చిందే రాజీవ్ గాంధీ

మొదటిపేజీ తరువాయి

సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు పనిచేసినట్టు-. బిహార్‌లో ఓడిపోతారు కాబట్టి ఈవీఎంలు పనిచేయడం లేదంటున్నారు. ఈవీఎంలను తెచ్చిందే రాజీవ్‌గాంధీ. రాహుల్‌గాంధీ గెలిచిన రాయ్‌బరేలిలో 2లక్షల ఓట్లు అనుమానంగా కనిపిస్తున్నాయి. అక్కడ దొంగ ఓట్లతో గెలిచారు..రాహుల్ ఎన్నికను రద్దు చేయాలని కోరబోతున్నామని అన్నారు. రాయబరేలి రాజీనామా చేసి బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికకు సిద్ధమా? అని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీని బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు ప్రశ్నించారు. మొదట్లో బీజేపీ ఈవీఎంలను వ్యతిరేకించింది.. కానీ శాస్త్రీయ అధ్యయనం చేసిన తర్వాత ఈవీఎంలకి మద్దతు ఇచ్చామన్నారు. కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు కరెక్ట్.. ఓడితే రాంగ్ అంటున్నారు.. రాజీవ్ గాంధీ ఆలోచన ప్రోగ్రెస్, రాహుల్ గాంధీ ఆలోచన డిస్ట్రక్టివ్ అని విమర్శించారు. స్పెషల్ ఇంటె-న్సివ్ రివిజన్‌ను కాంగ్రెస్ వ్యతిరేకిస్తుందని.. బంగ్లాదేశ్ అక్రమ వలస దారులను గుర్తించి ఓటు తీసేస్తారనే భయపట్టుకుందన్నారు. రాహుల్ గాంధీ గెలిచిన రాయబరెలిలో 2 లక్షల ఓట్లపై అనుమానం ఉందని.. 71 వేల 977 ఫేక్ ఓటర్స్ ఉన్నారనన్నారు ఎంపీ రఘునందన్‌రావు. 92 వేల 447 మాస్ ఓటర్ నమోదు చేశారని... 54 వేల ఫేక్ బర్త్ డే సర్టిఫికేట్‌లు పెట్టారని ఆరోపించారు. బెంగాల్‌లో డైమండ్ హార్బర్ నియోజకవర్గంపై, యూపీలో అఖిలేష్ యాదవ్ సతీమణి డిరపుల్ యాదవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంపై మాకు అనుమానాలున్నాయని రఘునందన్ అన్నారు. ఓడిపోతే ఈవీఎంల మీద బురదజల్లి ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారు. రాజ్యాంగాన్ని, న్యాయవ్యవస్థలను కాంగ్రెస్ గౌరవించడం లేదు. ఆరోపణలు చేసే ముందు శాస్త్రీయంగా వ్యవస్థల మీద అధ్యయనం చేయాలని సూచించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో బ్యాలెట్ పేపర్ ద్వారానే ఎన్నికలు నిర్వహించాలి. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేస్తే కేసీఆర్ ఎట్లా ఓడిపోతారు. బంగ్లాదేశ్, భారత్ సరిహద్దు ప్రాంతాల్లో గోడ కట్టాలన్న ప్రతిపాదనను మమత బెనర్జీ తిరస్కరించారు. సరిహద్దు గోడ లేకపోవడం వల్లే బెంగాల్ ద్వారా చొరబాటు దారులు దేశంలోకి ప్రవేశిస్తున్నారు. కేటీఆర్‌కు ఎండదెబ్బ కొట్టి తిక్కతిక్కగా మాట్లాడుతున్నారు. కోర్టు తీర్పులు భాజపాకి ఎందుకు చెంప పెట్టు అవుతాయి. ఎమ్మెల్సీల రద్దుపై తుది తీర్పు ఉంది. తుది తీర్పు వచ్చాక చెంప దెబ్బ ఎవరికి తగులుతుందో చూద్దాం అని రఘునందన్‌రావు అన్నారు. తన నియోజకవర్గంలో కూడా రోహింగ్యలకి ఓటు ఇచ్చారన్నారు. ఫారిన్ ఆర్గనైజేషన్ లు ఏజెన్సీలు దేశ ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేస్తున్నాయని.. ఫండిరగ్ చేస్తున్నాయన్నారు. దొంగ ఓట్లతో గెలిచారని కోర్టు చెబితే ఇందిరా గాంధీ ముఖం చూపించలేక కొంగు కప్పుకొని పోయిందని విమర్శించారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు బ్యాలెట్ పేపర్‌తో నిర్వహించాలని సూచించారు.

# వర్షాలపై అప్రమత్తంగా ఉండండి

మొదటిపేజీ తరువాయి

మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు వాతావరణ శాఖ అధికారులు రెడ్ జోన్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపారు. నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ జిల్లాల్లో అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. మిగతా అన్ని జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉంది.. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు.

# మైనర్ బాలికపై అత్యాచారం.. హత్యా కేసులో ఉరిశిక్ష

మొదటిపేజీ తరువాయి



తమ కూతురికి ఇన్నాళ్లకు న్యాయం జరిగిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.2013లో మొహమీ ముక్రమ్ అనే వ్యక్తి 12 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచారం చేశాడు. బాలిక ఇంట్లో ఒంటరిగా ఉండటం చూసి అత్యాచారం చేశాడు. అనంతరం మైనర్ బాలికను హత్య చేశాడు. హత్య అనంతరం మృతదేహాన్ని నాలాలో పడేశాడు. మూడు రోజుల తర్వాత పోలీసులు బాలిక మృతదేహాన్ని గుర్తించారు. నిందితుడిపై నల్లగొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. 2015లో ఛార్జ్ షీట్ దాఖలు అయింది. గత 10 ఏళ్లుగా జిల్లా కోర్టులో వాదనలు జరిగాయి. పోక్సో, హత్య నేరం కేసులో తాజాగా నల్గొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెల్లడిరచింది. పోక్సో కోర్టు ఇన్‌ఛార్జి న్యాయమూర్తి రోజా రమణి తీర్పు వెలువరించారు. మైనర్ బాలికపై అత్యాచారం చేయడంతో పాటు- హత్యకు పాల్పడిన కేసులో నిందితుడికి పోక్సో చట్టం కింద కోర్టు ఉరిశిక్ష విధించింది. 2013లో నిందితుడు మోహమ్మ్మా ముకట్టము, 12 ఏళ్ల బాలిక నల్గొండలోని ఇంట్లో ఒంటరిగా ఉండటం చూసి అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం ఆమెను హత్య చేసి మృతదేహాన్ని కాలువలో పడేశాడు. దీనిపై వన్‌టౌన్ పోలీసులు నిందితుడిపై పోక్సో చట్టం, హత్యా నేరం కింద కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై గత 10 ఏళ్లుగా జిల్లా కోర్టులో వాదనలు జరగగా, నేడు పోక్సో కోర్టు ఇన్‌ఛార్జి న్యాయమూర్తి రోజా రమణి తుదితీర్పు వెలువరించారు.

# పోలీస్‌లకు డిగ్రీ కనీస విద్యార్హత

అందులోభాగంగా గురువారం హైదరాబాద్‌లో తెలంగాణా పోలీస్, బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీల మధ్య ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ మాట్లాడుతూ.. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో 10వ తరగతి, ఇంటర్ చదివి గతంలో ఈ పోలీస్ శాఖలో చేరారని గుర్తు చేశారు. అయితే వారికి గ్రాడ్యుయేషన్ కల్పించాలని పోలీస్ శాఖ నిర్ణయం తీసుకుందన్నారు. వాని గ్రాడ్యుయేషన్ చేయించాలనే ఉద్దేశంతో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చు కున్నామని వివరించారు. డిపార్ట్‌మెంట్‌లో దాదాపు కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్స్.. 30 వేల మంది గ్రాడ్యుయేషన్ పూర్తి చేయని వారు ఉన్నట్లు తాము గుర్తించామని పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లలో పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో అందరూ గ్రాడ్యుయేషన్ చేసిన వారిగా ఉండాలని తమ సంకల్పమని ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ స్పష్టం చేశారు. ఇక అంబేద్కర్ యూనివర్సిటీ- వీసీ గంటా చక్రపాణి మాట్లాడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాల పోలీస్ శాఖలకంటే.. మనం అన్ని రకాలుగా ఉత్తమ స్థానంలో ఉన్నామన్నారు. డీజీపీ జితేంద్రకి వచ్చిన అలోచనే ఇప్పుడు కార్యరూపం దాల్చిందని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో ప్రస్తుతం వివిధ విభాగాల్లో, పలు పోస్టుల్లో పని చేస్తున్న వారిలో కొందరికి డిగ్రీ అర్హత లేదని తెలిపారు. పలు కారణాలతో డిగ్రీ చేయకపోవడం లేదా డిగ్రీ మధ్యలోనే ఆపేసిన వాళ్లు సైతం ఉన్నారని వివరించారు. అలాంటి వారికి మా యూనివర్సిటీ- ద్వారా ఓపెన్ డిగ్రీ చేసే అవకాశం కల్పిస్తున్నామన్నారు. అంతే కాకుండా.. వీళ్లకు అదనంగా పోలీసింగ్‌కి కావాల్సిన శిక్షణ సైతం అందిస్తామని తెలిపారు. ఒక వైపు విధులు నిర్వహిస్తూనే.. మరోవైపు చదువుకునే వెసులుబాటు- కల్పించనున్నామని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలోని ట్రైనింగ్ సెంటర్లను తాము ఈ అభ్యర్థుల కోసం వినియోగించుకోనున్నామని వీసీ ఘంటా చక్రపాణి చెప్పారు.

# ఎన్నికల సంఘానికి గట్టి దెబ్బ



మొదటిపేజీ తరువాయి

65 లక్షల మంది పేర్లను, వారిని తొలగించడానికి గల కారణాన్ని ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరచాల ని సూచించారు. ఆ విషయాన్ని గరిష్ట సర్క్యులేషన్ ఉన్న స్థానిక భాషా వార్తాపత్రికల ద్వారా, దూరదర్శన్, ఇతర ఛానెళ్ల ద్వారా ప్రచారం కల్పించాలని సూచించింది. జిల్లా ఎన్నికల అధికారికి సోషల్ మీడియా హ్యాండిల్ ఉంటే, అక్కడ కూడా నోటీసును ప్రదర్శించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఆ జాబితాలో పేరు ఉన్న వ్యక్తులు తమ పేరును ఎందుకు తొలగించకూడదో పేర్కొంటూ తమ ఆధారాలను జిరాక్స్ కాపీలతో సహా సమర్పించుకోవడానికి అవకాశాలు కల్పించాలని పేర్కొంది. ఓటర్ జాబితా నుంచి తొలగించిన పేర్లను అన్ని పంచాయతీ భవనాలు, బ్లాక్ డెవలప్‌మెంట్, పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డుపై కూడా ప్రదర్శించాలని, తద్వారా ప్రజలు జాబితాను మాన్యువల్‌గా యాక్సెస్ చేసుకునే వీలుంటుందని తెలిపింది. బిహార్‌లో ఇటీవల నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో 65 లక్షల మంది పేర్లను తొలగించిన విషయం తెలిసిందే. అదే విధంగా.. ఓటర్ల జాబితాలో పేర్లు గల్లంతైనవారు ఆధార్ కార్డు సమర్పించవచ్చని తెలిపింది. బిహార్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టులో గురువారం విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం తన వాదనలు వినిపిస్తూ.. ఓటర్ల జాబితా సవరణ వంటి నిర్ణయాలు తీసుకునేందుకు ఈసీకి అధికారాలు ఉన్నాయి. రాజకీయ వాతావరణంలో పనిచేస్తున్న నేపథ్యంలో.. వివాదాస్పదం కాని నిర్ణయమంటూ ఏదీ లేదు. పార్టీల పోరు మధ్యలో చిక్కుకున్నాం. గెలిస్తే ఈవీఎంలు మంచివని, ఓడిపోతే చెడ్డవని ప్రచారం చేస్తున్నారని పేర్కొంది. ఓటర్ల జాబితాలో మరణించిన, వలసవెళ్లిన, ఇతర నియోజకవర్గాలకు తరలిన ఓటర్ల పేర్లను ఎందుకు వెల్లడిరచలేరని ఈసీని సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. ఆ పేర్లను ఎందుకు బహిర్గతం చేయకూడదని.. తద్వారా బాధితులు 30 రోజుల్లోపు పరిష్కార చర్యలు తీసుకోవచ్చు కదా అని తెలిపింది. పౌరుల హక్కులు రాజకీయ నేతలపై ఆధారపడి ఉండకూడదని భావిస్తున్నట్లు చెప్పింది. అయితే.. తొలగించిన వ్యక్తుల జాబితాను పార్టీలకు ఇచ్చినట్లు- ఈసీ వెల్లడిరచింది. జిల్లా స్థాయిలో ఈ వివరాలను పంచుకునేందుకు సిద్ధమని తెలిపింది. ఈ క్రమంలోనే ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల వివరాలను ఆగస్టు 19 నాటికి బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘానికి సుప్రీం కోర్టు ఆదేశించింది. తొలగింపునకు కారణాలు సహా ప్రచురించి.. జిల్లా రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉంచాలని తెలిపింది.

## ఓట్ చోరీ పదంతో ప్రజలను అవమానించొద్దు

దేశంలో అనేక చోట్ల ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా విపక్ష పార్టీలు చేస్తున్న ప్రచారంపై కేంద్ర ఎన్నికల సంఘం మరోసారి తీవ్రంగా స్పందించింది. ఈ క్రమంలో 'ఓటు- చోరీ' అనే పదాన్ని పదే పదే వినియోగించడాన్ని తప్పుపట్టిన ఈసీ.. తప్పుడు కథనాలకు కారణమయ్యే 'అసభ్యకర పదాలు' ప్రచారం చేసే బదులు ఆధారాలు చూపించాలని పేర్కొంది. ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తున్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ.. కర్ణాటకలోని ఒక్క మహాదేవపుర నియోజకవర్గంలోనే లక్ష ఓట్లు- చోరీకి గురయ్యాయని ఇటీవల ఆరోపించారు. బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ పరిధిలో ఉన్న ఈ అసెంబ్లీ స్థానంలో ఓడిపోవడం వల్లే కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి అక్కడ ఓటమి పాలయ్యారని అన్నారు. వీటిపై స్పందించిన ఎన్నికల సంఘం.. ఆరోపణలకు లిఖితపూర్వంగా డిక్లరేషన్ ఇవ్వాలని కోరిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఓటరు జాబితాల్లో తప్పిదాలకు సంబంధించి వివిధ అంశాలను లేవనెత్తుతూ ఎన్నికల సంఘం పనితీరుపై కాంగ్రెస్ నేత విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. రాహుల్ ఆరోపణలను బిజెపి కూడా ఎప్పటికప్పుడు తిప్పికొడుతోంది. తాజాగా సోనియా పౌరసత్వానికి ముందే ఓటరు జాబితాలో పేరు చోటు చేసుకోవడాన్ని బిజెపి బయటపెట్టింది. ఓటమి పాలైన ప్రతిపక్షం నిరాశ నిస్పృహలతో చేసే విమర్శలుగా బిజెపి ఈ ఆరోపణలను కొట్టిపారేసింది.





ప్రజల తీర్పును కాంగ్రెస్ అవమానిస్తోందని రవిశంకర్ ప్రసాద్, దేవేంద్ర ఫడ్నవీస్ వంటి వారు ఆరోపించారు. అయినా బహుళ ప్రతిపక్ష పార్టీలు, పౌరసమాజం, స్వతంత్ర దర్యాప్తు సంస్థలనుంచి ఆందోళనలు పెరుగుతూనే ఉన్నాయి. మొదట ఇసిఐ యంత్రాలతో చదువగలిగే ఓటర్ల జాబితాలను విడుదల చేయాలి. స్వతంత్ర పరిశీలనకు సిసిటివి ఫుటేజీలను భద్రపరచడం, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వడం, ఓటర్ల నమ్మకాన్ని పెంచేందుకు ట్యాంపర్ ప్రూఫ్ రికార్డులను అందించడం వంటి డిమాండ్లను ప్రతిపక్షాలు చేస్తున్నాయి. తటస్థ ఏజెన్సీల ద్వారా ఓటర్ల జాబితా థర్డ్ పార్టీ ఆడిట్‌లో లోపాలు గుర్తించి సరిదిద్దాలని కూడా అంటోంది. 1951 నాటి ప్రజా ప్రాతినిధ్యం చట్టానికి చట్టపరమైన సంస్కరణలు కావాలని కోరుతోంది. ఎన్నికల మోసానికి కఠిన శిక్షలు విధించాలి.

## రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదు

మొదటిపేజీ తరువాయి



అలాగే దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దేశ ప్రజలను ఉద్దేశించి ముర్ము మాట్లాడుతూ.. ఆగస్టు 15 కేవలం స్వేచ్ఛా పండుగ మాత్రమే కాదని, ప్రతి భారతీయుడికి గర్వకారణమని అన్నారు. మన రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదని అన్నారు. ప్రజాస్వామ్య మార్గంలో సవాళ్లు ఎదురైనప్పటికీ భారతదేశం విజయం సాధించిందన్నారు. స్వాతంత్య సమరయోధుల త్యాగాల వల్లే 78 సంవత్సరాల క్రితం దేశానికి స్వేచ్ఛ వచ్చిందని అన్నారు. రాష్ట్రపతి ముర్ము ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ గురించి తన ప్రసంగంలో ప్రస్తావించారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటానికి ఉదాహరణగా ఆపరేషన్ సింధూర్ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. పహల్గాం దాడికి భారతదేశం తీసుకున్న నిర్ణయాత్మక, దృఢమైన ప్రతిస్పందన ఇదని, దీనితో మన సాయుధ దళాలు దేశాన్ని రక్షించడానికి ఏ పరిస్థితిని అయినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని నిరూపించిందన్నారు. పహల్గాంలో అమాయక పౌరులపై జరిగిన ఉగ్రదాడిని అమానుషమైన, పిరికిపంద చర్యగా పేర్కొన్నారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటంలో 'ఆపరేషన్ సిందూర్ ఒక ఉదాహరణగా చరిత్రలో నిలిచిపోతుందని చెప్పారు. పహల్గాం ఉగ్రదాడిని దేశమంతా ముక్తకంఠంతో ఖండిరచింది. మనల్ని విభజించాలనుకునే వారికి దీటైన జవాబు ఇచ్చింది. 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఉగ్రమూకలకు గుణపాఠం నేర్పింది. దేశాన్ని కాపాడే విషయంలో మన సాయుధ బలగాలు ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని ఈ ఆపరేషన్ చాటి చెప్పింది. రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమం విజయానికి నిదర్శనంగా నిలిచింది. సుపరిపాలన, అవినీతిని సహించని విధానాలతో భవిష్యత్తు వైపు దేశం పయనిస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం జీడీపీ వృద్ధి రేటుతో.. ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. కశ్మీర్ లోయలో రైలు మార్గంతో స్థానికంగా వాణిజ్యం, పర్యాటకం మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, ప్రతి వయోజన పౌరుడికి ఓటు- హక్కు ప్రసాదించిన ప్రజాస్వామ్య మార్గాన్ని మనం స్వీకరించా మని గుర్తు చేశారు. దీని ద్వారా మన విధిని నిర్ణయించుకునే హక్కును మనమే ఇచ్చుకున్నామని అన్నారు. సవాళ్లు ఉన్నప్పటికీ, భారత ప్రజలు ప్రజాస్వామ్యాన్ని విజయవంతంగా స్వీకరించారని, మనకు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం అన్నింటికంటే ముఖ్యమైనవి అన్నారు.ఆగస్టు 15 దేశ ప్రజల సమిష్టి జ్ఞాపకాలలో నిలిచిపోయే చారిత్రాత్మక తేదీ అని ఆమె పేర్కొన్నారు. సుదీర్ఘ వలస పాలనలో భారతీయులు తరతరాలుగా స్వేచ్ఛ గురించి కలలు కన్నారని అన్నారు. దేశంలోని ప్రతి మూల నుంచి ప్రజలందరూ విదేశీ పాలన సంకెళ్లను తెంచుకోవాలని శాంతియుత మార్గంలో పోరాడారని తెలిపారు. వారి పోరాటం అచంచల మైన ఆశావాదంతో నిండి ఉంది. ఇది స్వాతంత్య్ర తర్వాత కూడా మన అభివృద్ధిని నడిపించిందని అన్నారు. రేపు మనం త్రివర్ణ పతాకానికి వందనం చేస్తున్నప్పుడు 78 సంవత్సరాల క్రితం ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్య్ర తెచ్చిన త్యాగధనులందరికీ కూడా నివాళులు అర్పిస్తామని అన్నారు. శుభాంశు శుక్లా అంతరిక్ష ప్రయాణం.. ఒక తరాన్ని గొప్ప కలలు కనేలా ప్రేరేపించింది. అదేవిధంగా దేశ మానవసహిత అంతరిక్ష కార్యక్రమం 'గగన్‌యాన్'కు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటు-ంది. మరోవైపు.. నూతన ఆత్మవిశ్వాసంతో మన యువత క్రీడల్లో తమదైన ముద్ర వేస్తున్నారు. ముఖ్యంగా చదరంగంలో మునుపెన్నడూ లేని విధంగా భారత్ ఆధిపత్యం చెలాయిస్తోంది. 'జాతీయ విద్యా విధానం- 2020' విస్తృత మార్పులు తీసుకొచ్చింది. దేశంలో ఆదాయ అసమానతలు తగ్గుతున్నాయి. ప్రాంతీయ అసమానతలు కూడా కనుమరుగవుతున్నాయి. సామాజిక సంక్షేమంతో కూడిన సమగ్ర ఆర్థిక వృద్ధి.. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే దిశగా భారత్‌ను ముందుకు నడుపుతోందని తెలిపారు. స్వాతంత్య దినోత్సవాన్ని పురస్కరించుకుని.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేసిన ప్రసంగం ఆలోచనాత్మకంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. దేశ సమష్టి పురోగతిని, రాబోయే అవకాశాలను ప్రధానంగా ప్రస్తావించారని తెలిపారు. దేశ స్వాతంత్యం`ర కోసం మహనీయులు చేసిన త్యాగాలను గుర్తుచేశారన్నారు. అదేవిధంగా.. దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామికావాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారని ప్రధాని 'ఎక్స్'లో పేర్కొన్నారు.

## రేణుకాస్వామి హత్య కేసులో దర్శన్ బెయిల్ రద్దు


**సుప్రీం తీర్పుతో దర్శన్, పవిత్ర గౌడ్‌ల అరెస్ట్**

**హైకోర్టు బెయిల్ తీర్పును కొట్టేసిన సుప్రీం**

**ఇలాంటి కేసుల్లో బెయిల్ సరికాదన్న ధర్మాసనం**

న్యూఢిల్లీ,

రేణుకాస్వామి (33) హత్య కేసులో నిందితులైన నటుడు దర్శన్ నటి పవిత్రా గౌడ్‌కు సుప్రీంకోర్టులో గట్టి షాక్ తగిలింది. ఈ కేసులో నిందితుల బెయిల్ రద్దు చేస్తూ తీర్పు వెల్లడిరచింది. దీంతో అప్రమత్తమైన బెంగళూరు పోలీసులు తీర్పు వెలువడిన గంటల వ్యవధిలోనే వీరిద్దరినీ అరెస్టు చేశారు. తొలుత పవిత్రా గౌడను ఆమె ఇంట్లోనే కస్టడీలోకి తీసుకోగా.. ఆ తర్వాత దర్శన్‌ను అరెస్టు చేశారు. దర్శన్ బెంగళూరులోని సకెరెహళ్లిలోని తన భార్య ఇంటికి వెళ్లి మీడియా నుంచి తప్పించుకొనేందుకు ఎగ్జిట్ గేట్ ద్వారా లోపలికి ప్రవేశించాడని, తన భార్య, కొడుకును కలిసిన అనంతరం పోలీసులు అరెస్టు చేసినట్టు సమాచారం. చిత్రదుర్గ నివాసి రేణుకాస్వామి హత్య కేసులో నటి పవిత్ర గౌడ, ప్రముఖ నటుడు దర్శన్ ప్రధాన నిందితులుగా ఉన్న విషయం తెలిసిందే. ఈ కేసులో గతేడాది డిసెంబర్‌లో కర్ణాటక హైకోర్టు వీరికి బెయిల్ మంజూరు చేయగా.. దీన్ని రద్దుచేయాలని కోరుతూ కర్ణాటక పోలీసులు గతంలో దాఖలు చేసిన పిటిషన్‌పై విచారించిన సర్వోన్నత న్యాయస్థానం తాజాగా ఉత్తర్వులు ఇచ్చింది. నిందితులను కస్టడీలోకి తీసుకొని త్వరగా విచారణ చేపట్టాలని సర్వోన్నత న్యాయస్థానం అధికారులను ఆదేశించింది. కర్ణాటకలో దర్శన్ అభిమాని రేణుకాస్వామి హత్య కేసు సంచలనంగా మారిన విషయం తెలిసిందే. పవిత్రకు అసభ్య సందేశం పంపాడన్న కారణంతో అతడిని చిత్రహింసలకు గురిచేసి హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో దర్శన్, ఆయన స్నేహితురాలు పవిత్ర గౌడ సహా 15 మందిని అరెస్టు చేశారు. రేణుకాస్వామిపై అత్యంత పాశవికంగా దాడి చేసినట్టు- విచారణలో తేలింది. అతడికి కరెంట్ షాక్ కూడా పెట్టినట్లు పోస్టుమార్టం నివేదికలో వెల్లడైంది. దర్శన్ తన అభిమాని రేణుకా స్వామి హత్య కేసులో జైలు పాలైన విషయం తెలిసిందే. కర్ణాటక హైకోర్టు ఉత్తర్వులో చాలా లోపాలు ఉన్నాయని పేర్కొంటూ జస్టిస్ జెబి పార్దివాలా, ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం దానిని రద్దు చేసింది. 2024లో బెంగళూరులో అరెస్టు చేసినప్పుడు ఈ హత్య కేసులో నటుడు నిందితుడిగా ఉన్నాడు. పవిత్ర గౌడతో సహా చాలా మంది ఈ కేసులో నిందితులుగా ఉన్నారు. బెయిల్ మంజూరు, బెయిల్ రద్దుతో సహా ప్రతి అంశాన్ని మేము పరిగణనలోకి తీసుకున్నాము. హైకోర్టు ఉత్తర్వులో తీవ్రమైన లోపభూయిష్టత ఉందని స్పష్టంగా తెలుస్తుంది□ ఇది యాంత్రిక ప్రక్రియను ప్రతిబింబిస్తుంది. అంతేకాకుండా, హైకోర్టు విచారణకు ముందు దశలో మాత్రమే విచారణ నిర్వహించిందని బెంచ్ పేర్కొంది. దర్శన్‌ను నిర్దోషిగా విడుదల చేయడానికి సరైన కారణం లేదు. హైకోర్టు ఉత్తర్వు ఏకపక్షంగా కనిపిస్తోంది. సాక్షుల వాంగ్మూలాలను హైకోర్టు పరిశీలించింది, ఇది ట్రయల్ కోర్టు పని. ఇంత తీవ్రమైన కేసులో, సమస్యలపై పూర్తి దర్యాప్తు లేకుండా బెయిల్ మంజూరు చేయడం తప్పు, అన్యాయమని వెల్లడిరచింది. బలమైన ఆరోపణలు, ఫోరెన్సిక్ ఆధారాలు బెయిల్ రద్దుకు మద్దతు ఇస్తున్నాయి. పిటిషనర్ బెయిల్ రద్దు చేయబడిరదని ధర్మాసనం పేర్కొంది. దర్శన్, సహ నిందితులకు బెయిల్ మంజూరు చేస్తూ రాష్ట్ర హైకోర్టు డిసెంబర్ 13, 2024న ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ కర్ణాటక ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీలుపై ఈ తీర్పు వెలువడిరది. రేణుకాస్వామి హత్య కేసులో జూన్ 11, 2024న అరెస్టు అయ్యారు. ఆయన దాదాపు 7 నెలలు జైలులో ఉన్నారు. తరువాత, డిసెంబర్ 13, 2024న, కర్ణాటక హైకోర్టు ఆయనకు వైద్య కారణాలతో బెయిల్ మంజూరు చేసింది.



## పాకిస్తాన్‌లో అపారమైన ఖనిజ సంపద

మొదటిపేజీ తరువాయి

లాంటి దేశాలు ఈ అవకాశం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. పాకిస్తాన్‌లో బొగ్గు, రాగి, బంగారం, ఇనుము, క్రోమైట్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఇంకా చెప్పాలంటే, ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఉప్పు గనులు, ఐదో అతిపెద్ద రాగి, బంగారం గనులు ఇక్కడే ఉన్నాయంటా. ఈ ఖనిజాలు బలూచిస్తాన్ భూభాగం నుంచి ఉత్తరాన ఉన్న పర్వత ప్రాంతాలు, పంజాబ్ సారవంతమైన భూములు, సింధ్ భూముల వరకు అన్ని ప్రాంతాల్లో దొరుకుతాయని చెబుతున్నారు. ఇంత సంపద ఉన్నా కూడా ఇప్పటివరకు ఈ గనులను సరిగ్గా వినియోగించలేదు. కానీ, ఇప్పుడు ఈ విషయంలో పెద్ద మార్పు రాబోతోంది. అంతర్జాతీయ పెట్టుబడులను సులభతరం చేయడానికి, ఈ గనుల నిర్వహణను ప్రాంతీయ అధికారం నుంచి కేంద్ర అధికారానికి మార్చాలని పాకిస్తాన్ ప్రభుత్వం భావిస్తోంది. దీనికోసం రాజ్యాంగ సవరణ అవసరం. దానికి సంబంధించిన చట్టం ఇప్పుడు సమీక్షలో ఉంది. ఈ మార్పు వస్తే, విదేశీ కంపెనీలకు బిడ్డింగ్, రెగ్యులేటరీ అనుమతులు, సెక్యూరిటీ క్లియరెన్స్‌లు సులభంగా జరుగుతాయి. అంటే పెట్టుబడులు వేగంగా రానున్నాయని అంచనా వేస్తున్నారు. నివేదికల ప్రకారం రాబోయే ఆరు నుంచి ఎనిమిది నెలల్లో విదేశీ కంపెనీలతో ఒప్పందాలు ఖరారు కానున్నాయి. గిల్గిట్-బల్టిస్తాన్ ప్రాంతంలో ఖనిజాల తవ్వకం హక్కులు పొందే అవకాశం కోసం చైనా ఎదురు చూస్తోంది. చైనా ఇప్పటికే పాకిస్తాన్‌లో అనేక ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెడుతోంది. ఉత్తర బెలూచిస్తాన్, దక్షిణ ఖైబర్ పఖ్తూన్‌ఖ్వాలో మైనింగ్ ప్రాజెక్టులను అభివృద్ధి చేసే హక్కులు పొందవచ్చని అమెరికా భావిస్తోంది. ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా పాకిస్తాన్ ఖనిజ, ఇంధన రంగాలపై ఆసక్తి చూపారని తెలుస్తోంది. రేకో డిక్ రాగి-బంగారం గనులపై సౌదీ అరేబియా దృష్టి సారించింది. ఈ గనులు ప్రపంచంలోనే అత్యుత్తమ రాగి, బంగారం నిక్షేపాలలో ఒకటిగా పరిగణించ బడతాయి. సౌదీతో చర్చలు దాదాపు చివరి దశలో ఉన్నాయని అంటున్నారు. పాకిస్తాన్ ఇప్పుడు అమెరికా, యూకే, చైనా, సౌదీ అరేబియా, టర్కీ, యూఏఈ లాంటి దేశాల నుంచి వచ్చే పెట్టుబడిదారులతో డీల్స్ కుదుర్చుకుంటోంది. వీటి కోసం ప్రభుత్వం ఒక సులభమైన వన్-స్టాప్ సొల్యూషన్ సిస్టమ్‌ను తీసుకొస్తోంది. తద్వారా పెట్టుబడిదారులకు అన్ని అనుమతులు, సౌకర్యాలు ఒకే చోట దొరుకుతాయి. ఈ ఖనిజ సంపద పాకిస్థాన్ దేశ ఆర్థిక వ్యవస్థను మార్చగల సామర్థ్యం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఈ గనులు సరిగ్గా వినియోగించబడితే ఉద్యోగాలు, ఆదాయం, ఆర్థిక అభివృద్ధి వంటి అనేక ప్రయోజనాలు లభిస్తాయి. అప్పుడు ఏకంగా పాక్ గతి మారుతుందని, ఆర్థికంగా బలపడుతుందని అంచనా వేస్తున్నారు.

## కాశ్మీర్‌లో క్లౌడ్ బస్ట్

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న జిల్లా యంత్రాంగం ఆ ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టింది. ఇక క్షతగాత్రులను మెరుగైన వైద్య చికిత్స కోసం జిల్లా ప్రభుత్వాసుపత్రికి జిల్లా యంత్రాంగం తరలించింది. మరో 167 మందిని సహాయక బృందాలు రక్షించాయి. మేఘ విస్ఫోటనం అనంతరం చోటు- చేసుకున్న పరిణామాలపై గవర్నర్, సీఎంలతో కేంద్ర మంత్రి అమిత్ షా ఫోన్ చేసి మాట్లాడారు. అలాగే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, భద్రతా దళాలు, పోలీసులు సంయుక్తంగా ఈ సహాయక చర్యల్లో పాల్గొన్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వెల్లడిరచారు. అయితే ఈ వర్షాల కారణంగా మరణించిన వారి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కిష్త్వార్ డిప్యూటీ- కమిషనర్ పంకజ్ కుమార్ శర్మ సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఈ ఘటనపై జమ్మూకాశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హా స్పందించారు. భారీ వరద కారణంగా ప్రజలు మరణించడంపై ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటు-ంబాలకు సానుభూతి తెలిపారు. అలాగే సహాయక చర్యలు తీసుకోవాలంటూ పౌర, పోలీస్, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ అధికారులకు గవర్నర్ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇంకోవైపు దేశ రాజధాని ఢల్లీ, హిమాచల్‌ప్రదేశ్‌లో ఎడతెరపి లేని భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ రోజు అంటే గురువారం ఢల్లీ, పరిసర ప్రాంతాల్లో మరింతగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడిరచింది. ఇక హిమాచల్ ప్రదేశ్ అంతటా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. రాష్ట్రంలో రుతుపవనాలు ప్రవేశించిన నాటి నుంచి ఇప్పటివరకూ 241మంది మరణించారని ఆ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడిరచింది. వారంతా.. వర్షాధార విపత్తులతోనే మరణించారని వివరించింది.

## క్లౌడ్ బరస్ట్ ప్రమాదంతో ఎట్‌హోమ్ రద్దు

సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిలిపివేత

సిఎం ఓమర్ అబ్దుల్లా ప్రకటన

శ్రీనగర్,

కిశ్త్‌వాడ్‌లో క్లౌడ్ బరస్ట్ వల్ల చోటు-చేసుకున్న విషాదంతో జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా కీలక నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం సాయంత్రం జరగాల్సిన 'ఎట్ హోం' టీ- పార్టీని రద్దు చేసుకున్నట్లు తెలిపారు. స్వాతంత్య దినోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను సైతం నిలిపివేయాలని నిర్ణయించినట్లు- తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు. ప్రసంగం, మార్చ్ ఫాస్ట్ వంటి అధికారిక కార్యక్రమాలు మాత్రమే జరుగుతాయని తెలిపారు. శ్రీనగర్‌లోని బక్షి స్టేడియంలో జరిగే మార్చ్‌ఫాస్ట్‌లో ఒమర్ అబ్దుల్లా గౌరవ వందనం స్వీకరించనున్నారు. ఈ ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో మాట్లాడినట్లు- సీఎం ఒమర్ అబ్దుల్లా తెలిపారు. ప్రస్తుతం నెలకొన్న తాజా పరిస్థితులను ఆయనకు వివరించానన్నారు.

# యూపిలో మాఫియ ఆగడాలకు చెక్

### యోగి ప్రభుత్వంపై ఎస్పీ ఎమ్మెల్యే ప్రశంసలు

### ఎమ్మెల్యే పూజాపాల్ వ్యాఖ్యలపై అఖిలేశ్ ఆగ్రహం

### పార్టీ నుంచి బహిష్కరిస్తూ ఉత్తర్వులు జారీ



లక్నో,ఆగస్ట్14 : యూపీలో మాఫియా ఆగడాలపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉక్కుపాదం మోపుతున్నారని సమాజ్‌వాదీ పార్టీ ఎమ్మెల్యే పూజా పాల్ అభినందించారు. అయితే ఆమె ప్రశంసలపై ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ..ఆమెను పార్టీ నుంచి బహిష్కరించారు. ఇక వివరాల్లోకి వెళితే...తన భర్త బీఎస్పీ మాజీ ఎమ్మెల్యే రాజు పాల్ హత్య కేసులో నిందితుడిగా ఉన్న అతీక్ అహ్మద్‌ను సమాధి చేసిన యోగి ప్రభుత్వం, తనతోపాటు- అనేక మంది మహిళా బాధితులకు న్యాయం చేసిందని పూజాపాల్ అన్నారు. అసెంబ్లీలో విజన్ డాక్యుమెంట్ 2047పై 24 గంటల పాటు- సాగిన సుదీర్ఘ చర్చలో పాల్గొన్న ఆమె.. నేరాల అదుపు కోసం తీసుకుంటున్న చర్యలపై రాష్ట్రం మొత్తం ముఖ్యమంత్రివైపే చూస్తోందన్నారు. నా భర్తను చంపింది ఎవరో అందరికీ తెలుసు. అతీక్ అహ్మద్ వంటి నేరగాళ్లపై అందరూ మౌనంగా ఉన్నప్పుడు అతడికి వ్యతిరేకంగా నా గళాన్ని వినిపించా. ఆ పోరాటంలో అలసిపోతున్న సమయంలో సీఎం యోగి నాకు న్యాయం చేశారు. నా వేదన విని న్యాయం చేసిన సీఎంకు కృతజ్ఞతలు. అతీక్ వంటి నేరగాళ్లపై తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయం. రాష్ట్రం మొత్తం నేడు ముఖ్యమంత్రిపై పూర్తి విశ్వాసంతో ఉందని పూజా పాల్ పేర్కొన్నారు. యూపీలో 2005లో బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే రాజు పాల్ హత్యకు గురికావడం అప్పట్లో సంచలనం రేపింది. పూజా పాల్‌ను వివాహం చేసుకున్న 10 రోజులకే ఆయన హత్యకు గురయ్యారు. నాటి ఉప ఎన్నికల్లో రాజుపాల్ చేతిలో ఓటమి పాలైన అష్రాఫ్ అహ్మద్ సోదరుడు అతీక్ సాయంతో ఈ దారుణానికి పాల్పడినట్లు- ఆరోపణలు వచ్చాయి. గ్యాంగ్‌స్టర్ నుంచి రాజకీయ నేతగా ఎదిగిన అతీక్ అహ్మద్ గతంలో ఎమ్మెల్యేగా, ఎంపీగానూ పనిచేశాడు. అతీక్‌పై దాదాపు 100 క్రిమినల్ కేసులున్నాయి. ఆ తర్వాత వేర్వేరు కేసుల్లో అతీక్, అష్రాఫ్‌లు దోషులుగా తేలారు. 2023 ఏప్రిల్‌లో ఓ కేసు విచారణ సందర్భంగా వైద్య పరీక్షల కోసం తరలిస్తున్న సమయంలో జర్నలిస్టుల్లా వచ్చిన ముగ్గురు వ్యక్తులు అతీక్, అష్రాఫ్‌లను తుపాకులతో కాల్చి చంపారు. అంతకు కొన్ని గంటల ముందే అతీక్ కుమారుడు అసద్ కూడా పోలీసు ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. అయితే మాఫియా ఆగడాలపై ఉక్కుపాదం మోపుతున్నారంటూ సీఎం యోగి ఆదిత్యనాథ్‌పై ఎస్పీ ఎమ్మెల్యే పూజా పాల్ ప్రశంసలు కురిపించిన వ్యవహారం కాస్త స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ఈ క్రమంలోనే గంటల వ్యవధిలోనే ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఆమెపై చర్యలకు ఉపక్రమించారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారంటూ పూజా పాల్‌ను పార్టీ నుంచి బహిష్కరించారు. తక్షణమే ఇది అమల్లోకి వస్తుందని ఓ ప్రకటనలో తెలిపారు.

## భారీ వర్షాలతో జంటనగర జలాశయాలకు జలకళ

### మూసీకి వరదతో ప్రమాదకరంగా పలుప్రాంతాలు

### నీట మునిగిన పురానాపూల్ స్మశాన వాటిక

హైదరాబాద్,ఆగస్ట్14 : భారీ వర్షాలకు హైదరాబాద్‌లోని జలాశయాలు నిండుకుండలా మారాయి. జంట నగరాలకు తాగు నీరు అందించే హిమాయత్ సాగర్ జలకళను సంతరించుకుంది. జలాశయానికి వరద ప్రవాహం పెరగడంతో 9 గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. హిమాయత్ సాగర్ డ్రోన్ దృశ్యాలు కనువిందు చేస్తున్నాయి. హైదరాబాద్‌లో భారీ వర్షాలకు మూసీ పరివాహకంలోని పలు కాలువలు పొంగుతున్నాయి. హిమాయత్ సాగర్ నుంచి భారీగా వరద నీరు వస్తుండటంతో మూసీలో ప్రవాహం పెరిగింది. దీంతో పురానాపూల్ శ్మశాన వాటిక నీట మునిగింది. ఫలితంగా అక్కడ జరగాల్సిన అంత్యక్రియల కు విఘాతం కలిగింది. శవాలకు కాల్చేందుకు ఉపయోగించే కట్టెలు నీటిలో తేలియాడుతున్నాయి. వర్షాల కారణంగా అంబర్‌పేటలోని మూసారాంబాగ్ బ్రిడ్జికి ఆనుకొని గత మూడు రోజులుగా వరద ప్రవహిస్తోంది. బ్రిడ్జి వద్ద వరద ప్రవాహాన్ని తగ్గించడం కోసం మూసీలో పేరుకుపోయిన గుర్రపుడెక్క, బురద మట్టిని హైడ్రా సిబ్బంది తొలగిస్తున్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరద నీరంతా ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌లోకి చేరుతుండటంతో నిండుకుండగా మారాయి. దీంతో జలమండలి అధికారులు.. హిమాయత్ సాగర్ గేట్లను ఎత్తి మూసీలోకి వరద నీటిని వదిలారు. దీంతో మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. బాపుఘాట్, జియాగూడ, పురానాపూల్, నయాపూల్, ఛాదర్ ఘాట్, ముసారాంబాగ్ వద్ద మూసీ ఉరకలెత్తుతోంది. జియాగూడ, పురానాపూల్ వద్ద పరివాహక ప్రాంతాలను వరద నీరు ముంచెత్తింది. జియగూడ బైపాస్‌లోకి వరద రావడంతో ఆ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. అటువైపు ఎవరూ వెళ్లకుండా పోలీసులు బారికేడ్లు ఏర్పాటు- చేశారు. మూసీని అనుకొని ఉన్న పలు ఆలయాలు, శ్మశాన వాటికల్లోకి వరద నీరు చేరింది. ఛాదర్‌ఘాట్ వద్ద చిన్న వంతెనను తాకుతూ మూసీ ప్రవహిస్తోంది. మరోవైపు ముసారాంబాగ్ వద్ద వంతెనపై నుంచి వరద నీరు ప్రవహిస్తుండటంతో రెండు రోజుల నుంచి పూర్తిగా రాకపోకలను నిలిపివేశారు.

## ప్రేలాపనలు మానండి

### పాక్ నేతలకు జైశ్వాల్ హెచ్చరిక

న్యూఢిల్లీ,ఆగస్ట్14 :పాకిస్థాన్ ఎలాంటి దుస్సాహసాలకు పాల్పడినా, బాధాకరమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని విదేశాంగ శాఖ తీవ్ర హెచ్చరికలు చేసింది. పాక్ నేతలు తమ నోటిని అదుపులో ఉంచుకోవాలని, లేకపోతే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ హెచ్చరించారు. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ (క్షూ।సశషు ÷ఎస) కారణంగా భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్ర రూపం దాల్చాయి. రెండు దేశాల్లోనూ ఉద్రిక్తతలు ఇప్పుడే చల్లబడుతున్న నేపథ్యంలో పాక్ నేతలు కవ్వింపు చర్యలకు దిగుతున్నారు (శీషశ). అణుదాడికి దిగుతామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్, పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్, మాజీ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో సహా పలువురు నేతలు భారత్‌ను రెచ్చగొట్టే తరహాలో ప్రకటనలు చేస్తున్నారు.ఇటీవలి అమెరికాలో పర్యటనలో పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ (ఆప ఃషస).. భారత్‌పై అణు బెదిరింపులకు దిగారు. తమ అస్థిత్వానికి భారత్ ముప్పు తీసుకువచ్చే పరిస్థితి ఎదురైతే ప్రపంచంలో సగభాగాన్ని నాశనం చేస్తామంటూ బెదిరించారు. ఈ వ్యాఖ్యలకు భారత్ దీటుగానే కౌంటర్ ఇచ్చింది. తాజాగా కేంద్ర విదేశాంగ శాఖ కూడా తీవ్రంగా స్పందించింది.

## గిరిజన రైతులకు మద్దతుగా నిలిస్తే అరెస్టులా

### ఆర్ఎస్ ప్రవీణ్ తదితరుల అరెస్ట్‌పై మండిపడ్డ కెటిఆర్

హైదరాబాద్,ఆగస్ట్14 : ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ.. ప్రజల పక్షాన పోరాడుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులపై కర్కశంగా విరుచుకుపడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వ పతనం దగ్గరలోనే ఉందని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ జోస్యం చెప్పారు. గురువారం హైదరాబాద్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. పోడు భూముల పట్టాల కోసం ఉద్యమిస్తున్న కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని దిందా రైతన్నలకు మద్దతుగా నిలిచిన బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ సహా ఇతర నేతలను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఈ సందర్భంగా ఆయన తీవ్రంగా ఖండించారు. రైతుల చేతులకు సంకెళ్లు వేసి.. వారి పక్షాన పోరాడుతున్న వారిని అక్రమంగా నిర్భందించడం రేవంత్ ప్రభుత్వ గుండాగిరికి నిదర్శనమని కేటీఆర్ అభివర్ణించారు. పోడు రైతులను వేధించడం ఆపి.. వారికి వెంటనే పట్టాలు ఇవ్వాలంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కేటీఆర్ డిమాండ్ చేశారు. కుట్రపూరిత అరెస్టులను మానుకుని కౌటాల పోలీసుల అదుపులో ఉన్న ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్‌తో సహా బీఆర్ఎస్ పార్టీ నేతలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. కుట్రపూరిత అరెస్టులను మానుకుని కౌటాల పోలీసుల అదుపులో ఉన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో సహా బీఆర్ఎస్ నాయకులను తక్షణమే విడుదల చేయాలి. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, ప్రజల పక్షాన పోరాడుతున్న బీఆర్ఎస్ నాయకులపై కర్కశంగా విరుచుకుపడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వ పతనం దగ్గర్లోనే ఉందని కేటీఆర్ హెచ్చరించారు.

## రేణుకాస్వామి హత్య కేసులో దర్శన్ బెయిల్ రద్దు

### సుప్రీం తీర్పుతో దర్శన్, పవిత్ర గౌడ్‌ల అరెస్ట్

### హైకోర్టు బెయిల్ తీర్పును కొట్టేసిన సుప్రీం

### ఇలాంటి కేసుల్లో బెయిల్ సరికాదన్న ధర్మాసనం

న్యూఢిల్లీ,ఆగస్ట్14 : రేణుకాస్వామి (33) హత్య కేసులో నిందితులైన నటుడు దర్శన్ నటి పవిత్రా గౌడ్‌కు సుప్రీంకోర్టులో గట్టి షాక్ తగిలింది. ఈ కేసులో నిందితుల బెయిల్ రద్దు చేస్తూ తీర్పు వెల్లడించింది. దీంతో అప్రమత్తమైన బెంగళూరు పోలీసులు తీర్పు వెలువడిన గంటల వ్యవధిలోనే వీరిద్దరినీ అరెస్టు చేశారు. తొలుత పవిత్రా గౌడను ఆమె ఇంట్లోనే కస్టడీలోకి తీసుకోగా.. ఆ తర్వాత దర్శన్‌ను అరెస్టు చేశారు. దర్శన్ బెంగళూరులోని సకెరెహళ్లిలోని తన భార్య ఇంటికి వెళ్లి మీడియా నుంచి తప్పించుకొనేందుకు ఎగ్జిట్ గేట్ ద్వారా లోపలికి ప్రవేశించాడని, తన భార్య, కొడుకును కలిసిన అనంతరం పోలీసులు అరెస్టు చేసినట్టు సమాచారం. చిత్రదుర్గ నివాసి రేణుకాస్వామి హత్య కేసులో నటి పవిత్ర గౌడ, ప్రముఖ నటుడు దర్శన్ ప్రధాన నిందితులుగా ఉన్న విషయం తెలిసిందే. ఈ కేసులో గతేడాది డిసెంబర్‌లో కర్ణాటక హైకోర్టు వీరికి బెయిల్ మంజూరు చేయగా.. దీన్ని రద్దుచేయాలని కోరుతూ కర్ణాటక పోలీసులు గతంలో దాఖలు చేసిన పిటిషన్‌పై విచారించిన సర్వోన్నత న్యాయస్థానం తాజాగా ఉత్తర్వులు ఇచ్చింది. నిందితులను కస్టడీలోకి తీసుకొని త్వరగా విచారణ చేపట్టాలని సర్వోన్నత న్యాయస్థానం అధికారులను ఆదేశించింది. కర్ణాటకలో దర్శన్ అభిమాని రేణుకాస్వామి హత్య కేసు సంచలనంగా మారిన విషయం తెలిసిందే. పవిత్రకు అసభ్య సందేశం పంపాడన్న కారణంతో అతడిని చిత్రహింసలకు గురిచేసి హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో దర్శన్, ఆయన స్నేహితురాలు పవిత్రగౌడ సహా 15 మందిని అరెస్టు చేశారు. రేణుకాస్వామిపై అత్యంత పాశవికంగా దాడి చేసినట్టు- విచారణలో తేలింది. అతడికి కరెంట్ షాక్ కూడా పెట్టినట్లు పోస్టుమార్టం నివేదికలో వెల్లడైంది. దర్శన్ తన అభిమాని రేణుకా స్వామి హత్య కేసులో జైలు పాలైన విషయం తెలిసిందే. కర్ణాటక హైకోర్టు ఉత్తర్వులో చాలా లోపాలు ఉన్నాయని పేర్కొంటూ జస్టిస్ జెబి పార్దివాలా, ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం దానిని రద్దు చేసింది. 2024లో బెంగళూరులో అరెస్టు చేసినప్పుడు ఈ హత్య కేసులో నటుడు నిందితుడిగా ఉన్నాడు. పవిత్ర గౌడతో సహా చాలా మంది ఈ కేసులో నిందితులుగా ఉన్నారు. బెయిల్ మంజూరు, బెయిల్ రద్దుతో సహ ప్రతి అంశాన్ని మేము పరిగణనలోకి తీసుకున్నాము. హైకోర్టు ఉత్తర్వులో తీవ్రమైన లోపభూయిష్టత ఉందని స్పష్టంగా తెలుస్తుంది; ఇది యాంత్రిక పక్రియను ప్రతిబింబిస్తుంది. అంతేకాకుండా, హైకోర్టు విచారణకు ముందు దశలో మాత్రమే విచారణ నిర్వహించిందని బెంచ్ పేర్కొంది. దర్శన్‌ను నిర్దోషిగా విడుదల చేయడానికి సరైన కారణం లేదు. హైకోర్టు ఉత్తర్వు ఏకపక్షంగా కనిపిస్తోంది. సాక్షుల వాంగ్మూలాలను హైకోర్టు పరిశీలించింది, ఇది ట్రయల్ కోర్టు పని. ఇంత తీవ్రమైన కేసులో, సమస్యలపై పూర్తి దర్యాప్తు లేకుండా బెయిల్ మంజూరు చేయడం తప్పు, అన్యాయమని వెల్లడించింది. బలమైన ఆరోపణలు, ఫోరెన్సిక్ ఆధారాలు బెయిల్ రద్దుకు మద్దతు ఇస్తున్నాయి. పిటిషనర్ బెయిల్ రద్దు చేయబడిందని ధర్మాసనం పేర్కొంది. దర్శన్, సహ నిందితులకు బెయిల్ మంజూరు చేస్తూ రాష్ట్ర హైకోర్టు డిసెంబర్ 13, 2024న ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ కర్ణాటక ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీలుపై ఈ తీర్పు వెలువడింది. రేణుకా స్వామి హత్య కేసులో జూన్ 11, 2024న అరెస్టు అయ్యారు. ఆయన దాదాపు 7 నెలలు జైలులో ఉన్నారు. తరువాత, డిసెంబర్ 13, 2024న, కర్ణాటక హైకోర్టు ఆయనకు వైద్య కారణాలతో బెయిల్ మంజూరు చేసింది.

## సింగపూర్ తెలుగు సభలకుకెటిఆర్‌కు ఆహ్వానం

హైదరాబాద్,ఆగస్ట్14 : సింగపూర్‌లోని ప్రముఖ తెలుగు సాంస్కృతిక సంస్థ 'సింగపూర్ తెలుగు సమాజం' తన స్వర్ణోత్సవ వేడుకలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ప్రధాన అతిథిగా ఆహ్వానించింది. ఆగస్టు 31వ తేదీన మెరీనా బే సాండ్స్ సింగపూర్ వేదికగా ఈ వేడుకలు జరగనున్నాయి. ఈ మేరకు కేటీఆర్‌కు సింగపూర్ తెలుగు సమాజం అధ్యక్షుడు బొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి అధికారికంగా లేఖ రాశారు. తెలుగు భాష, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ కోసం సింగపూర్ తెలుగు సమాజం కృషి చేస్తుందని శ్రీనివాసరెడ్డి ఆ లేఖలో తెలిపారు. సింగపూర్‌లో ఉండే తెలుగు ప్రజల మధ్య ఐక్యత పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. తెలంగాణ సాంస్కృతిక, రాజకీయ వారసత్వానికి ప్రతినిధి అయిన కేటీ-ఆర్ రాక సింగపూర్ తెలుగు సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఈ స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొని తమ సంస్థకు గౌరవం ఇవ్వాల్సిందిగా ఆయన కేటీఆర్‌ను కోరారు. సింగపూర్ తెలుగు సమాజం ఆహ్వానాన్ని కేటీ-ఆర్ అంగీకరించారు.

## రాహుల్‌ను విమర్శించే అర్హత లేదు

### రఘునందన్ రావు వ్యాఖ్యలకు అద్దంకి కౌంటర్

హైదరాబాద్,ఆగస్ట్14 రాహుల్‌గాంధీని విమర్శించే అర్హత రఘునందన్ రావుకు లేదని, బిఆర్ఎస్ సహకారంతో ఎంపిగా గెలిచి హరీష్‌రావుతో ఒప్పందం చేసుకొని రఘునందన్ రావు మెదక్ ఎంపి అయ్యారని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఓ ప్రకటనలో ఆరోపించారు. నక్కకు నాగలోకానికి ఉన్న తేడా రఘునందన్ రావు, రాహుల్ గాంధీకి ఉందని ఆయన అన్నారు. పెద్ద వాళ్లపైన మాట్లాడితే పెద్ద వాడివి అయిపోతానని రఘునందన్ రావు అనుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రఘునందన్ రావుకు అంత సీన్ లేదని, రఘునందన్ రావుకు బిజెపిలో అంత బేస్ లేదని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము రఘునందన్ రావుకు లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ ఎన్నికల కమిషన్‌ను ప్రశ్నిస్తుంటే రఘునందన్ రావు ఎందుకు ఉలిక్కి పడుతున్నారని ఆయన ప్రశ్నించారు. చనిపోయిన వాళ్లతో టి తాగే అద్భుత అవకాశం ఈసీ రాహుల్ గాంధీకి ఇచ్చిందని, చనిపోయిన వాళ్లు ఏకంగా సుప్రీంకోర్టులో ప్రత్యక్షమవుతున్నారని రాహుల్ గాంధీ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఈసీ నీళ్లు మింగుతోందని వారి బండారం బయటపడుతుందన్న భయంతో బిజెపి నాయకులు న్నారని ఆయన అన్నారు. మీరెంత మాట్లాడినా ఉపయోగం లేదని, మీ కథను మా రాహుల్ గాంధీ ముగిస్తారని అద్దంకి దయాకర్ పేర్కొన్నారు.

## విజయవాడ స్టేడియంలో నేడు జండా ఆవిష్కరణ

### నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించిన పోలీసులు

విజయవాడ,ఆగస్ట్14 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 79వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలకు ముస్తాబు అవుతుంది. ఈ మేరకు రాష్ట్రమంత జాతీయ జెండాలతో కళకళలాడుతుంది. సీఎం చంద్రబాబు నేతృత్వంలో స్వాతంత్య్ర దినోత్సవం ఘనంగా నిర్వహించేందుకు అధికారులు సర్వం సిద్ధం చేస్తున్నారు. విజయవాడ స్టేడియంలో జెండా ఆవిష్కరణ నేపథ్యంలో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా 15వ తేదీ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ట్రాఫిక్‌ను వివిధ మార్గాలకు మళ్లించనున్నారు పోలీసులు. ఉదయం 7 గంటల నుండి కంట్రోల్ రూమ్ వైపు నుండి బెంజ్ సర్కిల్ వైపుకు వెళ్లే వాహనాలను ఆర్.టి.సి. వై జంక్షన్ నుంచి ఏలూరు రోడ్ మీదుగా చుట్టు-గుంట -గుణదల -రామవరప్పాడు రింగ్ మీదుగా బెంజ్ సర్కిల్ వైపుకు మళ్లించనున్నట్లు- పోలీసులు తెలిపారు. అలాగే.. బెంజ్ సర్కిల్ వైపు నుంచి బందర్ రోడ్డులోనికి వచ్చే వాహనాలను బెంజ్ సర్కిల్ నుంచి ఫకీర్‌గూడెం - స్క్యూ బ్రిడ్జ్ - నేతాజీ బ్రిడ్జ్ - బస్టాండ్ వైపుకి మళ్లించనున్నారు. రెడ్ సర్కిల్ నుంచి ఆర్.టి.ఎ. జంక్షన్, శిఖామణి సెంటర్ నుంచి వెటరినరీ జంక్షన్ వరకు ఏ విధమైన వాహనములు అనుమతించబడవని అధికారులు స్పష్టం చేశారు. కాగా, ఆఅ, ఆ1, ఆ2, ఇ1, ఇ2 పాస్ కలిగిన వారు నిర్దేశిరచిన మార్గాల్లో స్టేడియంలోకి రావాలని సూచిస్తున్నారు. సాయంత్రం విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్‌లో స్త్రీ శక్తి పథకం క్రింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించనున్నారు. వరకు బందరు రోడ్డు, ఏలూరు రోడ్డుల నుండి పాత కంట్రోల్ రూం వరకు ఎలాంటి ఆటోలకు అనుమతులు లేవని అధికారులు ప్రకటన విడుదల చేశారు.

## నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం

### భూనిర్వాసితులకు వెంటనే పరిహారం చెల్లించాలి

### మక్తల్ తహసిల్కార్యాలయం వరకు రైతుల పాదయాత్ర

మక్తల్,ఆగస్ట్14 : నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయపరమైన పరిహారం చెల్లించేంతవరకు భూసేకరణ చేపట్టరాదని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న పాదయాత్రను పోలీసులు అడ్డుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత నియోజవర్గానికి చెందిన వందలాది మంది మక్తల్ మండలంలోని కాట్రేవపల్లి, ఎర్నాగానిపల్లి, కాచ్ వార్ గ్రామాల రైతులు మక్తల్ తహసీల్ కార్యాలయం వరకు పాదయాత్రను ప్రారంభించారు. జిల్లా భూ నిర్వాసితుల జిల్లా అధ్యక్షులు వెంకటరామిరెడ్డి అధ్యక్షతన ప్రారంభించిన పాదయాత్రను అనుమతుల పేరిట పోలీసులు అడ్డుకొని రైతులను అడ్డుకున్నారు. పాదయాత్రకు నేషనల్ హైవే అథారిటీ- అనుమతులు కావాలంటూ దాదాపు నాలుగు గంటల వరకు కచ్‌వార్ గ్రామం వద్ద పోలీసులు అడ్డుకున్నారు. చివరకు నారాయణపేట డీఎస్పీ లింగయ్య ఆంక్షలతో అనుమతి ఇవ్వడంతో పాదయాత్ర కొనసాగింది. మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. ఆయన మాట్లాడుతూ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి బలవంతపు భూసేకరణ నిలిపివేయాలని, భూముల బేసిక్ ధరను నిర్ణయించేందుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు- చేయాలని డిమాండ్ చేశారు. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి ఎలాంటి డీపీఆర్, అనుమతులు లేకుండానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగమేఘాలపై రైతుల వద్ద భూములు లాక్కోవాలని ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్ర క్యాబినెట్‌లో మంత్రిగా ఉన్న శ్రీహరి నియోజకవర్గంలో రైతులకు కొడంగల్ మాదిరిగా పరిహారం ఎందుకు ఇప్పిస్తాలేరో బహిర్గత పరచాలన్నారు. రైతులను ఇబ్బందుల పాలు చేస్తూ బలవంతంగా భూసేకరణ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ అండగా ఉండడంతోపాటు-, రైతులకు న్యాయం జరిగేంతవరకు పోరాటాలు చేస్తూనే ఉంటు-ందని పేర్కొన్నారు. అనంతరం రైతులు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర భూ నిర్వాసితుల కార్యదర్శి కిలే గోపాల్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజుల ఆశి రెడ్డి, నాయకులు అన్వర్ హుస్సేన్, నరసింహారెడ్డి, తరుణ్, షమీ, సాగర్, రైతులు రాఘవేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కేశవులు, శివ, తదితరులు ఉన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సర్వం సన్నద్ధం..

### జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.


విజయవాడ,ఆగస్ట్14 : విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈనెల 15వ తేదీన నిర్వహించనున్న రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి సర్వం సిద్ధంగా ఉంచినట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లును జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్‌ఎం ధ్యానచంద్ర, విజయవాడ ఆర్‌డీవో కె. చైతన్యలు వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి ప్రాంగణాన్ని సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. త్రివర్ణ శోభిత వేడుకలకు సంబంధించి ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. రాజకుమారి, డిప్యూటి కమీషనర్ ఆఫ్ పోలీస్ కె.వి.జి. లలిత, ప్రోటోకాల్ డైరెక్టర్ టి. మోహన్‌రావులు సమన్వయకర్తలుగా వ్యవహరిస్తారన్నారు. ఏఎస్‌పి కాకినాడ పి దేవరాజ్ మనీష్ పరేడ్ కమాండర్‌గా, ఏపీఎస్‌పీ 6వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ పీవీ హనుమంతు పరేడ్ సెకండ్-ఇన్-కమాండ్‌గా, పరేడ్ అడ్జుటెంట్‌గాఏపీఎస్‌పీ శ్రీకాకుళం 1వ బెటాలియన్ జి.రాఘు లు వ్యవహరించనున్నారన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కవాతులో ఏపీఎస్‌పీ రెండో బెటాలియన్ (కర్నూలు), ఏపీఎస్‌పీ 5వ బెటాలియన్ (విజయనగరం), తెలంగాణ స్టేట్ పోలీస్, ఏపీఎస్‌పీ 16వ బెటాలియన్ (విశాఖపట్నం), ఏపీఎస్‌పీ 3వ బెటాలియన్ (కాకినాడ), ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌సిసి బాలురు, ఎన్‌సీసీ బాలికలు, ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఏపీ రెడ్‌క్రాస్ సొసైటీ, ఏపీ సైనికల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ బృందాలు పాల్గొననున్నాయి. బ్రాస్‌బ్యాండ్స్ విభాగంలో కర్నూలు, కాకినాడ, విజయనగరం, మంగళగిరి, వెంకటగిరి, భకరాపేట, అనంతపురం, విశాఖపట్నం, ఏపీఎస్‌పీ బెటాలియన్‌తో పాటు ఎస్ఏఆర్ సీపీఎల్ హైదరాబాద్ యూనిట్ బ్రాస్, బ్రాస్‌బ్యాండ్స్ విభాగంలో పాల్గొంటాయని, మంగళగిరి ఏపీఎస్‌పీ బెటాలియన్స్ పైప్‌బ్యాండ్, ప్రదర్శించనున్నాయని ఆయన తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్, గుప్తా, ప్రధాన కార్యదర్శి కె. విజయనంద్, ప్రిన్సిపల్ సెక్రటరీ జి.ఏ.డి ముఖేష్ కుమార్ మీనా, అడిషనల్ డిజిపి ఎన్ మధు సూదన్‌రెడ్డి, రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ, అలంకృత శకటాలు పెరేడ్ లో పాల్గొంటాయన్నారు. గౌరవ రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, న్యాయమూర్తులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర, జిల్లాస్థాయి అధికారులు స్వాంతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరుకానున్నారన్నారు. ప్లానింగ్, సిఆర్‌డిఏ, పరిశ్రమలు, పౌరసరఫరాలు, ఆర్‌టిజిఎస్, పంచాయతీరాజ్, స్వచ్ఛంద్ర కార్పొరేషన్, అటవీ, రవాణా, ఏపి మ్యారెన్‌టైన్ బోర్డు, వైద్య కుటుంబ సంక్షేమ, విద్య, వ్యవసాయ, సెర్ఫ్, మహిళా శిశు సంక్షేమం, హ్యాండ్‌లూమ్ అండ్ టెక్స్‌టైల్స్, పట్టు పరిశ్రమ, టూరిజం, మెప్మా, ఎనర్జీ తదితర శాఖలకు చెందిన శకటాలు ప్రదర్శనలో పాల్గొంటాయని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

# సంపాదకీయం

## ఆత్మవిమర్శ చేసుకునే సమయమిది !

భారతదేశం 79వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్న వేళ..పాలకులు, ప్రభుత్వసంస్థలు ఆత్మవిమర్శ చేసుకుని ముందుకు సాగాల్సి ఉంది. మనం నిజాయితీగా పాలన చేస్తున్నామా అని కేంద్ర, రాష్ట్ర పాలకులు ఆలోచన చేయాలి. ఇన్నేళ్లయినా ఇంకా దరిద్రం తొలగిపోలేదు. ఇన్నేళ్లయినా ఇంకా పేదలు పేదలుగా ఉండి పోతున్నారు. పెద్దలు మరింత పెద్దలుగా మారుతున్నారు. ఆస్తులు, అంతస్తులు, డబ్బులు కొద్ది మంది వద్దే పరిమితం అవుతున్నాయి. ఇలా ఎందుకు జరుగుతుందో ఆలోచన చేయాలి. పేదల ఆకలి తీర్చే పేరుతో దుబారాలు చేస్తున్నారు. రాజకీయ నేతలు తమ విలాసాలకు ప్రజాధానం వృధా చేస్తున్నారు. పెన్షన్లు పంచడానికి విమానాలు, ప్రత్యేక హెలికాప్టర్లు ఎక్కి ఊరేగుతున్నారు. 43 ఏళ్ల క్రితం కిలో రెండు రూపాయల బియ్యం ఇస్తే... ఇప్పుడు దాని ధర రూపాయికి పడిపోయింది. ఇలా అన్ని సరుకుల ధరలు పడిపోయాయా అంటే లేదు. పేదలు ఇంకా ఉన్నారంటే పాలకుల అసమర్థతగానే చెప్పుకోవాలి. సామాజిక సంక్షేమ పథకాల దుర్వినియోగం వంటి ఆరోపణలతో ఇటీవల ప్రజాస్వామ్య సమగ్రతపై నీలినీడలు కమ్మేశాయి. పాలన సక్రమంగా సాగడం లేదనడానికి ఈ పథకం ఒక్కటి చాలు. ఇకపోతే 79 ఏళ్ల తరవాత కూడా స్వేచ్ఛగా ఓటేయలేకపోతున్నాం. మనం ఓటేయడానికి వెళ్లే సరికి ఆ ఓటు ఎవరో ఒకరు వేసి పోతున్నారు. ఇదంతా కేవలం ఎన్నికల సంఘం అనుసరిస్తున్న లోపభూయిష్ట విధానంగానే చూడాలి. ఎందుకంటే పక్కాగా ఓటరు కార్డు నేటికీ అమల్లోకి రాలేదు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటేయాలన్న ఆంక్షలు లేవు. ఈ రెండు అమలయితే ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. ఒకటి పక్కాగా ఓటరుకార్డు ఉండాలి. ప్రతి ఒక్కరూ విధిగా ఓటేయాలి. ఈ రెండు అంశాలపై ఎన్నికల సంఘం దృష్టి పెట్టాలి. ఆధార్, పాన్ కార్డు తరహాలో ఓటుకు పక్కా పర్మినెంట్ నంబరు ఉంటే ఇక దొంగ ఓట్ల ప్రసక్తి రాదు. 79వ స్వాతంత్ర్య దినోత్సవంజరుపుకుంటున్న వేళ ఎన్నికల సంఘం ఈ రెండు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. పాలకులు తామే నిరంతరంగా అధికారంలో ఉండేందుకు నానాగడ్డీ కరుస్తున్నారు. అదే ఇప్పుడు దొంగ ఓట్లు, బూతుల క్యాప్చర్ వంటి సమస్యలకు దారితీస్తోంది. దీనిని నివారించగలగాలి. దేశంలో ఓటరు జాబితాల తయారీ, సవరణ కసరత్తును చేపట్టే అధికారం ఎన్నికల సంఘాని ఉంది. ఇది నిరంతర ప్రక్రియ కూడా. ఓటరు జాబితాను ఏటా సవరించడంలో తప్పు లేదు. అయితే పర్మినెంట్ ఓటరు కార్డు ద్వారా చనిపోయిన వారి పేర్లు తొలగించేందుకుమాత్రమే సవరణ జరగాలి. 18 ఏళ్లు నిండిన వారు విధిగా ఓటరుగా నమోదు చేయించే ప్రక్రియ రావాలి. అంతే తప్ప ఓటరు జాబితా సవరణను పెద్ద తతంగంగా చేయరాదు. పర్మినెంట్ ఓటర్ కార్డు వస్తే..నిరంతరంగా మార్పులు చేర్పులు చేయాల్సిన అసరం రాకపోవచ్చు. ప్రపంచం లోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా భారతదేశం ఖ్యాతిని పొందింది. లక్షలాది మంది స్వేచ్ఛగా, నిష్పాక్షి కమైన ఎన్నికల ద్వారా సమర్థులైన నాయకులను ఎన్నుకునే అవకాశం మనదేశంలోనే ఉంది. శక్తివంతమైన ఎన్నికల పక్రియకు చాలా కాలంగా ప్రశంసలు పొందింది. అయితే, ఓటర్ల జాబితాలో అవకతవకలు, జెర్రీ మాండరింగ్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ట్యాంపరింగ్ వంటి ఆరోపణలు తరచూ వస్తున్నాయి. ఇవన్నీ తప్పకుండా సమీక్షించాల్సిన అసవరం ఉంది. భారత ప్రజాస్వామ్యంపై వాటి ప్రభావం, ఎన్నికల పక్రియలో ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు తక్షణ సంస్కరణలను పరిశీలించాల్సిందే. ఇటీవల బీహార్‌లో ఓటర్ల సవరణ సందర్భంగా పెద్ద ఎత్తున ఓటర్ల జాబితా తారుమారు జరిగాయనే ఆరోపణలు వచ్చాయి. దీనిపై ప్రతిపక్షాలు ఆందోళనకు దిగాయి. నకిలీ ఓటర్లు లేదా చెల్లని చిరునామా గల ఓటర్లు, ఒకే అడ్రస్‌లో నమోదు చేసుకున్న బల్క్ ఓటర్లు, గుర్తించలేని ఫోటోలు ఉన్న ఓటర్లు, నకిలీలు, మొదటిసారి ఓటర్లను నమోదు చేసే ఫారం 6 దుర్వినియోగం వంటివాటిపై ఇసి నిష్పక్షపాతంగా విచారణ చేయాలి. ఇవన్నీ చక్కబెట్టుకుం టూనే.. స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత భారత ఎన్నికల కమిషన్ పైన ఉంది. అయితే తరచూ వస్తున్న ఇలాంటి ఆరోపణలపై స్పందించకపోవడంతో తీవ్రవిమర్శలు ఎదుర్కొంటోంది. ఇది ఎన్నికల కమిషన్ నిష్పాక్షికత, పారదర్శకత పట్ల అనుమానాలను లేవనెత్తుతోంది. స్పష్టంగా చదువ గలిగే ఓటర్ల జాబితాను అందించేందుకు నిరాకరించడం మరిన్ని అనుమానాలను రేకెత్తిస్తోంది. ఒక పార్టీకి అనుకూలంగా నియోజకవర్గ హద్దులను తారుమారు చేసే పద్ధతిపైనా ఇసి దృష్టి సారించాలి. తమకు అనుకూలమైన ఫలితాలు రాబట్టేందుకు నియోజకవర్గాల రూపురేఖలు మార్చేందుకు ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాలకులు వ్యూహాత్మకంగా కొత్త ఓటర్లను చేర్చడమో, తొలగించడమో చేస్తున్నట్లు తరచూ ఆరోపణలు వస్తున్నాయి. ఓటర్ల జనాభాలో చిన్నమార్పు ఫలితాలను నిర్ణయించే అవకాశం ఉంటుంది. డీలిమిషన్ పక్రియలో పారదర్శకత లేకపోవడం, ఈ సమస్య పరిష్కారానికి ఇసి విముఖత చూపించడం వల్ల, అధికార పార్టీ ఎన్నికల సరిహద్దులు తనకు అనుకూలంగా మార్చి, పాలనా పక్రియపై తన ప్రభావం చూపుతోందనే ఆరోపణలు వస్తున్నాయి. భారత ఎన్నికలలో ఇవిఎం ట్యాంపరింగ్ ఆరోపణలు ఎంతో కాలంగా వివాదా స్పదంగా మారాయి. ఈ మధ్య ఓటర్ల జాబితా తారుమారు కీలక అంశం అయింది. అయితే ఇవిఎంల ట్యాంపరింగ్‌కు కచ్చితమైన ఆధారాలు లేవు. ఓట్ల లెక్కింపులో పారదర్శకతను నిర్ధారించే వివి పాట్‌లను విస్తృతంగా ఉపయోగించాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌ను ఎన్నికల కమిషన్ పట్టించుకోకపోవడం ఎన్నికల వ్యవస్థపై నమ్మకాన్ని క్షీణింపజేస్తోంది. అలాగే ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను దుర్వినియోగం చేస్తున్నదనే ఆరోపణలు ఉన్నాయి. ప్రత్యక్ష నగదు బదిలీ, సబ్సిడీతో ఆహారం, ఇళ్ల నిర్మాణ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను ఓటర్లను, ముఖ్యంగా గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాలను ఆకట్టుకునే సాధనాలుగా మారాయి. ఇలాంటి ఉచిత పథకాలపైనా ఇసి దృష్టి సారించాలి. ఈ పథకాలు పేదల స్థితిగతులను మెరుగుపరచేందుకే అని చెబుతున్నా అధికార,ప్రతిపక్షపార్టీలు మాత్రం వ్యూహాత్మకంగా ఎన్నికలే లక్ష్యంగా ప్రకటనలు చేస్తున్నాయి. ఓటర్ల జాబితా తారుమారు, జెర్రీ మాండరింగ్, ఇవిఎంలపై అనుమానాలు, సంక్షేమ పథకాల దుర్వినియోగాల ప్రభావం భారత ప్రజాస్వామ్య పక్రియ చట్టబద్ధతకు తీవ్ర ముప్పును కలిగిస్తున్నాయి. ఎన్నికల కమిషన్ నిష్పాక్షికంగా వ్యవహరించలేకపోతే ప్రజాస్వామ్యం లేదనే చెప్పాలి. ఎన్నికల వ్యవస్థ పక్షపాత ధోరణితో ఉందన్న ఆరోపణలకు ఇసి జవాబుదారీగా ఉండాలి. సమస్యలపై ఆరోపణలు రాగానే నిజాయితీగా నిలబడాలి. విమర్శలకు జవాబు ఇవ్వాలి. అప్పుడే మన ప్రజాస్వామ్యం బలపడుతుంది. భారతదేశ ప్రజాస్వామ్య పరిరక్షణకు తక్షణ సంస్కరణలు అవసరం అన్న విషయం గుర్తిస్తేనే మనం మరింత బలంగా మనుగడ సాధించగలం.

# పాకిస్తాన్‌లో అపారమైన ఖనిజ సంపద



### దీంతో వ్యాపారంచేయాలని పాక్ తహతహ

### విదేశీ పెట్టుబడుల ఆకర్శణకుప్రత్యేక కార్యాచరణ

ఇస్లామాబాద్ : ప్రస్తుతం పాకిస్తాన్ ఆర్థికంగా దివాలా తీసింది. ఇటీవలి ఆపరేషన్ సిందూర్‌తో మరింతగా పతనం అయ్యింది. సింధూజలాల నిలిపివేతతో దిక్కుతోచకుండా ఉంది. కానీ రానున్న రోజుల్లో మాత్రం ఈ దేశం సూపర్ రిచ్ కానుందని పలు నివేదికలు చెబుతున్నాయి. ఎలాగంటే దాదాపు 3 ట్రిలియన్ నుంచి 5 ట్రిలియన్ విలువైన అరుదైన ఖనిజాలు ఈ దేశంలో దాగి ఉన్నాయని భావిస్తున్నారు. ఇప్పుడు ఈ ఖనిజ సంపదను తవ్వి ప్రపంచ దేశాలతో వ్యాపారం చేయడానికి పాకిస్తాన్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అమెరికా, చైనా, సౌదీ అరేబియా, యూకే, టర్కీ, యూఏఈ లాంటి దేశాలు ఈ అవకాశం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. పాకిస్తాన్‌లో బొగ్గు, రాగి, బంగారం, ఇనుము, క్రోమైట్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఇంకా చెప్పాలంటే, ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఉప్పు గనులు, ఐదో అతిపెద్ద రాగి, బంగారం గనులు ఇక్కడే ఉన్నాయంటా. ఈ ఖనిజాలు బలూచిస్తాన్ భూభాగం నుంచి ఉత్తరాన ఉన్న పర్వత ప్రాంతాలు, పంజాబ్ సారవంతమైన భూములు, సింధ్ భూముల వరకు అన్ని ప్రాంతాల్లో దొరుకుతాయని చెబుతున్నారు. ఇంత సంపద ఉన్నా కూడా ఇప్పటివరకు ఈ గనులను సరిగ్గా వినియోగించలేదు. కానీ, ఇప్పుడు ఈ విషయంలో పెద్ద మార్పు రాబోతోంది. అంతర్జాతీయ పెట్టుబడులను సులభతరం చేయడానికి, ఈ గనుల నిర్వహణను ప్రాంతీయ అధికారం నుంచి కేంద్ర అధికారానికి మార్చాలని పాకిస్తాన్ ప్రభుత్వం భావిస్తోంది. దీనికోసం రాజ్యాంగ సవరణ అవసరం. దానికి సంబంధించిన చట్టం ఇప్పుడు సమీక్షలో ఉంది. ఈ మార్పు వస్తే, విదేశీ కంపెనీలకు బిడ్డింగ్, రెగ్యులేటరీ అనుమతులు, సెక్యూరిటీ క్లియరెన్స్‌లు సులభంగా జరుగుతాయి. అంటే పెట్టుబడులు వేగంగా రానున్నాయని అంచనా వేస్తున్నారు. నివేదికల ప్రకారం రాబోయే ఆరు నుంచి ఎనిమిది నెలల్లో విదేశీ కంపెనీలతో ఒప్పందాలు ఖరారు కానున్నాయి. గిల్గిట్-బల్టిస్తాన్ ప్రాంతంలో ఖనిజాల తవ్వకం హక్కులు పొందే అవకాశం కోసం చైనా ఎదురు చూస్తోంది. చైనా ఇప్పటికే పాకిస్తాన్‌లో అనేక ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెడుతోంది. ఉత్తర బెలూచిస్తాన్, దక్షిణ ఖైబర్ పఖ్తూన్‌ఖ్వాలో మైనింగ్ ప్రాజెక్టులను అభివృద్ధి చేసే హక్కులు పొందవచ్చని అమెరికా భావిస్తోంది. ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా పాకిస్తాన్ ఖనిజ, ఇంధన రంగాలపై ఆసక్తి చూపారని తెలుస్తోంది. రేకో డిక్ రాగి-బంగారం గనులపై సౌదీ అరేబియా దృష్టి సారించింది. ఈ గనులు ప్రపంచంలోనే అత్యుత్తమ రాగి, బంగారం నిక్షేపాలలో ఒకటిగా పరిగణించ బడతాయి. సౌదీతో చర్చలు దాదాపు చివరి దశలో ఉన్నాయని అంటున్నారు. పాకిస్తాన్ ఇప్పుడు అమెరికా, యూకే, చైనా, సౌదీ అరేబియా, టర్కీ, యూఏఈ లాంటి దేశాల నుంచి వచ్చే పెట్టుబడిదారులతో డీల్స్ కుదుర్చుకుంటోంది. వీటి కోసం ప్రభుత్వం ఒక సులభమైన వన్-స్టాప్ సొల్యూషన్ సిస్టమ్‌ను తీసుకొస్తోంది. తద్వారా పెట్టుబడిదారులకు అన్ని అనుమతులు, సౌకర్యాలు ఒకే చోట దొరుకుతాయి. ఈ ఖనిజ సంపద పాకిస్థాన్ దేశ ఆర్థిక వ్యవస్థను మార్చగల సామర్థం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఈ గనులు సరిగ్గా వినియోగించబడితే ఉద్యోగాలు, ఆదాయం, ఆర్థిక అభివృద్ధి వంటి అనేక ప్రయోజనాలు లభిస్తాయి. అప్పుడు ఏకంగా పాక్ గతి మారుతుందని, ఆర్థికంగా బలపడుతుందని అంచనా వేస్తున్నారు.

## గుడ్ న్యూస్ చెప్పిన కాగ్నిజెంట్.. 80 శాతం మంది ఉద్యోగులకు జీతాల పెంపు

ఆర్థిక అస్థిరతతో గ్లోబల్ మార్కెట్లలో ఒత్తిడి, లాభాల క్షీణత, ఏఐ వినియోగం పెరగడం.. వంటి కారణాలతో ఖర్చు తగ్గింపులో భాగంగా ప్రపంచ వ్యాప్తంగా ఐటీ సంస్థలు తమ ఉద్యోగులను లేఆఫ్స్ ప్రకటిస్తున్న విషయం తెలిసిందే. దీంతో ఐటీ ఉద్యోగుల్లో లేఆఫ్స్ గుబులు నెలకొంది. ఇలాంటి సమయంలో ప్రముఖ ఐటీ సేవల కంపెనీ కాగ్నిజెంట్ తమ ఉద్యోగులకు గుడ్‌న్యూస్ చెప్పింది. 80 శాతం మంది అర్హులైన ఉద్యోగులకు వేతనాలు పెంచనున్నట్లు ప్రకటించింది. రెండో త్రైమాసిక ఆదాయాలపై ప్రకటన సందర్భంగా సంస్థ గురువారం ఈ విషయాన్ని వెల్లడించింది. ప్రతిభ ఆధారంగా 80 శాతం అర్హులైన ఉద్యోగులకు జీతాలు పెంచుతున్నట్లు పేర్కొంది. ఈ పెంపు నవంబర్ 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తుందని గురువారం ప్రకటించింది. ఈ జీతాల పెంపు సీనియర్ అసోసియేట్ స్థాయి హోదా వరకూ ఉంటుందని తెలిపింది. అయితే, ఎంత మొత్తంలో హైక్ ఉంటుందన్నది మాత్రం వెల్లడించలేదు. ఉద్యోగి పనితీరు, వచ్చిన రేటింగ్ ఆధారంగా నిర్ణయించనున్నట్లు స్పష్టం చేసింది.

## నా భర్తను చంపిన గ్యాంగ్‌స్టర్‌ను.. యోగి ఆదిత్యనాథ్ మట్టుబెట్టారు

### సమాజ్‌వాదీ పార్టీ ఎమ్మెల్యే

లక్నో: యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌పై .. సమాజ్‌వాదీ పార్టీ ఎమ్మెల్యే పూజా పాల్ ప్రశంసలు కురిపించారు. తన భర్తను చంపిన గ్యాంగ్‌స్టర్ అతిక్ అహ్మద్‌ను.. యోగి ఆదిత్యనాథ్ మట్టుబెట్టారని, దానికి థ్యాంక్స్ చెబుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. యూపీ అసెంబ్లీలో ఆమె మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. సీఎం యోగి న్యాయం అందించారని, తన వేదనను ఎవరూ పట్టించుకోకున్నా.. ఆయన స్పందించారని, రాష్ట్ర రాజకీయాల్లో జీరో టాలరెన్స్ తీసుకువచ్చినట్లు ఆమె తెలిపారు. విజన్ డాక్యుమెంట్ 2047పై ఆమె ప్రసంగించారు. తన భర్త రాజ్ పాల్‌ను ఎవరు మర్డర్ చేశారో ప్రతి ఒక్కరికీ తెలుసు అని, తనకు న్యాయం చేసిన సీఎంకు ధన్యవాదులు చెబుతున్నట్లు ఆమె చెప్పారు. అతిక్ అహ్మద్ లాంటి నేరస్తులను చంపి ప్రయాగ్‌రాజ్‌లోని తన లాంటి ఎంతో మంది మహిళలకు సీఎం న్యాయం చేశారని ఎమ్మెల్యే పూజా పాల్ తెలిపారు. బీఎస్పీకి చెందిన మాజీ ఎమ్మెల్యే రాజు పాల్‌ను 2005, జనవరి 25వ తేదీన హత్య చేశారు. పూజా పాల్‌ను పెళ్లి చేసుకున్న కొన్ని రోజులకే ఆ మర్డర్ జరిగింది. గ్యాంగ్‌స్టర్ అతిక్ అహ్మద్ సోదరుడు అష్రఫ్‌తో ఉన్న రాజకీయ విబేధాల వల్ల హత్య జరిగినట్లు పోలీసులు తెలిపారు. ప్రయాగ్‌రాజ్ వెస్ట్ సీటు నుంచి ఉప ఎన్నికల్లో పోటీ చేసిన అష్రఫ్‌ను రాజు ఓడించారు. దీంతో రాజును హతమార్చినట్లు తెలుస్తోంది. ఈ మర్డర్ కేసులో కీలక సాక్షిగా ఉన్న ఉమేశ్ పాల్‌ను ఫిబ్రవరి 2023లో మర్డర్ చేశారు. ఓ కేసులో అతిక్, అష్రఫ్‌ను అరెస్టు చేశారు. ప్రయాగ్‌రాజ్‌లో మెడికల్ చెకప్‌కు తీసుకెళ్తున్న సమయంలో ఆ ఇద్దరిపై అటాక్ జరిగింది. పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో అతిక్‌ను కాల్చేశారు. అష్రఫ్‌ను కూడా ఆ స్పాట్‌లోనే మర్డర్ చేశారు. అతిక్ కుమారుడు అసద్‌ను కూడా ఝాన్సీలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో చంపేశారు.

# ట్రంప్ సుంకాలకు కారణాలు అనేకం



### కేవలం రష్యాతో చమురు బేరం మాత్రే కాదు


### విశ్లేషకుల లోతైన అంచనా

న్యూఢిల్లీ,ఆగస్ట్14 : ట్రంప్ భారీ సుంకాల విధింపు వెనక అనేకానేక కారణాలు ఉన్నాయని విశ్లేషకులు వెల్లడిస్తున్నారు. కేవలం రష్యా (నుంచి చమురు కొనుగోలు చేస్తున్నారనే కారణంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ పై భారీగా సుంకాల భారాన్ని మోపారనడానికి లేదంటున్నారు. ఇదొకకారణం మాత్రమేనని, అలాంటివి ఎన్నో ఇప్పుడు ఆన ముందుకేసుకుని ఉన్నారని అంటున్నారు. ట్రంప్ సుంకాల విధింపుపై భారత మాజీ దౌత్యవేత్త వికాస్ స్వరూప్ మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్- పాక్ మధ్య జరిగిన కాల్పుల విరమణలో ఎవరి ప్రమేయం లేదని న్యూదిల్లీ పేర్కొనడంతోనే సుంకాలు విధించారని విమర్శించారు. ఈ వ్యవహారంలో ట్రంప్ పదేపదే పెద్దన్న పాత్ర పోషించినట్లు ప్రకటించుకున్నారు. అయితే భారత్ దీనిని ఖండించింది. ఇది కూడా ట్రంప్ ఆగ్రహానికి కారణంగా ఆయన చూపాలరు. భారత్‌పై ట్రంప్ సుంకాల భారం మోపడానికి ప్రధానంగా రెండు కారణాలు కన్పిస్తున్నాయని తెలిపారు. బ్రిక్స్ కూటమిలో భారత్ కూడా సభ్యదేశంగా ఉంది. ఈ కూటమి అమెరికాకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోవడంతో పాటు- డాలర్‌కు ప్రత్యామ్నాయ కరెన్సీని సృష్టించాలనే లక్ష్యంతో ఉందని ఆయన భావిస్తున్నారు. ఇది ఆయనకు నచ్చని అంశం. మరొకటి.. ఉద్రిక్తతల తర్వాత భారత్- పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది. ఇది తానే చేశానని ట్రంప్ పదే పదే ప్రచారం చేసుకున్నారు. అయితే, కాల్పుల విరమణ చర్చల్లో మూడో దేశ ప్రమేయం లేదని భారత్ వాదిస్తోంది. దీనిపై ట్రంప్ అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. పాక్ ట్రంప్ ప్రమేయాన్ని గుర్తించడంతో పాటు-.. నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలంటూ ప్రతిపాదనలు కూడా చేసింది. అమెరికాతో జరుగుతున్న వాణిజ్య చర్చల్లో భారత వైఖరిని కూడా పలువురు ప్రశంసించారు. వ్యవసాయం, పాడి పరిశ్రమలపై అమెరికా ఒత్తిళ్లకు లొంగకపోవడం సరైన చర్యేనని అంటున్నారు. ఇకపోతే రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొద్దని ట్రంప్ హెచ్చరించినా భారత్ పట్టించుకోలేదు. దీంతో భారీగా సుంకాలు విధించారు. ఇప్పటికే విధించిన 25 శాతం సుంకాలను 50 శాతానికి పెంచారు. ఆ 25 శాతం అదనపు టారిఫ్‌లు ఈనెల 27 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ గడువుకు ముందే యూఎస్‌తో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాలని న్యూదిల్లీ చర్చలు జరుపుతోంది. అయితే ఇవేవీ నిలవవని, ఇది అమెరికాకు కూడా నష్టం కలిగించేదే అని అంటున్నారు.

## 16ననే శ్రీకృష్ణాష్టమి పర్వదినం

### పండితుల నిర్ణయం

తిరుమల : శ్రీ కృష్ణజన్మాష్టమి ఎప్పుడు జరుపుకోవాలి.. ఆగష్టు 15 శుక్రవారమా - లేక ఆగష్టు 16 శనివారమా అన్నచర్చ ఇప్పుడు మళ్లీ మొదలయ్యింది. అష్టమి తిథి ఎప్పటి నుంచి ఎప్పటి వరకూ ఉంది శ్రీ కృష్ణ జన్మాష్టమి..ఎప్పుడు జరుపుకోవాలి!.. పండితులు ఏమంటున్నానే విషయంలో కూడా సందిగ్ధం ఉంది. అయితే పండుగలన్నీ తిథులను పరిగణలోకి తీసుకునే నిర్ణయిస్తారు. ఏ రోజు సూర్యోదయానికి తిథి ఉంటే ఆ రోజునే పరిగణలోకి తీసుకుంటారు...అయితే కొన్ని పండుగల విషయంలో రోజంతా తిథి ఉండడం ప్రధానంగా భావిస్తారు. ఈ సారి కృష్ణాష్టమి విషయంలో ఆగష్టు 16 శనివారమే పండుగ అని పండితులు నిర్ణయించారు. అయితే ఆరోజు సూర్యోదయం తర్వాత అష్టమి తిథి వచ్చింది. హిందూ క్యాలెండర్ ప్రకారం కృష్ణాష్టమి తిథి ఆగష్టు 15 రాత్రి 11:49 గంటలకు ప్రారంభమై, ఆగష్టు 16 రాత్రి 09:34 గంటలకు ముగుస్తుంది. దీంతో ఈ ఏడాది ఆగష్టు 16వ తేదీన కృష్ణ జన్మాష్టమిని జరుపు కోనున్నారు. సాధారణంగా జన్మతిథి జరుపుకున్నప్పుడు సూర్యోదయానికి తిథి ఉండేలా చూసుకుంటారు. నక్షత్రం ఓ రోజు అటు ఇటుగా ఉన్నప్పటికీ తిథిని మాత్రమే పరిగణలోకి తీసుకుంటారు. అందుకే ఆగష్టు 16 శుక్రవారం సూర్యోదయం సమయంలో అష్టమి తిథి ఉండడంతో ఆ రోజే కృష్ణాష్టమి అని పండితులు నిర్ణయించారు. శ్రావణమాసంలో అమావాస్య ముందువచ్చే అష్టమి రోజు అర్ధరాత్రి జన్మించిన చిన్ని కృష్ణుడు..మర్నాడు సూర్యోదయానికి గోకులంలో నందుడి ఇంట్లో యశోధ దగ్గరకు చేరుకున్నాడు. ఈ తిథి ఆధారంగానే కృష్ణాష్టమిని జరుపుకుంటారు. అయితే వైష్ణవాలయాల్లో మాత్రం అష్టమి తిథితో పాటు,రోహిణీ నక్షత్రం కూడా ఉండాలని అంటారు. అందుకే ప్రధాన వైష్ణవాలయాలతో పాటు, వైష్ణవ సంప్రదాయకులు అంతా సెప్టెంబర్‌లో గోకులాష్టమిని జరుపుకోబోతున్నారు.



ఆధ్యాత్మికం

## మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో మారనున్న మంథని ప్రభుత్వ ఆసుపత్రి రూపురేఖలు

- ఇద్దరు నూతన డాక్టర్ల నియామకం - వెయిటింగ్ హాల్ నిర్మాణం - అల్ట్రా సౌండ్, వర్మర్, ఫోటో థెరపీ ఏర్పాటు
- రెండు ప్లాంట్ల ఏర్పాటు- ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాల కోసం 20 లక్షల నిధులు కేటాయించిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



**రామగిరి,ఆగస్టు 14(ది క్రైమ్ న్యూస్):-** రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాసనసభ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాలతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష నిధులు మంజూరు చేయడం జరిగిందనీ మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ల కొరతతో రోగులు ఇబ్బందులు పడకుండా ఉండడానికి ఇద్దరు నూతన డాక్టర్ నియమించడం జరిగిందని జిల్లా మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ శ్రీధర్ తెలిపారు. రోగుల సౌకర్యార్థం ఐదు లక్షల రూపాయలతో సామాజిక ఆసుపత్రి నందు వెయిటింగ్ హాల్ నిర్మాణం చేయడం జరిగిందని మత శిశు ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీల కోసం కొత్తగా పన్నెండు లక్షలతో అల్ట్రా సౌండ్ స్కానింగ్, పుట్టిన పసిపాపల కోసం ఒకటి లక్షల పన్నెండు లతో వార్నర్, ఫోటోతెరపి సామాజిక,మత శిశు ఆసుపత్రి నందు రోగుల సౌకర్యం ఒకటి ఎన్నైబాయ్ లక్షలతో ఆర్.ఓ ప్లాంట్ల ఏర్పాటు చేసి త్వరలో మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని డాక్టర్ శ్రీధర్ తెలిపారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా మందులను అందుబాటులో ఉంచడం జరుగుతుందని, ప్రభుత్వ ఆసుపత్రి పై నమ్మకంతో వస్తున్న రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించడమే ప్రథమ లక్ష్యమని జిల్లా మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ శ్రీధర్ తెలిపారు.

## వివాహ మహోత్సవానికి మాజీ మంత్రి కొప్పుల



**ధర్మారం, ఆగస్టు, 14 (ది క్రైమ్ న్యూస్ ):** వివాహ మహోత్సవానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం ఖిలావనపర్తి గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపిటిసి పాకాల రాజయ్య కుమారుడు వినోద్ కుమార్ - సుప్రియ ల వివాహం బెల్లంపల్లి ఆర్ పి గార్డెన్ లో జరగ్గా ఇట్టి వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి, జలంధర్ రెడ్డి, పాక వెంకటేశం, మిట్ట తిరుపతి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గూడూరు లక్ష్మణ్, మూల మల్లేశం గౌడ్, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ ప్రతీకగా పంద్రాగస్టు వేడుకలు

### - బొంతల కళ్యాణ్ చంద్ర




**తిమ్మాపూర్, ఆగస్టు 14,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలో గురువారం బిజెపి నాయకులు పూలే, అంబేద్కర్ విగ్రహాల శుద్ధి కార్యక్రమంతో మహనీయులకు ఘన నివాళులర్పించి తిరంగా ర్యాలీని నిర్వహించారు.కార్యక్రమానికి కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర హజరై మాట్లాడుతూ.....ఆపరేషన్ సిందూర్ తో దేశ ఖ్యాతి విశ్వంలో మార్మోగిన సందర్భంగా దేశభక్తి పూరిత కార్యక్రమాలు చేపట్టేలా స్వాతంత్ర్య వేడుకలను మరింత ఘనంగా నిర్వహించేందుకు నిర్ణయం తీసుకొని తిరంగా కార్యక్రమాన్ని చేపట్టాలని పార్టీ సూచించిన నేపథ్యంలో ప్రజల భాగస్వామ్యం పెద్ద సంఖ్యలో ఉండేలా చూడాలన్నారు.15న కార్యకర్తలందరి ఇంటిపై, కార్యాలయాల భవనాలపై త్రివర్ణ పతాకాన్ని సాధ్యమైనంత వరకు పిల్లల చేత ఎగర వేయించి దేశ సమైక్యత, సమగ్రతకై ప్రతిజ్ఞ చేయించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎడ్ల జోగిరెడ్డి,కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కరివేద మహిపాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, మండల బాధ్యులు బుర్ర శ్రీనివాస్,బండి సాగర్, కోతి రాజు,చింతం లక్ష్మణ్, కసాడి సంపత్, కామెర వెంకటేష్, పల్లె శ్రీనివాస్ రెడ్డి, ఇనుకొండ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖానాకు శాశ్వత దారి నిర్మించండి: ఇట్లు నాగసముద్రాల సంతోష్



**ఇల్లంతకుంట, ఆగస్టు 14,(ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలకేంద్రంలోని పల్లె దవాఖానాకు వెళ్లే దారి సరిగా లేక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మట్టి దారి కావడంతో వర్షాకాలంలో బురదమయమై వృద్ధులు, గర్భిణీలు దారి గుండా దవాఖానాకు వెళ్ళేందుకు నడవడానికి ఇక్కట్లు పడుతుండగా రోజూ వందలాది మంది ప్రజలు వైద్యసేవల కోసం వస్తూ ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. సంభందిత అధికారులు తక్షణమే స్పందించి దవాఖానా దారికి మరమ్మత్తులు చేపట్టి శాశ్వత దారి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని బిజెపి మాజీ మండలాధ్యక్షుడు నాగసముద్రాల సంతోష్ కోరారు.

# బీద బిడ్డల చదువంటే మంత్రికి చులకన...

◆ కక్ష్యతోనే డిగ్రీ కళాశాలను దూరంగా కట్టించిండ్లు ◆ ఎవరూ ప్రయోజకులు కాకూడదన్నదే వాళ్ల ఆలోచన◆ కుట్రలు కుతంత్రాలు నిదర్శనం దుద్దిళ్ల కుటుంబం ◆ జేఎన్‌టీయూ ఎవరికి ఉపయోగపడుతాందో జవాబు చెప్పాలే ◆ కేసుల్లో ఇరికించే ప్రయత్నాలకు భయపడేది లేదు ◆ బీదబిడ్డలు చదవే విద్యాలయాలను బలోపేతం చేయాలి ◆ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్








**రామగిరి, ఆగస్టు 14(ది క్రైమ్ న్యూస్):-** బడుగు బలహీనవర్గాల బిడ్డలు చదవకునే డిగ్రి, జూనియర్, ప్రైమరీ, అంగన్‌వాడీ కేంద్రాలాంటి నిలయాలంటే మంత్రికి చులకనేనని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ అన్నారు. గురువారం మంథని మండలం మల్లెపల్లి శివారులోని ప్రభుత్వ డిగ్రికళాశాలను ఆయన సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆనాడు డిగ్రి కళాశాల మంజూరీ చేయాలని మంథని కి చెందిన కొండెల మారుతి ఆమరణ నిరాహర దీక్ష చేపట్టితే ప్రభుత్వం మంజూరీ చేసిందన్నారు. అయితే తన తండ్రి ప్రమేయం లేకుండానే డిగ్రి కళాశాల వచ్చిందని కక్ష్యతో మంథనికి దూరంగా మల్లెపల్లిలో నిర్మించారని ఆయన అన్నారు. బీదబిడ్డలు చదువుకుని ప్రయోజకులు అవుతారని, అలాంటిది జరుగకూడదనే ఆలోచనతోనే ఊరికి దూరంగా ఏర్పాటు చేయించిన చరిత్ర మంత్రిదేనని ఆయన ఆరోపించారు. ఎక్కడ ప్రసంగించినా మంథనికి జేఎన్‌టీయూ, పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలను తీసుకువచ్చానని మంత్రి గొప్పలు చెప్తుంటారని, జేఎన్‌టీయూ కళాశాలలో 1118మంది విద్యార్థులు ఇతర ప్రాంతాల వారు చదువుకుంటే మంథనికి చెందిన వాళ్లే కేవలం 72మంది మాత్రమే ఉన్నారన్నారు. అలాగే పాలిటెక్నిక్ కళాశాలలో వంద మందిలో కేవలం 16మంది మాత్రమే మంథని వాళ్లు చదువుకోవడం విడ్డూరమన్నారు. మంత్రి తీసుకువచ్చిన కళాశాలలు ఎవరికి ఉపయోగ పడుతున్నాయో ఆలోచన చేయాలన్నారు. గతంలో ప్రభుత్వ డిగ్రి కళాశాలలో విద్యార్థుల సంఖ్య 360ఉంటే రానురాను 120కి చేరిందని, ఈ కళాశాలలో చదువు కునేందుకు విద్యార్థులు రాకుండా చేస్తున్నారని అన్నారు. మంత్రిగా అయిన తర్వాత ఒక్కసారి కూడా కళాశాలను సందర్శించి సమస్యలు, సౌకర్యాలు కల్పించాలనే ఆలోచన చేయకపోవడం దురదృష్టకరమన్నారు. పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలలు తీసుకువచ్చినా పర్మినెంట్ బిల్డింగ్ , హాస్టల్ వసతి లేదని, అంతేకాకుండా ఈ కళాశాలకు అనుబంధంగా ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ఫ్యాక్టరీలు, ఇండస్ట్రీలో తీసుకురావాలని ఎందుకు ఆలోచన చేయడం లేదన్నారు. కేవలం నోట్ల సంచులు తీసుకువచ్చి ఓట్లు వేయించుకుని అధికారం చేజిక్కించుకోవడం తప్ప ఇక్కడి బీదబిడ్డల గురించి ఆలోచన చేసిన పాపన పోవడం లేదన్నారు. ఎవరైనా ఎదురుతిరిగితే గంజాయి పెట్టించి ఇరింకించడమో, ఏదైనా కేసులు పెట్టడం తప్ప ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలలను బలోపేతం చేసే ఆలోచన లేదన్నారు. కుట్రలు, కుతంత్రాలకు నిలువెత్తు నిదర్శనం దుద్దిళ్ల కుటుంబమని, గంజాయి కుట్రలో రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన చరిత్ర మంత్రిదేనన్నారు. చదువులను ప్రోత్సహిస్తామని గొప్పలు చెప్పే మంత్రి చదువుకునే బిడ్డలకు ఎక్కడ ప్రోత్సహం అందిస్తున్నాడోచెప్పాలన్నారు. ఎదురుతిరిగి ప్రశ్నిస్తే కేసులు పెట్టించడం తప్ప చేసిందేమి లేదని, కేసుల్లో ఇరికించే ప్రయత్నాలు చేసినా తాను భయపడనని, తన కంఠంలో శ్వాస ఉన్నంత వరకు ప్రజల కోసం పోరాటం చేస్తానని, దుద్దిళ్ల కుటుంబం నీతి నిజాయితిని ప్రజలు ముందు ఉంచుతానని అన్నారు. సమాజాన్ని వాడుకుని మోసం చేయడం కాదని, చిత్తశుద్ధి ఉంటే డిగ్రి కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మంజూరీ చేసిన బిల్డింగ్‌ను పూర్తి చేయించాలని డిమాండ్ చేశారు. అలాగే పేద విద్యార్థుల కోసం బస్సు సౌకర్యం కల్పిస్తే డిగ్రి కళాశాలకు విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని, అలాంటి ఆలోచన చేయాలని ఆయన హితవుపలికారు.

## గోదావరి నీటి ప్రవాహాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్

◆ భారీ వర్షాలు దృష్ట ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరిన ఎస్పీ





**ధర్మపురి, ఆగస్టు 14, (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లాలోని ధర్మపురిలో గోదావరి నది ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో గురువారం జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపీఎస్ ధర్మపురి గోదావరి ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా నది వద్ద ప్రస్తుత నీటి మట్టం, ప్రవాహం వేగం, సేఫ్టీ బారికేడ్లు, రక్షణ చర్యలను పరిశీలించారు. భారీ వర్షాల వల్ల ఎస్సారెస్పీ, కడెం ప్రాజెక్టుల నుండి నీటి ప్రవాహం కొనసాగుతున్న దృష్ట గోదావరి యొక్క నీటి ప్రవాహం ఉదృతంగా ఉంటుందని కావున గోదావరి నది యొక్క ప్రవాహాన్ని చూడడానికి, నదిలో దిగడం గాని నది వద్ద సెల్ఫీలు, ఫోటోలు తీసుకోవడం చేస్తే ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. భక్తులు, ప్రజలు నది వద్దకు వెళ్ళకూడదని ప్రజలకు ఎస్పీ సూచించారు. ప్రజలు నీటి ఉధృతిని అంచనా వేయకుండా స్నానాలు చేయడానికి నది లోపలికి వెళ్లే ప్రయత్నం చేయవద్దన్నారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు. పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, ఆలయ అధికారులు సిబ్బంది ఎల్లప్పుడూ అలర్ట్ గా ఉండాలని, వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా చైతన్య పర్చాలని సూచించారు. ఈ పర్యవేక్షణ లో ఎస్పీ వెంట ధర్మపురి సి.ఐ రామ్ నరసింహారెడ్డి, ఎస్.ఐ ఉదయ్ కుమార్, ఆలయ చైర్మన్ రవీందర్, ఈవో శ్రీనివాస్, ఎం.ఆర్.ఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు మరియు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# గనులపై మల్టీ డిపార్ట్మెంట్ బృందం పర్యటన





**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** సింగరేణి రామగుండం రెండవ ఏరియా ఓసీపీ.3 ప్రాజెక్టు కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్, ఏరియా వర్క్ షాప్ లలో గురువారం మల్టీ డిపార్ట్మెంట్ సమావేశం జరిగింది. ఉదయం ప్లాంట్, వర్క్ షాప్ లలో సందర్శించిన మల్టీ డిపార్ట్మెంట్ బృందం సభ్యులు ముందుగా పని స్థలాలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాల్లో పాల్గొని స్తానిక ఉద్యోగాలతో రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. తదనంతరం బృందం సభ్యులు ఏరియా ఎస్ఒ టూ జీఎం ఎస్.సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఆదేశాల మేరకు ఈ నెల 12 నుండి 16 వరకు అన్ని భూగర్భ, భూ ఉపరితల గనులపై సమావేశాలు నిర్వహించేందుకు మల్టీ డిపార్ట్మెంట్ బృందాల ఏర్పాటు జరిగిందని తెలిపారు. ఇక బృందాలు గనుల్లో పర్యటిస్తూ, సింగరేణి సంస్థ ప్రస్తుత స్థితి గతులను 2025బి2026 సంవత్సరానికి భూగర్భ, భూ ఉపరితల గనులకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతల లక్ష్యాలు, పూర్తి పని గంటల సద్వినియోగం, పూర్తిస్థాయిలో యంత్రాలు, పరికరాల వినియోగం, జరుగుతున్న ఖర్చు లు, బొగ్గు రవాణా, అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, సంస్థ భవిష్యత్తు ప్రణాళికలు, సవాళ్లు, తదితర అంశాలను ఉద్యోగులకు వివరించి, వారినుండి అభిప్రాయాలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. అలాగే కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ లనుండి బొగ్గు నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ, వినియోదారులకు నాణ్యమైన బొగ్గు రవాణా చేయాలని, ఇక ఏరియా వర్క్ షాప్ లో యంత్రాల వీడి బాగాలు, వాటి మరమత్తులు త్వరితగతిన పూర్తి చేసి, ఉత్పత్తికి విఘాతం కలుగకుండా వ్యవహరించాలని ఆయన ఉద్యోగులకు సూచించారు. వేరువేరుగా జరిగిన సమావేశాల్లో మల్టీ డిపార్ట్మెంట్ బృందం సభ్యులు ఏరియా ఇంజినీర్ సుజన్ మెహ్రా, డిజిఎం (పర్సనల్) %ఒ% అధికార ప్రతినిధి పి.అరవింద్ రావ్, డిజిఎం (ఐఈ) మురళీకృష్ణ, డీజీఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, డీజీఎం వర్క్ షాప్ రాంరెడ్డి, కోల్ ప్లాంట్ ఇంచార్జ్ ఎ.వి.శ్రీనివాస్, కార్మిక సంఘం నాయకులు సాంబశివరావ్, శగ్గం శంకర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు ఉంటాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో..

◆ మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ... మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం.. ◆ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టరు మను చౌదరి

**శామీర్ పేట కలెక్టరేట్, ఆగస్టు-14 (ది క్రైమ్ న్యూస్) :** వచ్చే 24 గంటలు మరింత అప్రమత్తంగా ఉండాలి వరద సహాయక చర్యలకు జిల్లాకు రూ. కోటి మంజూరు ఉమ్మడి పది జిల్లాలకు ప్రత్యేక సీనియర్ అధికారులు సెలవుల్లో ఉన్న అధికారుల, సిబ్బంది వెనక్కు భారీ వర్షాలు, సహాయక చర్యలపై కలెక్టర్లు, ఎస్పీలతో రెవెన్యూ, విపత్తుల నిర్వహణాశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీడియో కాన్ఫరెన్స్ రాష్ట్ర వ్యాప్తంగా మరో రెండు మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉంటాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, పోలీస్ కమీషనర్లు మరింత అప్రమత్తంగా ఉండి ఏవిధమైన ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ. గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై తెలంగాణ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణ రావుతో కలసి గురువారం నాడు సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గడచిన 24 గంటల్లో 10 సెంటీమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదైన భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, ఆసిఫాబాద్, పెద్దపల్లి, కరీంనగర్ తదితర జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులపై కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. రాబోయే 24 గంటల్లో రెడ్ అలెర్ట్‌గా ఉన్నమెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలలో తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్లను అప్రమత్తం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవలసిన సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయిలు విడుదల చేశామని అవసరమైతే మరిన్ని నిధులు విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ లో మున్సిపల్, మెట్రో వాటర్ బోర్డు, ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. రైల్వే లైన్లు, లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు






తీసుకోవాలని, అలాగే త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న చిన్న వర్షాలు 200 మిల్లీమీటర్లకే బ్యాక్ వాటర్ వల్ల అక్కడున్న ప్రజలను తరలించవలసి వస్తుందని దీనికి శాశ్వత పరిష్కారం కోసం అక్కడున్నవారిని తరలించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యంగా హైదరాబాద్ నగరంతో పాటు జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టరు మను చౌదరి, జిల్లా డిసిపి పద్మజా, అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ పాల్గొన్నారు. జిల్లా కలెక్టరు మాట్లాడుతూ నిన్నటి నుండి జిల్లా తక్కువ వర్షపాతం నమోదయ్యిందని, జిల్లాలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం తో పాటుఈరోజు జిల్లాలో పాఠశాలలకు సెలవు ప్రకటించడం జరిగిందన్నారు. ఆర్ అండ్ బి, ఇరిగేషన్, మెడికల్, పోలీస్, మత్స్య, తదితర శాఖ అధికారులను అప్రమత్తం చేయడం జరిగిందన్నారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించాలి

◆ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పెద్దపల్లి జిల్లాలో వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో చేస్తున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఏర్పాట్లను అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆగస్టు 15 న స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ వేడుకలకు తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ మహమ్మద్ ఒబేదుల్లా కోత్వాల్ సాహెబ్ ముఖ్య అతిథిగా హాజరు అవుతారని, ఉదయం 9.25 గంటలకు ముఖ్య అతిథి కలెక్టరేట్ కు చేరుకుంటారని, ఉదయం 9.30 గంటలకు జాతీయ పతాకావిష్కరణ, జాతీయ గీతాలపన కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. ఉదయం 9.33 నుంచి 9.45 వరకు గౌరవ వందల స్వీకారం, పరేడ్ ఉంటుందని, అనంతరం ముఖ్య అతిథి తన సందేశం అందిస్తారని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఉద్యోగస్తులకు ప్రశంసా పత్రాల పంపిణీ కార్యక్రమం ఉంటుందని అన్నారు.స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందిగా పూర్తి చేయాలని, సౌండ్ సిస్టం, విద్యుత్ సరఫరా, డయాస్, టెంట్ ,



బ్యారికేడ్లు వంటి ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యలపై ప్రణవ్‌కు వినతి

## - పరిష్కరించాలని కోరిన కాంగ్రెస్ కార్యకర్త మద్దుల ప్రశాంత్



**వీణవంక 14 (ది క్రైమ్ న్యూస్):** వీణవంక మండల పరిధిలోని లస్మక్కపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఆ గ్రామ కాంగ్రెస్ కార్యకర్త మద్దుల ప్రశాంత్ పటేల్ ఆధ్వర్యంలో కార్యకర్తలు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ ను కలిశారు. గురువారం ఆయనకు వినతి పత్రం సమర్పించారు. సమస్యలను పరిష్కరించాలని కోరారు. గ్రామంలో పలు చోట్ల సీసీ రోడ్ల నిర్మాణాలతో పాటు సెంట్రల్ లైటింగ్, బోరు వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని విన్నవించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే ప్రజా సమస్యలకు పరిష్కారం దొరకుతుందని, త్వరలో గ్రామ అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని యువనాయకుడు మద్దుల ప్రశాంత్ పటేల్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రణవ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎగరనుందని, గ్రామాలు అభివృద్ధి దిశగా ముందుకెళ్తాయని ప్రశాంత్ పేర్కొన్నారు.

# మితిమీరిన వేగాలపై లెజర్‌తో నజర్ పెట్టనున్న తిమ్మాపూర్ పోలీసులు



**తిమ్మాపూర్, ఆగస్టు 14,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలకేంద్రం మీదుగా ఉన్న కరీంనగర్ - హైదరాబాద్ జాతీయ రహదారిపై నిత్యం అతివేగం వల్ల జరిగే ప్రమాదాలను అరికట్టేందుకు స్థానిక పోలీసులు చర్యలు చేపట్టారు.నిభందనలకు విరుద్ధంగా మితిమీరిన వేగంతో దూసుకెళ్లే వాహనదారులపై కొరడా ఝులిపించేందుకు గురువారం రహదారి డివైడర్లపై లెజర్ గన్ కెమెరాలను సి.ఐ సదన్ కుమార్ ఏర్పాటు చేయించారు.కరీంనగర్ హైదరాబాద్ జాతీయ రహదారిపై అతివేగం కారణంగానే అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, పరిమితికి మించిన వేగంతో వెళ్లే వారిని గుర్తించి జరిమానాలు విధిస్తూ ప్రమాదాలను నివారించేందుకు వీలుగా లెజర్ గన్ లను ఏర్పాటు చేశామని సిఐ.సదన్ కుమార్ తెలిపారు.

# ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ



**శంకరపట్నం, ఆగస్టు 14,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలకేంద్రంలోని ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డిఎంహెచ్ఓ హుజురాబాద్ డివిజన్ వైద్యులు చందు,హెచ్ఈఓ ప్రతాప్ గురువారం సందర్శించారు. ఫార్మసీలో డెంగ్యూ, టైఫాయిడ్ వ్యాదులకు మందుల నిల్వలు , టెంపరేచర్ మెంటనెన్స్,ఓపి రిజిస్టర్ ను పరిశీలించి వర్షాకాలంలో ప్రభలే వ్యాధులతో ఆరోగ్య కేంద్రానికి ప్రజలు అధికంగా వస్తుండడంతో డెంగ్యూ పరీక్షలపై సూచనలు చేశారు.ఈ సందర్భంగా బుదవారం ఆరోగ్య కేంద్రంలో సాధారణంగా ప్రసవించిన సౌమ్య యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో మండల వైద్యాధికారి వైద్యులు శ్రావణ్ కుమార్, హోమియో వైద్యురాలు సంధ్య,మనో చిత్ర, కమ్యూనిటీ హెల్త్ అధికారి భాస్కర్, హెల్త్ సూపర్వైజర్ అనీల్ కుమార్ పాల్గొన్నారు.

# సకాలంలో పన్ను చెల్లించండి.. సంతోషంగా ఉండండి..


## - తుంకుంట మున్సిపల్ కమిషనర్ ఎం.ఎన్.ఆర్. జ్యోతి



**శామీర్ పేట, ఆగస్టు 14 (ది క్రైమ్ న్యూస్) :** ప్రజలందరూ సకాలంలో ఇంటి పన్నులు చెల్లించాలి, పెనాల్టీ పడకుండా చూసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఎం.ఎన్.ఆర్. జ్యోతి తెలియజేశారు. గురువారం తూంకుంట మున్సిపల్ పరిధి దేవరయంజాల్ లోని సాదా నాగేందర్ రెడ్డి రూ:3,39,812/- రూపాయల వాణిజ్య సముదాయాల సంబంధించిన పన్ను ముందస్తుగా చెల్లించారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు పన్ను, వాణిజ్య పన్నులు సకాలంలో చెల్లించి మున్సిపల్ అధికారులకు సహకరిస్తారని, ప్రజలు కూడా సరియైన సమయంలో చెల్లించక ఇబ్బందులు ఎదుర్కొంటూ పెనాల్టీ కట్టుకోవాల్సిన పరిస్థితి తెచ్చుకోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.ఎన్.అర్.జ్యోతి, మేనేజర్ శ్రవణ్ కుమార్, మహేష్, బిల్ కలెక్టర్ ఏ.రామ్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆర్.జీ-త్రీ ఎ.పి.ఎ ఉద్యోగులను ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక

- ఆర్.జీ-త్రీ ఎ.పి.ఎ.ఏరియాల ఉత్తమ ఉద్యోగులు వీరే
- రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ల చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగుల పురస్కారాలు ప్రధానం




**రామగిరి, ఆగస్టు 14(ది క్రైమ్ న్యూస్):-** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా రామగుండం-త్రీ, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల నుండి పలువురు ఉద్యోగులను ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేయడం జరిగిందని పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియం నందు నిర్వహించు సింగరేణి ప్రధాన వేడుకల్లో భాగంగా చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్,(ఐఆర్ఏస్) చేతుల మీదుగా ప్రధానం చేయనున్న ఉత్తమ ఉద్యోగుల పురస్కారాలకు రామగుండం-త్రీ ఏరియా నుండి ఓ.సి.పి-టు గనిలో ఇ.పి ఆపరేటర్ గా పనిచేస్తున్న కుంసోత్ కృష్ణ, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా నుండి ఎ.ఎల్.పి.గనిలో మల్టీ జాబ్ వర్కర్‌గా పని చేస్తున్న నల్లవెల్లి మల్లేష్ ఎంపికయ్యారు. అదేవిధంగా సెంటినరీ కాలనీలోని జి.యం. కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించు ఏరియా స్థాయి వేడుకల్లో రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ల చేతుల మీదుగా ప్రధానం చేయనున్న ఉత్తమ ఉద్యోగుల పురస్కారాలకు ఓసిపి-వన్లో ఇ.పి ఆపరేటర్ గా పనిచేస్తున్న అందే భద్రయ్య, ఫిట్టర్ గా పనిచేస్తున్న సరిపెల్లి తిరుపతి, ఓసిపి-టు లో ఇ.పి.ఆపరేటర్ గా పనిచేస్తున్న బబ్బల శ్రీనివాస్, ఫోర్ మెన్ గా పనిచేస్తున్న కొడం రమేష్, ఏ.ఎల్.పి. గనిలో ఎస్.డి.ఎల్ / ఎల్.హెచ్.డి ఆపరేటర్ గా పనిచేస్తున్న కటుకు మహేంద్ర ప్రసాద్, ఎలక్ట్రిషన్ గా పనిచేస్తున్న వీర్ల సంపత్ కుమార్, సి.హెచ్.పి.లో ఫిట్టర్ గా పనిచేస్తున్న వై.రాధాక్రిష్ణ లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారికిజి.యం.లతో పాటుపలువురు అధికారులు, ఉద్యోగులు అభినందనలు తెలియజేశారు.

# కట్టించిన ఇల్లుని అమ్ముకొని కన్నతల్లి పై అబద్ధాలు ఆడుతున్న కొడుకు

## - తల్లి శెనిగల సుజాత



**రామగిరి, ఆగస్టు 14(ది క్రైమ్ న్యూస్):-** కట్టించిన ఇల్లు నమ్ముకుని తనపై అబద్ధపు ఆరోపణలు చేస్తున్నాడని తల్లి శెనిగల సుజాత ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం మంథని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తాను కష్టపడి కట్టించిన ఇల్లులు అమ్ముకున్న నా కొడుకు నా భర్తకు మాయమాటలు చెప్పి అబద్ధపు ఆరోపణలు చేపిస్తున్నాడని ఆమె ఆగ్రహం వ్యక్తం చేసింది. నా కొడుకు నా మెడలో ఉన్న బంగారు కుస్తులెత్తాడు తీసుకుని నన్ను చంపుతానని అనేకసార్లు బెదిరించాడని ఆమె ఆరోపించింది. తండ్రి మీద ప్రేమతో ఆయనను తన దగ్గర ఉంచుకోవడంలేదని ఆయనకు 6000 పెన్షన్ రావడంతో తండ్రిని దగ్గరకు తీసి నిజాయితీ లేని అసత్యపు ఆరోపణలు చేపిస్తూ మా భార్యాభర్తలను విడదీసిన పాపం కొడుకుకు తగులుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తల్లిదండ్రులను చూడకుండా నన్ను నా భర్తను అనేక ఇబ్బందులకు గురిచేస్తూ తమను గేంటివేయడంతో అతనిపై కేసు పెట్టామని ఆమె గుర్తు చేశారు. కొందరి మాటలను ఆసరాగా తీసుకుని నన్ను నా కూతురును ఇబ్బందులకు గురి చేసే ఆలోచనలు చేస్తున్నాడని అలాంటివి మానుకోకుంటే తగిన బుద్ధి చెప్పే విధంగా మరోసారి కేసు పెట్టే పరిస్థితి వస్తుందని ఆమె అన్నారు నా భర్తకు మందు తాగించుకుంటూ నాపై నా కూతురిపై అబాండాలు ఆయనతో మాట్లాడిస్తూ మానసికంగా మమ్మల్ని ఇబ్బందులు గురిచేస్తున్నాడని ఆమె ఆరోపించింది నా కొడుకు చేసే ఆరోపణలకు తాను ఎక్కడికైనా రావడానికి చర్చించడానికి సిద్ధంగా ఉన్నానని ఆమె పేర్కొన్నారు.

# అయ్యప్ప స్వాములకు బిక్ష...





**జమ్మికుంట ఆగస్టు 14 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట పట్టణంలో దేశిని కోటి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి దేవస్థానంలో అయ్యప్ప స్వామి మాల వేసుకున్న స్వాములకు భిక్ష పెట్టడం జరిగింది సందర్భం రేపు 15వ తారీకు రోజున మన ప్రియతమ నాయకుడు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు జన్మదిన సందర్భంగా ఈరోజు అయ్యప్ప స్వాములకు బిక్ష పెట్టడం జరిగింది. దేశిని కోటి మాట్లాడుతూ వోడితల ప్రణవ్ బాబు నిరంతరం హుజురాబాద్ నియోజకవర్గం లో ప్రజా సమస్యలు పట్టించుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను నిరుపేద కుటుంబాలకు చేరేలా చేస్తూ నిరంతరం ప్రజల కోసం అందుబాటులో ఉంటూ పనిచేస్తున్నాడు ఇంచార్జ్ మినిస్టర్ కోటాలో నిధులు కూడా తీసుకొచ్చి హుజరాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేస్తున్నారు రానున్న రోజులలో ఆయన ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో చల్లగా ఉండాలని రానున్న రోజుల్లో తను ఉన్నతమైన పదవులు రావాలని ఆ భగవంతుని అయ్యప్ప స్వామిని వేడుకున్నాం ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎస్సీ సెల్ రాష్ట్ర కోకన్వీనర్ దొంత రమేష్ .పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సదానందం మాజీ కౌన్సిలర్ బొంగోని వీరన్న పొన్నగంటి సారంగం. దేవస్థాన డైరెక్టర్ మర్రి రామిరెడ్డి కు దాడి తిరుపతి. యూత్ కాంగ్రెస్ నాయకుడు పర్లపెల్లి నాగరాజ్ .పంజాల అజయ్. దేవునూరి వినయ్. ఆరెల్లి సంపత్ .మైస మహేందర్ వినయ్ శివ కృష్ణ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు





**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** గోదావరిఖని మార్కండేయ కాలనీలోని నారాయణ పాఠశాలలో గురువారం రోజున ఏజీఎం చైతన్య రావు ఆదేశాలతో పాఠశాల ప్రిన్సిపల్ ఏ. రజిని ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు గోపిక, శ్రీకృష్ణ వేషధారణలతో ఆకట్టుకున్నారు. అనంతరం విద్యార్థులు పాలఉట్టిని కొట్టి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉట్టి కొట్టే కార్యక్రమం, చిన్నారుల నృత్యాలు చూపర్లను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీ కృష్ణుడు, గొల్లబామల వేషధారణలో చక్కగా ముస్తాబై నృత్యాలు చేశారు. అనంతరం పోటి పడుతూ ఉట్టి కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలను ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపల్ ఏ. రజిని మాట్లాడుతూ పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు పండుగలు, భారతీయ సంస్కృతి సంప్రదాయాలు తెలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఏ. రజినీతో పాటుగా అకాడమిక్ డీన్ ఆంజనేయులు, ఏవో శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్‌లు స్వర్ణలత, రమాదేవి, వీటి నాగరాజు, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ ఇమ్రాన్ పాల్గొన్నారు.

## హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి ప్రమాదాలను నివారించాలి...

### - ప్రజాసంఘాల డిమాండ్





**రామగిరి, ఆగస్టు 14(ది క్రైమ్ న్యూస్):-** మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపూరి క్రాస్ వద్ద వొల్లాల సత్యనారాయణ కు చెందిన లారీ ఢీకొనడంతో రోడ్డు ప్రమాదంలో పెద్దపల్లి జిల్లా కనగర్తి గ్రామానికి చెందిన వెంకటేష్ అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. సంఘటన స్థలాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగయ్య సందర్శించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గంగాపురి మూల మలుపు వద్ద వరుసగా అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రజలు చనిపోతున్నారని ఈ మూల మలుపు ప్రమాదాలకు నిలయంగా మారి అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు గతంలో జరిగిన ప్రమాదాల పట్ల ఆనాడు ప్రజాసంఘాలు ఆర్ అండ్ బి అధికారులకు మున్సిపల్ అధికారులకు అనేకమార్లు తెలియజేసినప్పటికీని పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఇంకా ఎంతమంది ప్రాణాలు కోల్పోతే కళ్ళు తెరుస్తారని ప్రశ్నించారు. ఈ మూల మలుపు వద్ద స్పీడ్ బ్రేకర్లు, సిసి కెమెరాలు ,ట్రాఫిక్ సిగ్నల్స్ , సెంట్రల్ లైటింగ్ మరియు ఫౌంటెన్ ఏర్పాటుచేసి హెచ్చరిక బోర్డులు పెట్టి ప్రమాదాలు జరగకుండా నివారించాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన యువకుని కుటుంబానికి 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చి వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి తీవ్రంగా గాయాలైన తిప్పని అభిలాష్ కు వైద్యం అందించి ఈ ప్రమాదానికి కారణమైన లారీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థులకు షూస్ బెల్టులు పంపిణీ చేసిన వివేకానంద యువజన సంఘం నాయకులు

### - అభినందించిన ఎం.ఈ.ఓ సీతాలక్ష్మీ

**ధర్మపురి,ఆగష్టు 14, (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురి మండలంలోని ఎం.పి.పి.ఎస్. పాఠశాల విద్యార్థులకు షూస్ బెల్టులను ప్రిన్సిపాల్ ఆసం శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక వివేకానంద యువజన సంఘం నాయకులు గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి హాజరై మాట్లాడుతూ యువజన సంఘ సభ్యుల సామాజిక సేవను అభినందించారు. మరియు విద్యార్థుల సంఖ్య పెరగడానికి కృషి చేయాలని యువజన సంఘం నాయకులను ఎం.ఈ. ఓ కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సీత లక్ష్మీ, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు బాచంపల్లి సజీవ్, ముత్యాల దినేశ్, ప్రధానోపాధ్యాయులు, ఆసం శ్రీనివాస్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, రమాదేవి, మహేశ్, సాయి దివ్య, సౌమ్య వివేకానంద యువజన సంఘం అధ్యక్షులు మరియు సభ్యులు, మరియు విద్యార్థిని విద్యార్థులకు పాల్గొన్నారు.



# నిర్దేశిత లక్ష్యం ప్రకారం మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజ్ రుణాలు 100% మంజూరు

- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు లక్ష రూపాయల రుణం మంజూరు చేయాలి
- గ్రామీణాభివృద్ధి శాఖ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** నిర్దేశిత లక్ష్యం ప్రకారం మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజ్ రుణాలు 100% మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గ్రామీణాభివృద్ధి శాఖ పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సెర్ఫ్ కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాలకు స్త్రీ నిధి, బ్యాంకు లింకేజీ రుణ లక్ష్యాలను 100% పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. స్వశక్తి మహిళా సంఘాలు తీసుకున్న రుణాలు ఎన్.పి.ఏ కాకుండా 100 శాతం రుణ చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపిక చేసిన లబ్ధిదారుల్లో మహిళా సంఘాల సభ్యులు ఉంటే ఇంటి నిర్మాణానికి లక్ష రూపాయల రుణం అందించాలని, ఈ ప్రక్రియ ఆగస్టు నెలాఖరు నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ఆగస్టు 26న విదేశాలలో ఉపాధి అవకాశాల పై కలెక్టరేట్ లో టామ్ కామ్ ద్వారా అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని, దీనిని జిల్లాలోనే నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకునేలా మహిళా సంఘాల ద్వారా గ్రామాలలో విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు.న్యాక్ ద్వారా సినిమా రంగంలో సినిమా ఫోటోగ్రాఫీ, డబ్బింగ్ వాయిస్ ఓవర్, సౌండ్ రికార్డింగ్ , నిర్మాణ రంగంలో ఫిట్టర్, ప్లంబర్, ఎలక్ట్రిషియన్



వంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయని, వీటికి ఆసక్తిగల యువతను గుర్తించి వారికి శిక్షణ అందించడం ద్వారా ఉపాధి అవకాశాలను సృష్టించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, అదనపు డిఆర్డిఓ రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం

- మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో ఏఐ రంగంలో రోల్ మోడల్ గా తెలంగాణ
- ఇండియాస్ 100 మోస్ట్ ఇన్ఫ్లూయెన్షియల్ పీపుల్ ఇన్ ఏఐ 2025' జాబితాలో చోటు రావడం
- తాజా మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క- కొమురయ్య గౌడ్ హర్షం

**రామగిరి, ఆగస్టు 14(ది క్రైమ్ న్యూస్):-** ఇండియాస్ 100 మోస్ట్ ఇన్ఫ్లూయెన్షియల్ పీపుల్ ఇన్ ఏఐ 2025' జాబితాలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం దక్కిందనీ రామగిరి తాజా మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క- కొమురయ్య గౌడ్ హర్షం చేశారు.వారు మాట్లాడుతూ **రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం** దక్కిందనీ అనలిటిక్స్ ఇండియా మ్యాగజైన్ తాజాగా ప్రకటించిన 'ఇండియాస్ 100 మోస్ట్ ఇన్ఫ్లూయెన్షియల్ పీపుల్ ఇన్ ఏఐ 2025' జాబితాలో ఆయనకు చోటు లభించింది. తమ సమర్థవంతమైన నాయకత్వం, నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహమిస్తూ భారత్ ను ఏఐ రంగంలో అగ్రగామిగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్న వ్యక్తులకు ఇందులో చోటు కల్పించారు. విధాన రూపకర్తల విభాగంలో మంత్రి శ్రీధర్ బాబుతో పాటు కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, పీయూష్ గోయల్, కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్, ఇండియా ఏఐ మిషన్ సలహాదారు ఆకృత్ వైష్, ఇండియా ఏఐ మిషన్ సీఈవో, ఎన్ఐసీ డైరెక్టర్ జనరల్ అభిషేక్ సింగ్, ఎన్ పీసీఐ సీఈవో దిలీప్ అస్బే, నీతి ఆయోగ్ మాజీ సీఈవో అమితాబ్ కాంత్, నాస్కామ్ మాజీ అధ్యక్షులు దేబజాని ఘోష్ తదితర ప్రముఖులను ఎంపిక చేసినట్లు నిర్వాహకులు ప్రకటించారు. **ఏఐ రంగంలో రోల్ మోడల్ గా తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు** నాయకత్వంలో ఏఐ రంగంలో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ మారిందని, అందుకే ఆయనను ఈ జాబితాలో చేర్చినట్లు అనలిటిక్స్ ఇండియా మ్యాగజైన్ నిర్వాహకులు ప్రకటించారు. 'బాధ్యతాయుతమైన ఏఐ అమలు కోసం సమగ్ర ఏఐ ఆధారిత తెలంగాణ స్ట్రాటజీ అండ్ రోడ్ మ్యాప్ ను రూపొందించడంలో కీలకంగా వ్యవహరించారు. గుడ్ గవర్నెన్స్, నూతన ఆవిష్కరణలు, సురక్షితమైన డేటా షేరింగ్‌ను ప్రోత్సహించేలా దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత తెలంగాణ డేటా ఎక్స్చేంజ్ ను ప్రారంభించేందుకు చొరవ చూపారు' అని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబును కొనియాడారు. **'గ్లోబల్ ఏఐ సమ్మిట్ నిర్వహణలోనూ మంత్రి శ్రీధర్ బాబు కీలకంగా వ్యవహరించారు.** తెలంగాణలో ఏఐ ఎకో సిస్టమ్ ను మరింత బలోపేతం చేసేలా 2025%-%26లో 100 గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లను ప్రారంభించాలనే లక్ష్యంతో ముందుకెళు _న్నారు. ఆర్ అండ్ డీ, నూతన ఆవిష్కరణలు, అత్యంత నైపుణ్యమున్న మానవ వనరులను తయారు చేయాలనే సంకల్పంతో ఏర్పాటు కానున్న ఏఐ యూనివర్సిటీ విషయంలోనూ కీలకంగా వ్యవహరిస్తున్నారు' అని ప్రశంసించారు. ఏఐ రంగంలో తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తమయ్యేలా మంత్రి శ్రీధర్ బాబుకు దక్కిన ఈ గుర్తింపు దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు.

**సీఎం రేవంత్ రెడ్డి ప్రోత్సహంతోనే ఈ గుర్తింపు బీ మంత్రి శ్రీధర్ బాబు** ఇది నా ఒక్కడికి లభించిన గుర్తింపు కాదు. యావత్తు తెలంగాణ ప్రజలకు దక్కిన గౌరవం. సమ్మిళిత వృద్ధి, మెరుగైన జీవితాలను అందించేందుకు ఏఐని వినియోగించాలన్న మా ప్రభుత్వ సుదూర దృష్టికి ఈ గుర్తింపు



నిదర్శనం. సీఎం రేవంత్ రెడ్డి ప్రోత్సాహంతోనే నాకు ఈ జాబితాలో చోటు దక్కింది. ఆయన నాయకత్వంలో తెలంగాణను ఏఐ కేపిటల్ ఆఫ్ ది గ్లోబ్ గా తీర్చిదిద్దేలా పకడ్బందీ కార్యాచరణతో ముందుకెళ్తున్నాం. నూతన ఆవిష్కరణలకు సమానత్వాన్ని జోడించి, సాంకేతిక పురోగతి ఫలితాలు రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి అందేలా కృషి చేస్తున్నాం.సీఎం రేవంత్ రెడ్డి అభినందిచడం పట్ల తాజామాజీ ఎంపిపి ఆరెల్లి దేవక్క- కొమురయ్య గుడ్ తమ హర్షాన్ని వ్యక్తం చేసారు.దేశ స్థాయిలోనే కాక అంతర్జాతీయ స్థాయిలో మంథని పేరు ను మరోసారి శ్రీధర్ బాబు విశ్వవ్యాప్తం చేస్తున్నారని ఈ సందర్భం గా తెలియజేస్తూ తాజామాజీ ఎంపిపి ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ తమ సంతోషాన్ని వ్యక్తం చేసారు.రానున్న కాలంలో శ్రీధర్ బాబు తన మార్కు రాజకీయంతో నూతన చరిత్ర లిఖించబోతున్నట్లు వారు పేర్కొన్నారు.

# ఉత్పత్తి వ్యయాన్ని తగ్గిస్తూనే, లక్ష్యాన్ని అధిగమించాలి

### - సింగరేణి ఏరియా జీఎం ఎన్. సుధాకర్ రావు




**యైటింక్లయిన్ కాలని. (ది క్రైమ్ న్యూస్):** ఉత్పత్తి వ్యయాన్ని తగ్గిస్తూనే నిర్దేశిత లక్ష్యాలను అధిగమించాలని సింగరేణి రామగుండం మూడవ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ రావు అన్నారు. గురువారం ఉదయం ఏరియా లోని ఓసీపీ.1 ప్రాజెక్టు లో పర్యటించిన మల్టీ డిపార్ట్మెంట్ బృందం సభ్యులు పని స్థలాలను, కొనసాగుతున్న ఉత్పత్తి ప్రమాణాలను పరిశీలించారు. అనంతరం ప్రాజెక్టు ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా మల్టీ డిపార్ట్మెంట్ సమావేశాలు జరుగుతున్నాయన్నారు. 2025బి2026 ఆర్థిక సంవత్సరానికి సంస్థ నిర్దేశించిన 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించేందుకు, నిర్ణీత పని గంటల కాలంలో యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగిస్తూ, విధిగా భద్రత చర్యలను పాటిస్తూ, నాణ్యతతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకతలను సాధించడానికి కృషి చేయాలన్నారు. అదే క్రమంలో ఎవరిస్థాయిలో వారు సాధ్యమైనంతవరకు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవాలని సూచించారు. అలాగే నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటిస్తూ, అంకిత భావంతో పని చేయాలన్నారు. భద్రత పట్ల అశ్రద్ధ చేయకుండా ఉద్యోగులకు భద్రత చర్యలపై పూర్తి అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూపర్వైజర్లకు ఆయన సూచించారు. ప్రతీ ఉద్యోగి సక్రమంగా విధులను నిర్వహిస్తూ, సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ, సంస్థ అభివృద్ధికి తోడ్పాటు కావాలన్నారు. ఏ ఇతర ప్రభుత్వ సంస్థల్లో లేని విధంగా, సింగరేణి సంస్థలో ఉద్యోగుల కొరకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ఈ విషయాన్ని ఉద్యోగులందరూ గమనించి, సమిష్టి కృషితో నాణ్యతతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుతూ సంస్థను మరింత ముందుకు తీసుకువెళ్లాలని ఆయన కోరారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా, ఎప్పటికప్పుడు రూపొందించే ప్రణాళికలకు అనుగుణంగా పని చేసేందుకు సిద్ధంగా ఉండాలని ఆయన ఉద్యోగులను కోరారు. సంస్థ పై వినియోగదారులు పెట్టుకున్న నమ్మకాని వమ్ము చేయకుండా, చూడటం మనందరి బాధ్యతని ఆయన హితువు పలికారు. ముందుగా మల్టీ డిపార్ట్మెంట్ బృందం సభ్యుల ఆధ్వర్యంలో సంబంధిత అధికారులు సింగరేణి సంస్థ సాధిస్తున్న ప్రగతి, నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు చేపట్టిన ప్రణాళికలను సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఉద్యోగులకు అవగాహన కల్పించి, వారి నుండి సలహాలు సూచనలు స్వీకరించారు. ఇంకా ఈ సమావేశంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు తిరుపతి రావు, గడ్డం తిరుపతి యాదవ్, ఏరియా ఇంజనీర్ వై.వి. శేఖరబాబు, ప్రాజెక్టు అధికారి జె. రాజశేఖర్, (ఐఈ) డిజిఎం కె.చంద్రశేఖర్, పర్సనల్ అధికారి బి.సుదర్శనం, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ్ భాస్కర్, ప్రాజెక్టు మేనేజర్ పాపయ్య, సంక్షేమ అధికారి సాయి స్వరూప్, ఇతర అధికారులు, కార్మిక నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## హర్ గర్ తిరంగా ఇంటింటికి జాతీయ జెండా పంపిణీ

**ధర్మారం ,ఆగస్టు, 14 (ది క్రైమ్ న్యూస్):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాల మేరకు ధర్మారం మండల కేంద్రంలో గురువారం ధర్మారం మండల అధ్యక్షుడు దిగుల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో హర్గర్ తిరంగా ర్యాలీ ప్రారంభించడం జరిగింది, ఈ సందర్భంగా మండల ప్రజలకు 79 వ వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు భారతీయుల జాతీయ భావం పెంపొందించే దిశలో భాగంగా భారతీయ జనతా పార్టీ ఇంటింటికి జెండా పండగ కార్యక్రమాన్ని భారతీయ జనతాపార్టీ కార్యక్రమాన్ని చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ధర్మారం బిజెపి మండల అధ్యక్షుడు తీగుళ్ల సతీష్ రెడ్డి, బిజెపి నాయకులు శ్రీనివాస్ మేడ వేణి, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ హర్గర్ తిరంగా ర్యాలీ అసెంబ్లీ ఇన్చార్జి, కొమ్ము రాంబాబు, బిజెపి నాయకులు దేవి రాయలింగు, కొలిపాకం మనీ, గోనె సాయికృష్ణ, దేవి కొమరేష్, కొక్కుల బాలు, మరి కొంతమంది బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

- క్రమశిక్షణ తో ప్రజల్లో పోలీసుల పట్ల గౌరవం పెంచే విధంగా నిజాయితీగా పనిచేయాలి
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** పోలీసుల గౌరవ మర్యాదలు పెంపొందించే విధంగా క్రమశిక్షణ తో నిజాయితీగా పోలీస్ అధికారులు పనిచేయాలని , పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు బాధితుల పిర్యాదు లపై తక్షణమే స్పందించాలని పోలీస్ అధికారులు రామగుండం పోలీస్ కమిషనర్ సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ గురువారం రోజు గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు స్టేషన్ పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్ల వివరాలు, వారి పై ఉన్న కేసుల వివరాలు, ప్రస్తుత పరిస్థితులు, వారి కదలికల గురించి, అనుమానితులు, కేడీ, డిసిల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిస్సింగ్, ఇతర నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులకు స్పందించాల్సిన బాధ్యత అందరిపై ఉంది అని సీపీ తెలిపారు. గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ అధికారులు సిబ్బంది యొక్క పనితీరుని సిపి అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో సీపీ, డీసీపీ చేతుల మీదుగా మొక్కలను నాటారు. ఈ తనిఖీల్లో పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఏసీపీ ఎం రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రవీందర్, ఎస్సైలు భూమేష్, రమేష్ లు పాల్గొన్నారు.






# అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

- విద్యా, వైద్య శాఖలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** విద్య, వైద్య శాఖ క్రింద పెద్దపల్లి జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విద్యా, వైద్య శాఖ లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి ద్వారా జిల్లాలో చేపట్టిన పీఎం శ్రీ పాఠశాల అభివృద్ధి పనులు, యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనులు, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, 10 కోట్ల రూపాయలతో గోదావరిఖని లోని శాతవాహన యూనివర్సిటీ అడ్మిన్ బ్లాక్ నిర్మాణ పనులు, కోటి 34 లక్షల రూపాయలతో సుల్తానాబాద్ లో చేపట్టిన బాలల సదనం నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ ఆదేశించారు. శాతవాహన యూనివర్సిటీ అడ్మిన్ బ్లాక్ నిర్మాణం బేస్మెంట్ స్థాయికి చేరుకుందని, రాబోయే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పూర్తి చేసేలా కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. బాలల సదనం నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయని, వాటిని పూర్తి చేసేందుకు అవసరమైన అదనపు నిధుల ప్రతిపాదనలను పరిశీలించి మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు.టి.ఎస్.ఎం.డి.సి ద్వారా జిల్లాలో 23 కోట్ల 75 లక్షలతో గోదారికనే ఆసుపత్రి నందు చేపట్టిన 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్, 26 కోట్లతో చేపట్టిన నర్సింగ్ కళాశాల, 51 కోట్లతో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో చేపట్టిన వంద పడకల ఆసుపత్రి, 22 కోట్లతో మంథని లో చేపట్టిన 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు వినియోగంలోకి తీసుకుని రావాలని అన్నారు.అభివృద్ధి పనులకు క్షేత్రస్థాయిలో ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, నిర్మాణ పురోగతి వివరాలను నిరంతరం మానిటరింగ్ చేయాలని అన్నారు. అభివృద్ధి పనులకు అవసరమైన భూముల బదలాయింపు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో టీ.జి.ఈ. డబ్ల్యూ.ఐ.డి.సి.ఈ.ఈ.అశోక్ కుమార్, టీ.ఎస్.ఎం.ఐ.డి.సి.ఈ.ఈ,ఏ.ఈ.నరేష్, తదితరులు పాల్గొన్నారు.



# 42 శాతం బిసి రిజర్వేషన్ల కథ గింతేనా?


- గ్రామాల్లో రచ్చబండ ముచ్చట్లు
- బీసీలకు రిజర్వేషన్లు, రాజ్యాధికారం పై ది క్రైమ్ న్యూస్ అందిస్తున్న పల్లెటూరి ముచ్చట్లు మీకోసం....

**(ది క్రైమ్ న్యూస్) బ్యూరో:** రాజలింగం, కోటిలింగం బుక్కెడంత సల్లవడి తీరుపారుగ కచ్చీరు కాడ కూసుండి ముచ్చట పెట్టుకుంటున్నరు. గోసిగాల్లే కదా వాళ్లకేం ఎరుక రాజకీయాలు అనుకునేరు సుమీ.... న్యూస్ ఛానల్ డిబేట్లో మాట్లాడే వాళ్ళ కంటే ఇంకా ఓ ఆకు ఎక్కువే చదివింద్రు. కాకుంటే ఏలి ముద్ర గాళ్లు అని వీళ్లను ఎవరూ దేకరు గంతే తేడా. వీళ్ళ మాటలు వింటే వాళ్లతో బరాబరి సమానంగానే ఉన్నరు అని మీరే అంటరు. మరి ఏం మాట్లాడుకుంటాంద్రో ఓసారి విందాం పాంద్రి. ఇంతకు శెప్పుడు మరిచిపోయిన వీళ్ళు వరసకు బావ బామ్మర్దులు. రాజలింగం :అవునా బామ్మర్ది... సర్పంచ్ ఎలక్షన్లు పెడుతాండా? మన రేవంతాలు సారు. కోటిలింగం : మన అసొంటి ఎనకబడ్డ జాతోళ్లను ముంగటికి తెచ్చుటానికి ఆరు నూరైనా.. రిజర్వేషన్లు తెచ్చినంకనే సర్పంచ్ ఎలక్షన్లను పెడతా అన్నడు గదా ... గా పని మీదనే మొన్న గుంపునంత ఎంబడి పెట్టుకొనిపోయి ఢిల్లీ ల ఆగమాగం లొల్లి లొల్లి జేసిండు నువ్వు చూడలేదా బావ? రాజలింగం: అవ్ సూశిన... గట్టిగనే మాట్లాడిండు. మర్యాద కొద్దీ ఇత్తవా, ఇయ్యవా? లేకపోతే కుర్సిల కెళ్ళి గుంజి కింద పడెయ్యమంటావా? అని మోడీని మంచిగానే అర్సుకున్నడు. పాపం రాములమ్మ అయితే సినిమా డైలాగుల కంటే ఎక్కువనే మాట్లాడింది. అవ్ గనీ బామ్మర్ది....ఇప్పటికిప్పుడు మోడీ సారు ఏం లొల్లి పెడతానవ్ రేవంతూ? దేహీ తీస్కో.. పట్టు నీ 42...ఇగో ఇత్తాన పో...అని ఇసిరి పారేత్తడంటవా ? కోటిలింగం: మన రేవంతం సారు మోడీ దగ్గరికి పోలేదే బావ. మోడీ సారు ఆఫీసుకు పొయ్యే తొవ్వల అడ్డంగ కూసుండి ధర్నా చేసిండు. మాటలా ముచ్చట్లా? నీకు ఇంకో ముచ్చట చెప్పనా? బావా... మన రేవంతం సారు లొల్లి పెట్టే కాడికి యువరాజు కూడా రాలేదట. రాజలింగం: ఓరిత్త.. కలువనే లేదా? నేను ఫేస్ టు ఫేస్ గీత గీశి లొల్లి పెట్టుకున్నడు కావచ్చు అనుకుంటాన. అడగంది అవ్వ బువ్వ పెట్టది కదా బామ్మర్ది? అంటే ఇగ ఇది ఉత్త ముచ్చటేనా? కోటిలింగం: కథ స్క్రీన్ ప్లే డైరెక్షన్ జోర్దార్ గ చేసింద్రు .. రాగం గూడా గట్టిగనే అందుకున్నరు. నడుమంతరాన కాడిని కింద పడేసింద్రు. మాకు శాతనైన కాడికి శేషినం అని చెప్పుకున్నరు. కథనంతా మోడీ మీదికి దొబ్బి... తట్ట బుట్ట సదురుకొని యాళ్ల పొద్దుగాల్ల ఎవ్వలింటికి వాళ్లు చేరుకున్నరు . ఢిల్లీల గా తీరుగ నడిపించింద్రు. రాజలింగం: మరి రెండేన్ల పొద్దు నుంచి మేమే సర్పంచులం అని పెగ్గెలు కొట్టినోళ్ల సంగతి గంతేనా బామ్మర్ది? ఇగ లొటపెట పెదవులకు గోతి కాడి నక్కోలే ఎదురుచూసినట్టేనా వీళ్ళ సంగతి? కోటిలింగం: ముందు మురిసినమ్మ పండుగెరగదన్నట్టు... వీళ్ళ పని గింతే అయ్యేటట్టు ఉన్నది బావా. అయినా ఎలక్షన్లతో పనేంది? ఊరుకు పదిమంది సర్పంచులు రాజ్యం ఎల్తనే ఉన్నరు కదా. రాజలింగం : ఎవ్వల ఏడుపు వాళ్ళదే.వాళ్ల సంగతి మనకెందుకు గనీ... మన ఏడుపు మనం ఏడుద్దాం. రాగట్ల పత్తికి మందు కొట్టాలే.. మీ అక్క నాటుకు పోయింది. మందునీళ్లు అందుకుందువు పా! పుణ్యానికి కాదు బామ్మర్ది... పొద్దుమీకి 90 మందుపోపిస్తా.. కోటిలింగం : నీ మాట కాదన్న నా బావా... జల్లి పోదాం పా.. కొంపదీసి నువ్వు అన్నది ఈ మందా? ఆ మందా బావా? రాజలింగం: పని కాడ పరాశికమా బామ్మర్ది? నువ్వు తాగే మందే పోపిత్త పా.. అనుకుంటూ ఇద్దరు చేన్ల మొఖాన సాగింద్రు.



# పండగలా గృహ ప్రవేశ వేడుకలు....

- పదేళ్ల తర్వాత సొంతింటి కల నెరవేరినవేళ
- ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశానికి హాజరైన ప్రణవ్..



**వీణవంక ఆగస్టు 14 (ది క్రైమ్ న్యూస్):** పదేళ్ల నిరీక్షణ తర్వాత సొంతింటి కల నెరవేరడంతో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం వెల్లివిరుస్తుందని,కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు నిజమైన లబ్ధి చేకూరుతుందని దానికి నిదర్శనం ఇందిరమ్మ ఇళ్లు అని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం నాడు నియోజకవర్గంలోనే మొట్ట మొదటి సారిగా వీణవంక మండలం శ్రీరాములపేట గ్రామంలో పైలెట్ ప్రాజెక్ట్ గా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారుడు దేవునూరి రాజేందర్ గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ఒకింత ఉద్వేగానికి లోనయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే సొంతిల్లు నిర్మించుకోవడానికి కృషి చేసిందని, దీనికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులు, నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోనే మొట్ట మొదటి గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరవ్వడం సంతోషంగా ఉందని, మంజూరు అయిన ఇళ్లు దాదాపు పూర్తి కావస్తున్నాయని, పదేళ్లలో ఒక్కటంటే ఒక్క ఇల్లు కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం ఇయ్యలేదని, ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే ముగ్గు పోసి నేడు గృహ ప్రవేశ కార్యక్రమం జరుగుతుందని ఇది పనిచేసే ప్రజాప్రభుత్వమని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ళతో పాటు రానున్న రోజుల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా మంజూరు చేస్తామని వాటి ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని నియోజకవర్గానికి ఇచ్చిన 3500 ఇళ్లతో పాటు,అదనంగా మరో వెయ్యి ఇళ్లు కూడా గుంట భూమి లేని నిరుపేదలకు మంజూరు చేస్తామని అన్నారు.రేషన్ కార్డులు, సన్న బియ్యం, మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం, రైతు భరోసా, బోనస్, రుణమాఫీ చేసి చూపించామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**తిమ్మాపూర్, ఆగస్టు 14,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అల్గునూరులోని మానేరు బ్రిడ్జి వద్ద గురువారం గుర్తు తెలియని వాహనం డీకొట్టి ఓ వ్యక్తి మృతిచెందాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కరీంనగర్ లోని కట్టరాంపూర్ లో నివాసముంటున్న మానకొండూర్ కు చెందిన కన్నెబత్తుల చంద్రయ్య(82) అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై మానకొండూర్ వెళ్తుండగా అలుగునూరు బ్రిడ్జి వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో చంద్రయ్య తలకు తీవ్ర గాయాలయ్యాయి.స్థానికులు గమనించి 108వాహనం ద్వారా కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ చంద్రయ్య మృతి చెందినట్లు మృతుడి అల్లుడు బండి మహెందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కదిరె శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

# పోలీస్ స్టేషన్‌లో పోలీస్‌లతో కలిసి జాతీయ జెండా ఏర్పాటు చెయ్యడం సంతోషకరం

- బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్ యాదవ్





**కూకట్పల్లి ఆగస్టు 14 (ది క్రైమ్ న్యూస్):** భారత 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమంలో భాగంగా బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్ యాదవ్ కె పి హెచ్ బి పోలీస్ స్టేషన్ ముందు ఎస్సై శ్రీనివాస్ యాదవ్, ఇతర పోలీస్ సిబ్బంది, బీజేవైఎం నాయకులతో కలిసి జాతీయ జెండాను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఇంటి మీదనే కాకుండా ప్రతి కార్యాలయంలో జాతీయ జెండాను ఏర్పాటు చేసుకొని జాతి ఐక్యతను చాటాలని అన్నారు. స్వాతంత్రం కోసం పోరాటం చేసిన పోరాట వీరుల చరిత్రను అలాగే బ్రిటిష్ బానిసత్వపు రోజుల నుండి స్వేచ్ఛ వాయువులు పీల్చుకునే రోజుల వరకు సాగిన స్వాతంత్ర సమర చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. అందుకే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హార్ ఘర్ తిరంగ్ కార్యక్రమాన్ని తీసుకొచ్చి ప్రతి ఒక్కరినీ జాతీయ నిర్మాణంలో భాగస్వామ్యులను చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామకృష్ణారెడ్డి, సందీప్, నాయకులు విశాల్, జయరాం, పవన్, రంజిత్, మహిళా పీ. సి సంగీత, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కబ్జా కోరల్లో ఎగ్లాస్పూర్ మర్రికుంట

- మర్రికుంటను కాపాడాలని ప్రజాసంఘాల వినతి



**రామగిరి, ఆగస్టు 14(ది క్రైమ్ న్యూస్):-** మంథని మండలం ఎగ్లాస్పూర్ గ్రామంలోని మర్రికుంట రోజు రోజుకు ఆక్రమణకు గురవుతూ కబ్జా కోరల్లో చిక్కుకుంటుందనీ ఇట్టి విషయంపై ఈరోజు మంథని రెవెన్యూ డివిజనల్ అధికారికి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మర్రికుంట క్రింద 60 ఎకరాలకు సాగునీరు అందేదని ఇప్పుడు రోజురోజుకు కబ్జాకు గురికావడం వల్ల నీటిమట్టం తగ్గి రైతులకు సాగునీరు అందటం లేదని గతంలో ఈ కుంటలో కాకతీయ మిషన్ ద్వారా అభివృద్ధి పనులు చేశారని అదేవిధంగా ప్రతి సంవత్సరం ఉపాధి హామీ పనులు నడుస్తున్నాయని అన్నారు కొందరు వ్యక్తులు ఇట్టి భూమిపై కన్నేసి కుంట శిఖం భూమిలో మట్టి పోసి ఇండ్ల కోసం శాశ్వత నిర్మాణాలు చేపట్టడానికి ప్రయత్నిస్తున్నారని అలాగే కొంతమంది వ్యక్తులు భూమిని ఆక్రమించి సాగు చేసుకుంటున్నారని అన్నారు ఊరి అభివృద్ధి కొరకు భవిష్యత్ తరాల కొరకు మర్రి కుంటను కాపాడాలని కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెంకల సురేష్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బాబు, రవి, ప్రజాసంఘాల నాయకులు అడ్డూరి సంపత్ తదితరులు పాల్గొన్నారు.





# స్పోర్ట్స్

## వాళ్లు ప్రేమగా కేన్ మామ అని
# పిలుస్తుంటే భలే బాగుండేది!

### కేన్ విలియంసన్ కీలక వ్యాఖ్యలు



తెలుగువాళ్లకు అంత ఈజీగా ఎవ్వరూ నచ్చరు, ఒక్కసారి నచ్చితే మాత్రం అస్సలు వదలరు. తెలుగువాళ్ల అభిమానం చురగొన్న క్రికెటర్లలో డేవిడ్ వార్నర్, కేన్ విలియంసన్ ముందు వరుసలో ఉంటారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకి కెప్టెన్సీ చేసిన ఈ ఇద్దరూ, తెలుగువాళ్లకు ఎంతో చేరువయ్యారు. అయితే టీమ్ మేనేజ్‌మెంట్‌తో గొడవల కారణంగా డేవిడ్ వార్నర్, సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్‌కి దూరం కాగా, ఫామ్ కోల్పోయిన కేన్ విలియంసన్‌ని ఆరెంజ్ ఆర్మీ రిటైన్ చేసుకోలేదు.. 2025 మెగా వేలంలో డేవిడ్ వార్నర్‌తో పాటు కేన్ విలియంసన్ కూడా అమ్ముడుపోని ప్లేయర్ల లిస్టులో చేరాడు. అలాగే సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్‌కి ఆడిన జానీ బెయిర్‌స్టో కూడా ఐపీఎల్ 2025 సీజన్ మెగా వేలంలో అమ్ముడుపోలేదు. ప్రస్తుతం కేన్ విలియంసన్, సౌతాఫ్రికా20 లీగ్‌లో దర్బన్ సూపర్ జెయింట్స్ టీమ్ తరుపున ఆడుతున్నాడు. ఈ టీమ్‌లో సభ్యుడిగా ఉన్న హెన్రిచ్ క్లాసిన్, కేన్ విలియంసన్‌ని ఇంటర్వ్యూ చేశాడు. 'నీకు బాగా నచ్చిన, ఇష్టమైన నిక్ నేమ్ ఏంటి?' అని కేన్ విలియంసన్‌ని ప్రశ్నించాడు హెన్రీచ్ క్లాసిన్.. దానికి కేన్ విలియంసన్... 'నేను ఇండియాలో ఐపీఎల్ ఆడేటప్పుడు అందరూ నన్ను కేన్ మామ, కేన్ మామ అని పిలిచేవాళ్లు. అప్పట్లో నాకు దాని అర్థం ఏంటో తెలుసుకోవడానికి కొంత సమయం పట్టింది. కానీ ఓ ప్లేయర్‌ని సొంత మనిషిలా అనుకుంటున్నారని తెలిశాక ఆ నిక్ నేమ్ నాకు చాలా నచ్చింది..' అంటూ చెప్పుకొచ్చాడు... హెన్రిచ్ క్లాసిన్, ప్రస్తుతం సన్‌రైజర్స్ హైదరాబాద్ తరుపున ఆడుతున్నాడు. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు రూ.23 కోట్లకు రిటైన్ చేసుకుంది సన్‌రైజర్స్ హైదరాబాద్. ఐపీఎల్ 2025 రిటెన్షన్స్‌లో అత్యధిక ధర దక్కించుకున్న ప్లేయర్‌గా నిలిచాడు హెన్రిచ్ క్లాసిన్.. సౌతాఫ్రికా20 2025 సీజన్‌లో ఎంఐ కేప్ టౌన్ జట్టు ఫైనల్ చేరింది. పరల్ రాయల్స్, సన్‌రైజర్స్ ఈస్టరన్ కేప్ జట్ల మధ్య జరిగే రెండో క్వాలిఫైయర్‌లో గెలిచిన జట్టు, ఎంఐ కేప్ టౌన్‌తో ఫిబ్రవరి 8న ఫైనల్ మ్యాచ్ ఆడుతుంది. గత రెండు సీజన్లలో ఎస్ఏ20 టైటిల్‌ని సన్‌రైజర్స్ ఈస్టరన్ కేప్ గెలిచిన విషయం తెలిసిందే.

## జాతీయ క్రీడల్లో తెలుగు అథ్లెట్ల జోరు..

### ఆంధ్రప్రదేశ్ బీచ్ వాలీబాల్ టీమ్ గోల్డ్ మెడల్ సొంతం

ఉత్తరాఖండ్ వేదికగా ప్రతిష్టాత్మక 38వ జాతీయ క్రీడలు జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఈ క్రీడల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన అథ్లెట్లు మంచి ప్రదర్శన చేస్తున్నారు. తమ అద్భుత ప్రదర్శనలతో పతకాలను ఖాతాలో వేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ఈ క్రీడల్లో ఆంధ్ర, తెలంగాణ, ఖాతాల్లో మరిన్ని పతకాలు వచ్చి చేరాయి. ఆంధ్రప్రదేశ్ బీచ్ వాలీబాల్ టీమ్ గోల్డ్ మెడల్ ను సొంతం చేసుకుంది.ఈ తుది పోరులో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిథ్యం వహించిన కె.మణికంఠరాజు, ఎల్.దివ్యసాయి ద్వయం.. 25-23, 21-19 తేడాతో తమిళనాడు జోడీపై విజయాన్ని అందుకుంది. తద్వారా పసిడి పతకాన్ని ముద్దాడింది. ఇక బాక్సింగ్ 91 ప్లస్ కిలోల విభాగంలో తెలంగాణకు చెందిన బాక్సర్ అబ్దుల్ జావేద్ కాంస్యం పతకాన్ని గెలుచుకున్నాడు. ఈ జాతీయ క్రీడల్లో ఆర్చరీ విభాగంలో సీనియర్ దీపిక కుమారి, 18 ఏళ్ల జుయెల్ సర్కార్ విజయం సాధించారు. మహిళల రికర్వ్ సింగిల్స్ ఫైనల్ లో దీపిక 6-4 తేడాతో అంకిత (బిహార్)పై పోరాడి గెలిచింది. అయితే పురుషుల రికర్వ్ సింగిల్స్‌లో స్టార్ ఆర్చర్ తరుణ్ దీప్ రాయ్‌కు మాత్రం నిరాశే ఎదురైంది. సెమీ ఫైనల్లో తరుణ్ 2-6 తేడాతో 18 ఏళ్ల జుయెల్‌పై పరాజయం పొందాడు. అయినప్పటికీ అతడు బ్రాంజ్ మెడల్ ను సంపాదించుకున్నాడు. కంచు పోరులో ఇంద్ర చంద్‌ను తరుణ్ దీప్ 6-4 తేడాతో ఓడించి కాంస్య పతకాన్ని అందుకున్నాడు. ఇక రికర్వ్ టీమ్ విభాగంలో ఝార?ండ్ జట్టు విజేతగా నిలిచింది. దీపిక, అంకిత భాకత్, కోమలిక, తమన్నాతో కూడిన మహిళల జట్టు 0-6 తేడాతో మహారాష్ట్ర జట్టును ఓడించింది.

## వన్డేలకు రోహిత్ శర్మ రిటైర్మెంట్ పలకనున్నాడా?

ఇదివరకే టెస్టులు, టీ20ల నుంచి రిటైరైన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కూడా వన్డేల నుండి రిటైర్మెంట్ తీసుకోబోతున్నారా? తాజా నివేదికలో విషయాలు అభిమానుల్లో ప్రశ్నల్ని రేకెత్తించాయి. ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు మూడు ఫార్మాట్లలో భారత జట్టుకు కెప్టెన్లుగా వ్యవహరించారు, ఇప్పుడు వారు కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నారు. టీ20, టెస్టుల తర్వాత ఇక వన్డే జట్టు పగ్గాలు కూడా యువ ఆటగాళ్ల చేతుల్లోకి వెళ్తాయని రిపోర్ట్ చెబుతోంది. రోహిత్- కోహ్లీ 2027 వన్డే ప్రపంచ కప్ తరువాత రిటైర్మెంట్ ప్రకటిస్తారని ఇప్పటివరకూ అంతా భావించారు. టీ20 ప్రపంచ కప్ 2024 గెలిచిన తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఈ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికారు. ఇంగ్లాండ్ పర్యటనకు ముందు, రోహిత్- విరాట్ కోహ్లీ ఒక వారం వ్యవధిలోనే సుదీర్ఘ ఫార్మాట్ టెస్టులకు వీడ్కోలు పలికారు. దాంతో యువ జట్టు శుభ్‌మాన్ గిల్ సారథ్యంలో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లి సత్తా చాటింది. అంతగా అనుభవం లేని ఆటగాళ్లు జట్టులో ఉన్నా సిరీస్ ను 2-2తో డ్రా చేసుకుంది. భారత తదుపరి టోర్నమెంట్ ఆసియా కప్, కాగా సెప్టెంబర్‌లో టీ20 ఫార్మాట్‌లో ఇది నిర్వహిసస్తారు. టీమిండియా తదుపరి వన్డేలు ఆస్ట్రేలియాతో ఉన్నాయి. ఇది అక్టోబర్‌లో షెడ్యూల్ చేశారు. తాజా ఓ మీడియా నివేదిక ప్రకారం, ఈ సిరీస్ వీరిద్దరికీ చివరి వన్డే సిరీస్ అవుతుంది. .మీడియా నివేదికలో, %దీజజ×% వర్గాల సమాచారం ప్రకారం, ప్రస్తుత కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ఆస్ట్రేలియా పర్యటన తర్వాత కూడా జట్టులో కొనసాగాలనుకుంటే, వీరిద్దరూ విజయ్ హజారే ట్రోఫీలో ఆడాల్సి ఉంటుంది. డిసెంబర్ చివరిలో ఈ ట్రోఫీ ప్రారంభమవుతుంది.ఇద్దరూ ఈ సంవత్సరం ప్రారంభంలో రంజీ ట్రోఫీ మిగిలిన మ్యాచ్‌లలో ఆడారు. టెస్ట్‌లో పేలవమైన ప్రదర్శన తర్వాత, %దీజజ×% అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడని సమయంలో ఆటగాళ్లు దేశవాళీ టోర్నమెంట్‌లను మిస్ చేయకూడదని నిర్ణయించడమే అందుకు కారణం. ఇందులో కూడా రోహిత్ శర్మ, కోహ్లీలు అంతగా రాణించలేదు. ఈ క్రమంలో ఇద్దరూ కీలకమైన ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌కు కొన్ని రోజుల ముందు వారం రోజుల వ్యవధిలో రిటైర్మెంట్ తీసుకున్నారు.ఆ నివేదికలో పేర్కొన్న సమాచారం ప్రకారం, ఈ ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు భారత క్రికెట్‌కు రెండు దశాబ్దాలుగా ఎంతో చేశారు. కానీ ఇప్పుడు యువ ఆటగాళ్లకు అవకాశం కల్పించడం, అదే సమయంలో వయసు మీద పడిన.. ప్రదర్శన బాగోలేని వారిని జట్టు నుంచి తప్పించడమై సరైన నిర్ణయమని సెలెక్టర్లు భావిస్తున్నారు. 2027 వన్డే ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకుని జట్టును సిద్ధం చేయాలంటే ఇలాంటి నిర్ణయాలు తప్పవని సన్నాహాలు చేస్తున్నారు. ఈ నివేదిక ప్రకారం, రోహిత్ శర్మ, కోహ్లీ రెండేళ్ల తరువాత జరగనున్న వన్డే ప్రపంచ కప్ జట్టు కూర్పులో సెట్ అవ్వరు. అంటే వారు ఆస్ట్రేలియాతో సిరీస్ తో పాటు దేశవాలీలో ఆడి రాణిస్తేనే వన్డే వరల్డ్ కప్ జట్టులో చోటు దక్కించుకుంటారు. లేనిపక్షంలో రిటైర్మెంట్ ప్రకటించాలని మేనేజ్ మెంట్ నుంచి వారికి సంకేతాలు వెళ్లినట్లు సమాచారం. నివేదికలో, వర్గాల సమాచారం ప్రకారం, రోహిత్ శర్మ కోరుకుంటే, అతను కెప్టెన్‌గా ఆస్ట్రేలియాలో తన వన్డే కెరీర్‌ను ముగించవచ్చు. ఇద్దరూ టెస్ట్, టీ20లలో కూడా తమ చివరి మ్యాచ్‌ను కలిసి ఆడారు. ఇద్దరూ చివరిసారిగా ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో ఆడారు, ఇందులో భారత్ విజయం సాధించింది.వన్డే క్రికెట్ ప్రపంచ కప్ 2027 అక్టోబర్ నుండి నవంబర్ మధ్య దక్షిణాఫ్రికా, నమీబియా మరియు జింబాబ్వేలలో నిర్వహించబడుతుంది. విరాట్ నవంబర్ 5న 37 సంవత్సరాలు పూర్తి చేసుకుంటాడు. 2027 ప్రపంచ కప్ నాటికి అతనికి 39 ఏళ్లు వస్తాయి. రోహిత్ శర్మ గత ఏప్రిల్ 30న తన 38వ పుట్టినరోజు జరుపుకున్నాడు, అతను 2027 నాటికి 40 సంవత్సరాలు పైబడతాడు.




# కేఎల్ రాహుల్‌పై సునీల్ గవాస్కర్ విమర్శలు

### జట్టు కోసం ఆడాలని హితవు

కేఎల్ రాహుల్ మరోసారి వార్తల్లో నిలిచాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి వన్డేలో అతను కేవలం 2 పరుగులు మాత్రమే చేశాడు. అప్పటి నుంచి ఈ ఆటగాడిపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. భారత మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్ కూడా రాహుల్ పై ఇలాంటి ప్రశ్ననే లేవనెత్తారు. క్రికెట్ అనేది జట్టు ఆట అని, ఇక్కడ మీరు మీ కోసం ఆడాల్సిన అవసరం లేదంటూ గవాస్కర్ కేఎల్ రాహుల్‌కు సలహా ఇచ్చాడు. గవాస్కర్ ప్రకటనను బట్టి చూస్తే, కేఎల్ రాహుల్ జట్టు కోసం కాకుండా తన కోసమే బ్యాటింగ్ చేస్తున్నట్లు అనిపిస్తుంది. రాహుల్ వచ్చిన వెంటనే డిఫెన్సివ్ క్రికెట్ ఆడటం ప్రారంభించాడని గవాస్కర్ కామెంట్రీ సందర్భంగా చెప్పుకొచ్చాడు. 'నువ్వు మరీ రక్షణాత్మకంగా ఉండాల్సిన అవసరం లేదు.' ఇది జట్టు ఆట. నువ్వు అనవసరంగా షాట్ ఆడి అవుట్ అయ్యావు' అంటూ చెప్పుకొచ్చాడు. క్రీజులోకి వచ్చిన తర్వాత రాహుల్ చాలా సమయం తీసుకుంటున్నట్లు కనిపించింది. కానీ, 9వ బంతికి ఆదిల్ రషీద్ బౌలింగ్‌లో అతను ఔటయ్యాడు. రాహుల్ గిల్ తన సెంచరీ పూర్తి



చేయాలని కోరుకున్నట్లు అనిపించింది. కానీ, ముందే రాహుల్ ఔటయ్యాడు. తరువాత గిల్ కూడా సెంచరీ సాధించలేకపోయాడు. 87 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద అతని వికెట్ కోల్పోయింది. నాగ్‌పూర్ వన్డేలో కేఎల్ రాహుల్‌కు ప్లేయింగ్ ఎలెవన్‌లో స్థానం ఇవ్వడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. టీం ఇండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ, జట్టులో ప్రధాన వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్. కానీ, కెప్టెన్ రోహిత్, కోచ్ గంభీర్ రాహుల్‌ను వికెట్ కీపర్‌గా ఆడించారంటూ విమర్శలు గుప్పించారు. రాహుల్‌ను ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు పంపారు. అతను విఫలమయ్యాడు. రాహుల్ వైఫల్యం టీం ఇండియాపై పెద్దగా ప్రభావం చూపలేదు. భారత జట్టు ఇంగ్లాండ్‌ను 4 వికెట్ల తేడాతో ఓడించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 1-0తో ఆధిక్యంలో ఉంది. తదుపరి మ్యాచ్ ఆదివారం జరుగుతుంది.



## ఆసియా కప్ 2025కు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్!

ఆసియా కప్ 2025 ప్రారంభం కావడానికి ఒక నెల కంటే తక్కువ సమయం ఉంది. సెప్టెంబర్ 9 నుండి 28 వరకు యూఏఈలో జరగనున్న ఈ టోర్నమెంట్ కోసం బీసీసీఐ ఇంకా భారత జట్టును ప్రకటించలేదు. దీనికి ప్రధాన కారణం.. టీమ్ కెప్టెన్సీపై ఇంకా స్పష్టత లేకపోవడం. సూర్యకుమార్ యాదవ్ ఫిట్‌నెస్ సరిగ్గా లేకపోవడంతో, కెప్టెన్ ఎవరు అవుతారనే దానిపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ సస్పెన్స్‌కు ఇప్పుడు తెర పడింది. ఆసియా కప్ కోసం టీమ్ ఇండియా కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్ ఉండనున్నారని, శుభ్‌మన్ గిల్‌కు ఈ టోర్నమెంట్‌లో చోటు దక్కడం కష్టమేనని నివేదికలు చెబుతున్నాయి. భవిష్యత్తులో శుభ్‌మన్ గిల్ భారత జట్టుకు కెప్టెన్‌గా ఉంటాడనడంలో సందేహం లేదు, కానీ టీ20 కెప్టెన్సీ మాత్రం 2026 టీ20 ప్రపంచ కప్ తర్వాతే అతనికి దక్కే అవకాశం ఉంది. ప్రస్తుతం అందిన నివేదికల ప్రకారం, సూర్యకుమార్ యాదవ్ తన గాయం నుంచి పూర్తిగా కోలుకున్నారు. ఇప్పటికే అతను నేషనల్ క్రికెట్ అకాడమీలో బ్యాటింగ్ ప్రాక్టీస్ కూడా ప్రారంభించారు. త్వరలోనే అతని ఫిట్‌నెస్ గురించి అధికారిక ప్రకటన రానుంది. ఈ నేపథ్యంలో ఆసియా కప్‌లో టీమ్ ఇండియాకు కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్ ఉండనున్నారని దాదాపుగా ఖరారైంది. మీడియా నివేదికల ప్రకారం, ఆగస్టు 19 లేదా 20న బీసీసీఐ ఆసియా కప్ కోసం భారత జట్టును ప్రకటించనుంది. టీ20 ఫార్మాట్‌లో భారత్ గత ఏడాది కాలంగా ఒక నిర్దిష్ట జట్టుతో ఆడుతోంది. ఆ జట్టులోని ఆటగాళ్లు అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. కాబట్టి, ఆసియా కప్‌లో కూడా మేనేజ్‌మెంట్ అదే జట్టుపై నమ్మకం ఉంచే అవకాశం ఉంది. దీంతో శుభ్‌మన్ గిల్‌కు 15 మంది సభ్యుల జట్టులో చోటు దక్కడం కష్టమేనని తెలుస్తోంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి సీనియర్ ఆటగాళ్లను టీ20 ఫార్మాట్‌కు దూరంగా ఉంచే అవకాశం ఉంది.

## గుట్టుగా సచిన్ కుమారుడి నిశ్చితార్థం..!

భారత మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ ఓ ఇంటివాడు కాబోతున్నాడా..? ఇన్ ఫాక్ట్ ఆ దిశగా తొలి అడుగు వేసేశాడా..? మీడియాలో ఇందుకు సంబంధించిన ఒక అంశం హల్చల్ చేస్తోంది. తాజాగా ఒక ప్రైవేట్ కార్యక్రమంలో అర్జున్ నిశ్చితార్థం జరిగిందని కథనాలు వెలువడ్డాయి. వ్యాపారవేత్తల కుటుంబానికి చెందిన సానియా చందోక్ అనే యువతితో అర్జున్ ఎంగేజ్మెంట్ జరిగిందని సోషల్ మీడియాలో కోడై కూస్తోంది. సానియాతో అర్జున్ ఉన్న ఫోటోలను షేర్ చేస్తూ పలువురు కంగ్రాట్స్ చెబుతున్నారు. అయితే దీనికి సంబంధించి అటు టెండూల్కర్ ఫ్యామిలీ కానీ, ఇటు చందోక్ ఫ్యామిలీ గానీ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. దీంతో ఈ అంశం హాట్ టాపిక్ గా మారింది. ముంబైకి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త రవి ఘాయ్ మనవరాలే ఈ సానియా.. వీళ్లకు చాలా వ్యాపారాలు ఉన్నాయి. హాస్పిటాలిటీ, ఫుడ్ ఇండస్ట్రీలో సంస్థలు ఉన్నాయి. ప్రముఖ కాంటినేంటల్ హోటల్, బ్రూక్లీన్ క్రీమరీ సంస్థలను ఈ కుటుంబమే నిర్వహిస్తోంది. ఇక అర్జున్ తోపాటు అతని సోదరి సారాతో సానియా కలిసి ఉన్న ఫోటోలను నెటిజన్లు సోషల్ మీడియాలో విపరీతంగా షేర్ చేస్తూ, కంగ్రాట్స్ చెబుతున్నారు. ఏదేమైనా త్వరలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశముంది. ది గ్రేట్ సచిన్ కొడుకైనప్పటికీ, అర్జున్ కెరీర్ అంతంతమాత్రంగానే నడుస్తోంది. 26వ పడిలో ఉన్నప్పటికీ, ఇప్పటివరకు అంతర్జాతీయంగా అరంగేట్రం చేయలేదు. నిజానికి ఐపీఎల్లోనే తను ఏమీ నిరూపించుకోలేదు. మెగా టోర్నీలో ముంబై ఇండియన్స్ తరపున ఆడుతున్నాడు. బేసిగ్గా లెఫ్టార్మ్ పేసర్ అయినప్పటికీ, బ్యాటింగ్ కూడా చేయగలడు. 2023లో ముంబై తరపున అరంగేట్రం చేసిన అర్జున్.. ఆ సీజన్ లో నాలుగు మ్యాచ్ లే ఆడి నిరాశపర్చాడు. ఆ తర్వాత సీజన్ కు తనను ముంబై రిటైన్ చేసుకోగా, కేవలం ఒక్క మ్యాచ్ లోనే ఆడి వికెట్ లెస్ గా నిలిచాడు. ఇక 2025లో తనను తిరిగి ముంబై జట్టే రూ.30 లక్షలకు కొనుగోలు చేసింది. ముంబై టీమ్ మెంటార్ గా సచిన్ ఉండటంతోనే అర్జున్ ను ఆ జట్టు కొనుగోలు చేసిందనే చర్చ కూడా ప్రచారంలో ఉంది. ఇక డొమెస్టిక్ క్రికెట్ లో గోవాకు ఆడే అర్జున్.. 17 ఫస్ట్ క్లాస్ మ్యాచ్ ల్లో 37 వికెట్లు తీశాడు. 532 పరుగులు కూడా సాధించాడు. అలాగే 24 టీ20లు ఆడి 27 వికెట్లతో పాటు 119 పరుగులు కూడా చేశాడు. అలాగే 18 లిస్ట్ ఏ (వన్డే)లు ఆడి, 25 వికెట్లు తీశాడు. 102 పరుగులు చేశాడు. తన ఆటను చూస్తే, సమీప భవిష్యత్తులో టీమిండియాకు ఆడే అవకాశం లేదని పలువురు విశ్లేషకులు పేర్కొంటున్నారు.




# తనస్టైల్‌తో అదరగొట్టిన కూలీ... రజనీకాంత్

## విలనిజం పండించిన అక్కినేని నాగార్జున


కథ కన్నా ..కథనంతో సాగించిన తీరు అద్భుతం రజనీకాంత్ సినిమా అంటే హైప్ సర్వసాధారణం. దానికి తోడు 'కూలీ' సినిమాలో విలన్‌గా చేసింది నాగార్జున. వీరిద్దరితోపాటు అమిర్‌ఖాన్, ఉపేంద్ర స్పెషల్ ఎట్రాక్షన్. ఇక తలైవా సినిమా అంటే అనిరుథ్ మ్యూజిక్‌లో ఏ రేంజ్‌లో రెచ్చిపోతాడో తెలిసిందే. ముఖ్యంగా బ్లాక్‌బస్టర్స్ ఖైదీ, విక్రమ్, లియోల తర్వాత లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో వచ్చిన సినిమా. అన్నింటినీ మించి రజనీకాంత్‌ని లోకేష్ కనకరాజ్ డైరెక్ట్ చేసిన తొలి సినిమా. ఈ కారణాలు చాలు... 'కూలీ'పై అంచనాలు పెరగడానికి. ప్రేక్షకులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న 'కూలీ' గురువారం థియేటర్లలోకి అడుగుపెట్టాడు. రజనీకనపిస్తే చాలు...కథ ఎలా ఉన్నా అభిమానులు సినిమా చూస్తారు. సైమన్(అక్కినేని నాగార్జు) పేరు మోసిన స్మగ్లర్. విశాఖ షిప్‌యార్డ్‌ని అడ్డాగా చేసుకొని తన కార్యకలాపాలు కొనసాగిస్తుంటాడు. స్మగ్లిగూడ్స్, బంగారం ఇల్లీగల్‌గా ఎగుమతీ, దిగుమతులు అతని వృత్తి. అతని అనుంగు అనుచరుడు దయాళ్(సౌబిన్ షాహిర్). సైమన్ ఇల్లీగల్ యాక్టివిటీస్ అన్నీ ఇతని కనుసన్నల్లోనే జరుగుతుంటాయి. మహాక్రూరుడు. ఇదిలావుంటే.. మరణించిన జంతువుల క్రిమేషన్ కోసం రాజశేఖర్(సత్యరాజ్) ఓ ఎలక్ట్రిక్ ఛైర్‌ని తయారు చేస్తాడు. ఇలాంటి ఛైర్ కారణంగా మంచితోపాటు- చెడు కూడా జరిగే అవకాశం ఉందంటూ ప్రభుత్వ ప్రతినిధులు అభిప్రాయపడతారు. దాంతో ఆ ఛైర్‌ని మార్కెట్‌లోకి తెచ్చేందుకు గవర్నమెంట్ పర్మిషన్ ఇవ్వదు. తన శ్రమంతా వృధా అయిపోతుందనుకొని రాజశేఖర్ బాధపడుతున్న సమయంలో అతనికి సైమన్ నుంచి కబురు వస్తుంది. తాను చంపిన శవాలను బూడిద చేసేందుకు ఆ ఛైర్ కావాలంటాడు సైమన్. సహకరించపోతే కూతుళ్లను చంపుతానని బెదిరిస్తాడు. దాంతో కుటుంబం కోసం తప్పక సైమన్‌తో చేయి కలుపుతాడు రాజశేఖర్. సైమన్ చంపిన శవాలను ఆ కుర్చీ సహాయంతో బూడిద చేస్తుంటాడు. తన కుమార్తె ప్రీతి(శ్రుతిహాసన్) రాజశేఖర్‌కు ఈ విషయంలో సహాయం చేస్తుంటుంది. ఇదిలావుంటే.. ఉన్నట్టుండి రాజశేఖర్ మరణిస్తాడు. ఆ మరణవార్త విన్న రాజశేఖర్ ప్రాణస్నేహితుడు దేవా(రజనీకాంత్) షాక్ అవుతాడు. రాజశేఖర్‌ది సహజ మరణం కాదని, అతన్ని కొట్టి చంపారని దేవాకు తెలుస్తుంది. అంతేకాక, రాజశేఖర్ కుమార్తెలు ముగ్గురూ కూడా ప్రమాదంలో ఉన్నారని దేవాకు తెలుస్తుంది. దాంతో తన స్నేహితుడి పిల్లలకు దేవా అండగా నిలుస్తాడు. అసలు రాజశేఖర్‌ని చంపిందెవరు? రాజశేఖర్ పిల్లల్ని దేవా ఎలా కాపాడాడు? అసలు ఈ దేవా ఎవరు? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానమే మిగతా కథ. ఒక సాధారణ కథా వస్తువుకు, చక్కని కథనాన్ని జోడించి, జనరంజకంగా చెప్పడానికి ప్రయత్నించాడు దర్శకుడు లోకేష్ కనకరాజ్. ప్రథమార్ధం ఆడియన్స్ ముందు కొన్ని ప్రశ్నలుంచి, ద్వితీయార్ధంలో ఆ చిక్కుముళ్లను ఒక్కొక్కటిగా విప్పుకుంటూ సినిమాను ముగించాడు. రజనీకాంత్ క్యారెక్టరైజేషన్ నెక్ట్సలెవల్లో డిజైన్ చేశారు లోకేష్. తనది కాని సమస్యలోకి ఎంటరై, ప్రమాదాలతో ఆడుకుంటూ.. రాజశేఖర్(సత్యరాజ్) కుమార్తెలను కాపాడుకుంటూ వెళ్తున్న దేవాను మనం ఫస్టాఫ్‌లో చూస్తాం. సెంకాడాఫ్‌కు వచ్చే సరికి అసలది తన సమస్యే అని తెలుస్తుంది. అదేంటనేది ఈ కథలో కీ పాయింట్. అయితే.. సినిమాలోని కొన్ని సన్నివేశాలు కృతకంగా అనిపించినా...మొత్తం సినిమా అయితే ఆకట్టుకునేలాగే ఉంది. దేవాగా రజనీకాంత్ నటనకు అభిమానులు ఉర్రూతలూగిపోవడం ఖాయం. పవర్‌ఫుల్ యాక్షన్ ఎలిమెంట్స్‌తో మరోవైపు ఎమోషన్స్‌తో అదరగొట్టేశారు సూపర్‌స్టార్. ముఖ్యంగా ఫ్లాష్‌బ్యాక్ యాక్షన్ సీక్వెన్స్‌లో వింటేజ్ తలైవాను చూసి తమిళ జనం ఊగిపోవడం ఖాయం. ఇక విలన్ సైమన్‌గా నాగార్జున ఆకట్టుకున్నారు. అందరికీ తెలిసిన ఈ పాయింట్‌కు బలమైన పాత్రలను జోడించి.. కథను మలుపులు తిప్పి.. సాంకేతిక హంగులు జోడించి ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ప్రేక్షకులంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూసిన దేవా ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌ను సింపుల్‌గా మాటలతో సరిపెట్టేయడం నిరుత్సాహపరుస్తుంది. ఇక సైమన్ (కశగశసిషశ) పాత్రను ముగించిన తీరు.. చాలా సింపుల్‌గా తేల్చిపారేశారు. పతాక ఘట్టాల్లో దాహాగా ఆమిర్ పాత్రను పరిచయం చేసిన తీరు ఆకట్టుకున్నా.. 'విక్రమ్'లో రోలెక్స్ పాత్రతో పోల్చి చూసినప్పుడు ఆ స్థాయి ఎలివేషన్‌ను తాకలేకపోయింది.టైటిల్ పాత్రలో రజనీకాంత్ ఆద్యంతం అలరిస్తారు. తన వయసుకు తగ్గ పాత్రలోనే కనిపిస్తూ.. ఎక్కడా తనలోని స్టైల్‌ను, గ్రేస్‌ను మిస్ చేయకుండా ప్రేక్షకుల్ని మెప్పించే ప్రయత్నం చేశారు. ఆయన్ని ఢీ కొట్టే ప్రతినాయకుడిగా, విలన్ సైమన్ పాత్రలో నాగార్జున జీవించేశారు.

# పరదా సినిమా అందరినీ అకట్టుకుంటుంది

## నటి అనుపమా పరమేశ్వరన్ విశ్వాసం


'పరదా' సినిమాతో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు నటి అనుపమ పరమేశ్వరన్. ఆమె ప్రధానపాత్రలో ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఆగస్టు 22న విడుదలకు సిద్ధమైంది. దీని ప్రచారంలో భాగంగా వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ అనుపమ తన కెరీర్‌కు సంబంధించిన విషయాలను పంచుకుంటున్నారు. తాజాగా ఆమె మాట్లాడుతూ గతంతో పోలిస్తే ఇప్పుడు తాను ఎంతో మారినట్లు- చెప్పారు. ఇండస్ట్రీలో కొనసాగడం చాలా కష్టం. ఒక్కోసారి హీరోయిన్స్ అడిగే చిన్న చిన్న విషయాలను కూడా చిత్రబృందం సీరియస్‌గా తీసుకుంటుంది. గతంలో ఇలాంటి సంఘటనలు చాలా ఎదుర్కొన్నాను. వాళ్లకు నచ్చని విషయాలు చెబితే వెంటనే పొగరు అని అంటారు. చిత్రీకరణ అనుకున్న సమయానికి ఎందుకు ప్రారంభించలేదని అడిగితే యాటిట్యూడ్ ఉందని అంటారు. గతంలో ఇలాంటివి నేను ఎన్నో చూశాను. ఉదయం 7 గంటలకల్లా రెడీ అయితే.. 9.30 వరకు చిత్రీకరణ ప్రారంభించరు. కో స్టార్స్ ఆలస్యంగా వస్తారని తెలిసినా.. నేను మాత్రం ఏడు గంటలకల్లా సిద్ధంగా ఉండాలి. వాళ్ల కోసం గంటన్నర ఎదురుచూడాలి. ఇదే విషయాన్ని టీ-మ్‌ను అడిగితే పొగరు ఎక్కువైంది అని అంటారు. అలా ఎవరైనా అంటే ఒకప్పుడు బాధపడేదాన్ని.. ఇప్పుడు పట్టించుకోవడం మానేశాను అన్నారు. ఆ గంటన్నరలో సినిమాకు సంబంధించిన ఎన్నో విషయాలు చర్చించుకోవచ్చు. ఇదే విషయం దర్శకనిర్మాతలతో చెబితే 'నా డబ్బులు కదా నీకెందుకు' అంటారు. ఒకవేళ ఇదే విషయం హీరోలు చెబితే వాళ్లకు ఇలాంటి సమాధానం చెప్పరు. ఇండస్ట్రీలో మాత్రమే కాదు.. బయట కూడా ఇదే పరిస్థితి ఉంది. మహిళలను ఇలానే చూస్తారని అనుపమ పరమేశ్వరన్ తెలిపారు. 'పరదా' కచ్చితంగా హిట్ కావాలని తాను కోరుకుంటు-న్నట్లు- చెప్పారు. కమర్షియల్‌గా హిట్ అయితేనే భవిష్యత్తులో ఇలాంటి చిత్రాలు మరిన్ని వస్తాయని అన్నారు.






# కేవలం 50లకే సితారే జమీన్ పర్ స్ట్రీమింగ్

బాలీవుడ్ నటుడు, మిస్టర్ ఫర్ఫెక్ట్ ఆమిర్‌ఖాన్ ప్రధాన పాత్రలో నటించిన 'సితారే జమీన్ పర్' చిత్రం ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమ్రింగ్ అవుతున్న విషయం తెలిసిందే. పాపులర్ స్ట్రీమ్రింగ్ ఫ్లాట్‌ఫామ్ అయిన యూట్యూబ్ లో కేవలం రూ.100లకే ఈ సినిమా ప్రస్తుతం పేపర్-వ్యూ మోడల్‌లో స్ట్రీమ్రింగ్ అవుతుంది. అయితే తాజాగా ఈ సినిమాపై మరో బంఫర్ ఆఫర్‌ని ప్రకటించింది చిత్రయూనిట్. ఇండిపెండెన్స్ డే కానుకగా.. ఈ సినిమాను కేవలం రూ.50లకే అందుబాటులో ఉంచుతున్నట్లు- ప్రకటించింది. దీంతో ఈ సినిమాను చూడాలనుకునేవారు యూట్యూబ్‌లో కేవలం రూ.50 చెల్లిస్తే సరిపోతుంది. ఈ ఆఫర్ ఆగష్టు 15 నుంచి 17 వరకు ఉంటుందని తెలిపింది. ఆర్‌ఎస్ ప్రసన్న దర్శకత్వం వహించిన ఈ సినిమాలో జెనీలియా కథానాయికగా నటించారు. ఆమిర్‌ఖాన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఆమిర్‌ఖాన్, అపర్ణ పురోహిత్ ఈ చిత్రాన్ని నిర్మించారు. లాల్ సింగ్ చద్దా వంటి డిజాస్టర్ తర్వాత చాలా గ్యాప్ తీసుకుని ఆమిర్ ఈ సినిమా చేయడంతో మూవీపై మంచి అంచనాలు ఏర్పడంతో పాటు- మంచి కలెక్షన్లు రాబట్టింది.






# ఇద్దరు హీరోల చిత్రం వార్-2

## హృత్రిక్‌తో పోటీపడి నటించిన ఎన్టీఆర్

ఈ ఏడాది ప్రేక్షకులు అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్న భారతీయ సినిమాల్లో 'వార్ 2' ఒకటి. హృత్రిక్ రోషన్ సినిమా అయినా, ఎన్టీఆర్ ఉండడంతో కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. ప్రముఖ నిర్మాణ సంస్థ యశ్‌రాజ్ ఫిల్మ్స్; స్పై యూనివర్స్‌లో భాగంగా రూపొందిన ఈ ఫ్రాంఛైజీలోకి ఎన్టీఆర్; రావడంతో తెలుగు వారికి మరింత ప్రత్యేకంగా మారింది. అత్యంత భారీ చిత్రం 'బ్రహ్మాస్త్ర తర్వాత అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన ఈ యాక్షన్ థ్రిల్లర్ అద్భుతమనే చెప్పాలి. మాజీ ఏజెంట్ కబీర్ (హృతిక్ రోషన్) దేశం దృష్టిలో ఓ ద్రోహి. రా విభాగానికి చీఫ్ అయిన కల్నల్ సునీల్ లూథ్రా (అశుతోష్ రాణా)కి ఒకప్పుడు నమ్మిన బంటు-. అలాంటి కబీర్ రా కళ్లుగప్పి అజ్ఞాతంలో గడుపుతుంటాడు. ఓ కాంట్రాక్ట్‌లో భాగంగా జపాన్‌లో అత్యంత శక్తిమంతమైన ఓ వ్యక్తిని అంతం చేస్తాడు. ఆ తర్వాత అతనిపై కలి కార్టెల్ అనే ఓ అజ్ఞాతమైన అసాంఘిక శక్తి కన్నేస్తుంది. కబీర్‌ని తన కార్టెల్‌లో భాగం చేసుకుని భారతదేశాన్ని గుప్పెట్లోకి తీసుకోవాలనేది కలి పన్నాగం. ఆ కార్టెల్ మొదట కబీర్‌కి ఓ టాస్క్ అప్పజెబుతుంది. తనకి గాడ్ ఫాదర్ లాంటి సునీల్ లూథ్రాని అంతం చేయాలనేదే ఆ టాస్క్. చెప్పినట్టే ఆ పనిని పూర్తి చేస్తాడు కబీర్. దాంతో కబీర్‌ని ఎలాగైనా పట్టుకోవాలని రా కొత్త చీఫ్ విక్రాంత్ కౌల్ (అనిల్ కపూర్), భారత ప్రభుత్వం సోల్జర్ విక్రమ్ చలపతి (ఎన్టీఆర్) నేతృత్వంలో ఓ బృందాన్ని రంగంలోకి దింపుతుంది. ఆ బృందంలో లూథ్రా కూతురు వింగ్ కమాండర్ కావ్య లూథ్రా (కియారా అద్వాణీ) కూడా ఒకరు. మరి కబీర్ కోసం విక్రమ్ బృందం మొదలుపెట్టిన వేట ఎలా సాగింది? కబీర్ దేశద్రోహిగా ఎందుకు మారాడు? అతనికీ, కావ్యకీ ఉన్న సంబంధం ఏమిటి? కబీర్... లూథ్రాని చంపడం వెనక ఇతర కారణాలేమైనా ఉన్నాయా? కబీర్‌కి విక్రమ్ ఎవరో తెలిశాక ఏం చేశాడు? కలి కార్టెల్ వెనకున్న అజ్ఞాత శక్తులు ఎవరు? తదితర విషయాలు ఆసక్తికరంగా మలిచారు. ఈ సినిమా ప్రకటించినప్పటి నుంచీ ఈ కథలో హీరో ఎవరు? విలన్ ఎవరనే ప్రశ్నే ఎక్కువగా అభిమానుల నుంచి వ్యక్తమైంది. అయితే ఇది హీరో విలన్ల కథ కాదు, ఇద్దరు హీరోల కథ అని ఆరంభ సన్నివేశాలతోనే చెబుతూ సినిమాని మొదలుపెట్టాడు దర్శకుడు. ఇద్దరు హీరోల పరిచయ సన్నివేశాలు విజిల్స్ కొట్టిస్తాయి. జపాన్‌లో హృతిక్ ఫైట్, నౌకలో ఎన్టీఆర్ యాక్షన్ ప్రథమార్ధంలో కీలకం. కబీర్ కోసం సోల్జర్ విక్రమ్ వేట మొదలు పెట్టినప్పటి నుంచి అసలు సిసలు వార్ మొదలవుతుంది. వారిద్దరూ ఒకరికొకరు ఎదురుపడటం, ఆ నేపథ్యంలో యాక్షన్ సన్నివేశాలు థ్రిల్‌ని పంచుతాయి. ముఖ్యంగా స్పెయిన్‌లో సాగే ఛేజింగ్, విరామానికి ముందు ఆకాశంలో విన్యాసాలు కట్టిపడేస్తాయి. విరామానికి ముందు సన్నివేశాల్లో మలుపు ద్వితీయార్ధంపై ఆసక్తిని రేకెత్తిస్తాయి. ప్రథమార్ధంలో యాక్షన్ హంగామానే ఎక్కువగా అనిపించినా, ద్వితీయార్ధంలో కథలో భావోద్వేగ కోణాన్నీ ఆవిష్కరించే ప్రయత్నం చేశారు. విక్రమ్‌కీ, కార్టెల్‌కీ మధ్య సన్నివేశాలు ద్వితీయార్ధానికి హైలైట్. ఇవన్నీ ఒకెత్తయితే, పతాక సన్నివేశాలు మరో ఎత్తు. రా విభాగం దావోస్‌లో ఒక పక్క ప్రధానిని రక్షించడం, మరోవైపు విక్రమ్, కబీర్ కలిసి చేసే అంతిమ పోరాటం ప్రేక్షకుడిని లీనం చేస్తాయి. పతాక సన్నివేశాల్లో భావోద్వేగాలూ ఆకట్టుకుంటాయి. కథని ముగించిన తీరు కూడా మెప్పిస్తుంది. కబీర్ పాత్రలో హృతిక్ కనిపించడం కొత్త కాదు. 'వార్'కి కొనసాగింపుగా, ఆ పాత్రని అంతే సమర్థంగా ఇందులో పోషించాడు. యాక్షన్ హీరోగా ఆయన ÷-టసైల్, ఎన్టీఆర్‌తో కలిసి చేసిన పోరాటాలు, సలామ్ అనాలి పాటలో డ్యాన్స్‌లు ఆకట్టుకుంటాయి. ఎన్టీఆర్ యాక్షన్ అవతారం ఈ సినిమాకి మరొక ప్రధాన ఆకర్షణ. ఇందులోని విక్రమ్ పాత్రలో ఒదిగిపోయారు. కియారా అద్వాణీ ఊపిరి ఊయలగా పాటలో తన అందంతో కట్టిపడేస్తుంది. అశుతోష్ రాణా, అనిల్ కపూర్, వరుణ్ బదోలా పాత్రలూ మెప్పిస్తాయి. సినిమా మొత్తం ప్రధానంగా హృతిక్, ఎన్టీఆర్ చుట్టూనే సాగుతుంది. దాంతో మిగిలిన పాత్రలకి పెద్దగా ప్రాధాన్యం దక్కలేదు.




# ఒక పార్వతి ..ఇద్దరు దేవదాసులు

మాహిష్మతి ప్రొడక్షన్స్ పతాకంపై తోట రామకృష్ణ దర్శక నిర్మాతగా రూపొందిస్తున్న చిత్రం ఒక పార్వతి ఇద్దరు దేవదాసులు త్రంలో సిద్ధార్థ్ మీనన్, దిలీప్ హీరోలుగా నటిస్తుండగా.. రాశి సింగ్ హీరోయిన్‌గా నటిస్తుంది. కాలేజ్ నేపథ్యంలో సాగే ఈ ప్రేమకథ యువతను ఆకట్టు-కునేలా ఉంటు-ందని చిత్ర బృందం తెలియజేసింది. ఈ చిత్రంలో రఘుబాబు, కశిరెడ్డి రాజ్‌కుమార్, వీర శంకర్, గౌతం రాజు, రాకెట్ రాఘవ, గుండు సుదర్శన్, రవితేజ, రజిత వంటి ప్రముఖ నటులు ముఖ్య పాత్రలు పోషించారు. సినిమా చిత్రీకరణ ఇప్పటికే పూర్తయింది, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇటీ-వల విడుదలైన ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్‌కు మంచి స్పందన లభించింది. ఈ చిత్రానికి సంగీత దర్శకుడు మోహిత్ రహమానియాక్ స్వరాలు అందిస్తున్నారు. ఆస్కార్ విజేత చంద్రబోస్, సుద్దాల అశోక్ తేజ, భాస్కరభట్ల వంటి ప్రముఖ గీత రచయితలు పాటలు రాశారు. శ్రీనివాసరాజు సినిమాటోగ్రఫీ, గన్ ఎడిటింగ్ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. శరత్ వర్మ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. పీఆర్‌ఓలు గణేష్, కుమార్.

# పుష్ప పాటకు బాలయ్య స్టెప్పులు

బాలయ్య మరోసారి తన ఎనర్జీతో అభిమానులను ఉర్రూతలూగించారు. ప్రముఖ నిర్మాత, 'ఆహా' ఓటీటీ అధినేత అల్లు అరవింత్ కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొన్న బాలయ్య, వేదికపై తెగ సందడి చేశారు. ఈ ఈవెంట్‌లో బాలయ్య, అరవింద్ సహా పలువురు ప్రముఖులు ఫుల్ ఫార్మల్ డ్రెస్‌లో స్టేజ్ పై కనిపించారు. మరింత విశేషం ఏంటంటే, వీరంతా మెడలో నిమ్మకాయల హారాలు ధరించి కనిపించారు. ఇక ఈ కార్యక్రమంలో పుష్ప2కి సంబంధించిన ఎనర్జిటిక్ పాట ప్లే అయ్యే క్రమంలో, బాలయ్య తనదైన స్టైల్‌లో తొడకొడుతూ, చిల్ అవుతూ ఆడియన్స్‌కి వినోదం పంచారు. ఇక వేదికపై ఉన్నవారందరూ 'పుష్ప' సినిమా సిగ్నేచర్ మూవ్‌ను రిపీట్ చేస్తూ సర్‌ప్రైజ్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'బాలయ్య బాబు తగ్గేదేలే!' అంటూ నెటిజన్లు కామెంట్లు- పెడుతున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com